
RNI TELTEL/2024/89620

# నేటి శుభోదయం

ప్రతి క్షణం – ప్రజల కోసం

తెలుగు దినపత్రిక




ప్రచురణ : తెలంగాణ, సంపుటి 02, సంచిక 341, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, సోమవారం - 16 - మార్చి - 2026 , వెల రూ.5/-

## భారీ ఎన్‌కౌంటర్.. పాక్ ఉగ్రవాది హతం




విధి నిర్వహణలో జేసీవో వీరమరణం

ఒక పాక్ ఉగ్రవాదిని భద్రతా దళాలు మట్టుబెట్టాయి

## నాలుగు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలకు మోగిన నగారా.. తక్షణమే అమల్లోకి కోడ్.. మే 4న ఫలితాల వెల్లడి




మొత్తంగా 824 అసెంబ్లీ స్థానాలకు ఎన్నికలు

ఈ మేరకు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది

ఎన్నికల షెడ్యూల్ విడుదలతో తక్షణమే ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది

అస్సాం, కేరళ, పుదుచ్చేరిల్లో ఏప్రిల్ 9న పోలింగ్

## నోటిఫికేషన్‌కు ముందు మమతా బెనర్జీ కీలక నిర్ణయం..




### పెండింగ్ డీఏ విడుదల

ప్రభుత్వ ఉద్యోగులకు పెండింగ్ డీఏ బకాయిలు విడుదల చేయాలని నిర్ణయం

ప్రభుత్వ ఉద్యోగులకు, పెన్షనర్లకు మేలు జరుగుతుందని అభిప్రాయపడ్డారు

## కేసీఆర్‌ది అభివృద్ధి అయితే రేవంత్‌ది విధ్వంసం.. హరీశ్‌రావు ఫైర్

- బుల్డోజర్లతో ఇండ్లను కూల్చడమే పనిగా పెట్టుకున్నాడని తెలిపారు
- కాంగ్రెస్ వచ్చాక ప్రజలందరూ ఇబ్బందుల్లోనే ఉన్నారు
- రంజాన్ తోఫా పంపిణీ కార్యక్రమంలో హరీశ్‌రావు పాల్గొన్నారు
- రేవంత్ రెడ్డి జూనియర్ యోగి అయిపోయాడని హరీశ్‌రావు విమర్శలు
- ఈ రెండున్నర సంవత్సరాల్లో ఒక్క మంచి పనైనా చేశారా అని ప్రశ్నించారు




హైదరాబాద్: కేసీఆర్‌ది అభివృద్ధి అయితే రేవంత్ రెడ్డిది విధ్వంసమని బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు విమర్శించారు. బుల్డోజర్లతో ఇండ్లను కూల్చడమే పనిగా పెట్టుకున్నాడని తెలిపారు. కాంగ్రెస్ వచ్చాక ప్రజలందరూ ఇబ్బందుల్లోనే ఉన్నారని పేర్కొన్నారు. హైదరాబాద్ ముషీరాబాద్ బోలక్‌పూర్‌లోని అంజుమన్ గర్ల్స్ హైస్కూల్‌లో నిర్వహించిన

# డ్రగ్స్ టెస్టుకు నేను సిద్ధం...

## - కాంగ్రెస్ సవాల్ స్వీకరించిన కేటీఆర్

- డ్రగ్స్ కేసును అడ్డం పెట్టుకుని బీఆర్ఎస్ పార్టీపై బురద చల్లడం నీచ రాజకీయాలకు నిదర్శనం
- డ్రగ్స్ వాడేవారు ఎవరైనా, ఏ పార్టీకి చెందినవారైనా చట్ట ప్రకారం కఠినంగా శిక్షించాలని స్పష్టం చేశారు
- మనమే ఉదాహరణగా నిలుద్దాం” అని కేటీఆర్ ‘ఎక్స్’లో పోస్ట్ చేశారు
- ప్రతీ డ్రగ్స్ కేసులోకి అనవసరంగా తన పేరును లాగితే చట్టపరమైన నోటీసులతో స్పందించాల్సి ఉంటుంది




అన్ని రాజకీయ పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులు ఈ పరీక్ష చేయించుకోవాలన్న మహేశ్ కుమార్ గౌడ్ సూచనను స్వాగతిస్తున్నాను

హైదరాబాద్: బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తాను డ్రగ్స్ టెస్టుకు సిద్ధంగా ఉన్నానని ఆదివారం ప్రకటించారు. మొయినాబాద్ ఫామ్‌హౌస్‌లో జరిగిన డ్రగ్స్ పార్టీ వ్యవహారంలో కాంగ్రెస్ నేతలు విసిరిన సవాల్‌ను ఆయన స్వీకరించారు. డ్రగ్స్ వాడేవారు ఎవరైనా, ఏ పార్టీకి చెందినవారైనా చట్ట ప్రకారం కఠినంగా శిక్షించాలని స్పష్టం చేశారు.

## ‘కాన్షీరామ్‌కు భారతరత్న ఇవ్వాలి’.. ప్రధాని మోదీకి రాహుల్‌గాంధీ లేఖ

దృమాల ద్వారా బహుజనుల్లో, పేదల్లో రాజకీయ చైతన్యం నింపారని తెలిపారు

ప్రతి భారతీయుడికి రాజ్యాంగం సమానత్వం, గౌరవం, భాగస్వామ్యం కల్పించింది

2027లో యూపీ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో..

కాన్షీరామ్‌కు భారతరత్న ప్రకటించడం ఆయన దేశానికి చేసిన సేవలకు దక్కే నిజమైన గౌరవం




## నెతన్యాహును వెంటాడి చంపుతాం




ఇంటర్నెట్ డెస్క్: ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు గత కొంతకాలంగా బహిరంగ కార్యక్రమాల్లో కనిపించకపోవడంతో రకరకాల వదంతులు బయలుదేరాయి. ఈ నేపథ్యంలో ఆదివారం ఇరానియన్ రెవల్యూషనరీ గార్డ్స్ ఘాటు హెచ్చరిక చేసింది. నెతన్యాహు బతికి ఉన్నట్టే అయితే ఆయనను వెంటాడి మరీ అంతమొందిస్తామని హెచ్చరించింది.

## డ్రగ్స్ పార్టీలో పట్టుబడిన ఏలూరు ఎంపీ...

# టీడీపీపై షర్మిల ఫైర్




అమరావతి: ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల, ఏలూరు టీడీపీ ఎంపీ పుట్టా మహేశ్ కుమార్ యాదవ్ వ్యవహారంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మొయినాబాద్ ఫామ్‌హౌస్‌లో జరిగిన డ్రగ్స్ పార్టీలో టీడీపీ ఎంపీ పట్టుబడటం సిగ్గుచేటని విమర్శించారు. అతడిపై తక్షణమే అనర్హత వేటు వేయాలని, తెలుగుదేశం పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని ఆమె డిమాండ్ చేశారు.

## ఏలూరు ఎంపీ పుట్టా మహేశ్‌పై చంద్రబాబు సీరియస్... నోటీసులు ఇవ్వాలని పల్లాకు ఆదేశం!




పుట్టా మహేశ్ నుంచి వివరణ కోరుతూ షోకాజ్ నోటీసులు జారీ చేయాలని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు

ఈ ఘటనపై పార్టీపరంగా కఠిన చర్యలు ఉంటాయనే సంకేతాలు

# ఏపీలో నేటి నుండి “రైతన్న మీ కోసం”.. చంద్రబాబు ఆదేశం!

రైతులకు అవగాహనా కార్యక్రమం

రైతు సేవా కేంద్రం పరిధిలో కార్యక్రమాలు

రైతాంగ సంక్షేమానికి ఏపీ సర్కార్ పెద్దపీట




అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రైతాంగ సంక్షేమం కోసం రైతులకు అవగాహన కల్పించడం కోసం మార్చి 16వ తేదీ నుండి 22వ తేదీ వరకు రైతులకు మద్దతుగా రైతన్న మీకోసం కార్యక్రమాన్ని నిర్వహించడానికి ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. వ్యవసాయ అభివృద్ధికి ఊతమిచ్చే పంచ సూత్రాలతో పాటు అగ్రి టెక్, డీప్ టెక్ ద్వారా సాగు విధానాలపై రైతులకు ఈ కార్యక్రమంలో అవగాహన కల్పించనున్నారు.

రైతులకు అవగాహనా కార్యక్రమం

ఏపీ సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం ప్రత్తిపాడు అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రారంభమవుతుందని తెలుస్తోంది. రైతు సమస్యలను నేరుగా తెలుసుకొని పరిష్కరించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని రూపొందించారు. ఏపీలోని రైతులు ఎన్నో నేపథ్యంలో ముందస్తు అంచనా ప్రకారం ప్రాంతాలవారీగా వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా ఈ అవగాహన కార్యక్రమంలో సూచనలు పొందనున్నారు.

## పార్లమెంట్ మెట్లపై టీ, పకోడీ.. రాహుల్ గాంధీకి ఆ మాత్రం తెలియదా - అమిత్ షా ఆగ్రహం




రాహుల్ గాంధీ పార్లమెంట్ మెట్లపై నిలబడి టీ, పకోడీ తీసుకోవడంపై అమిత్ ఆగ్రహం వ్యక్తం

పార్లమెంట్ అనేది చాలా పవిత్ర స్థలమని, అల్పాహారం ఎక్కడ తీసుకోవాలో కూడా రాహుల్‌కు తెలియదా

అనంతరం ప్రసంగిస్తూ రాష్ట్రంలో కాంగ్రెస్ గత పాలనపై విమర్శలు గుప్పించారు

## డ్రగ్స్ పార్టీలో పట్టుబడిన పుట్టా మహేశ్‌కు ఎంపీగా ఉండే అర్హత లేదు - కాకాణి గోవర్ధన్ రెడ్డి




- పుట్టా మహేశ్‌ను రక్షించడానికి స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబే రంగంలోకి దిగారు
- డ్రగ్స్ మాఫియాను ఆయనే పెంచి పోషిస్తున్నారని ఆరోపించారు.
- సామాన్యుడికి ఒక రూల్, ప్రజాప్రతినిధికి మరో రూల్ ఉండకూడదు

# భారీ ఎన్‌కౌంటర్.. పాక్ ఉగ్రవాది హతం

శ్రీనగర్: జమ్ముకశ్మీర్‌లోని నియంత్రణ రేఖ వద్ద భారత సైన్యం మరోసారి తన శౌర్యాన్ని చూపింది. బారాముల్లా జిల్లా ఉరి సెక్టార్‌లోకి చొరబడేందుకు ప్రయత్నించిన ఒక పాక్ ఉగ్రవాదిని భద్రతా దళాలు మట్టుబెట్టాయి. శనివారం అర్ధరాత్రి దాటిన తర్వాత జరిగిన ఈ ఆపరేషన్‌లో భారత ఆర్మీ, జమ్ముకశ్మీర్ పోలీసులు కలిసి ఉగ్రవాదుల కుట్రను భగ్నం చేశారు.

అసలేం జరిగిందంటే?

ఉరి సెక్టార్‌లోని బుచ్చార్ ప్రాంతం గుండా ఉగ్రవాదులు సరిహద్దు దాటేందుకు ప్రయత్నిస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. దీంతో రంగంలోకి దిగిన సైన్యం, మార్చి 14-15 మధ్య రాత్రి ఆ ప్రాంతంలో గాలింపు చేపట్టింది. ఈ క్రమంలో పొదల్లో నక్కిన ఉగ్రవాదుల కదలికలను గమనించిన జవాన్లు వారిని హెచ్చరించారు. భద్రతా దళాలపై ఉగ్రవాదులు విచక్షణారహితంగా కాల్పులు జరపగా, ఎదురుకాల్పుల్లో ఒక పాక్ ఉగ్రవాది హతమయ్యాడు. ఘటనా స్థలం నుంచి ఏకే రైఫిల్, పిస్టల్స్, భారీగా మందుగుండు సామాగ్రిని భద్రతా దళాలు స్వాధీనం చేసుకున్నారు. ఆ ప్రాంతంలో ఇంకా ఎవరైనా నక్కి ఉన్నారేమోనన్న అనుమానంతో గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి.

విధి నిర్వహణలో జేసీవో వీరమరణం

మరోవైపు పూంచ్ జిల్లాలో చేపట్టిన 'ఆపరేషన్ షేరీ కలాన్'లో ఒక విషాదం చోటుచేసుకుంది. అత్యంత కఠినమైన భౌగోళిక పరిస్థితుల్లో విధి నిర్వహణలో ఉన్న జూనియర్ కమిషన్డ్ ఆఫీసర్ సుబేదార్ సందీప్ కుమార్ ధాకా ప్రమాదవశాత్తు జారి పడిపోయారు. వెంటనే ఆయనను పోతాలోని మిలిటరీ ఆస్పత్రికి తరలించినప్పటికీ, చికిత్స పొందుతూ ఆయన వీరమరణం పొందారు. దేశం కోసం ప్రాణాలర్పించిన ఈ ధీర జవానుకు వైట్ నైట్ కోర్ప్స్ ఘన నివాళులు అర్పించింది.

# నాలుగు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలకు మోగిన నగారా.. తక్షణమే అమల్లోకి కోడ్.. మే 4న ఫలితాల వెల్లడి

ఢిల్లీ: దేశంలో నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతంలో అసెంబ్లీ ఎన్నికల కు నగారా మోగింది. తమిళనాడు, పశ్చిమ బెంగాల్, కేరళ, అస్సాం రాష్ట్రాలతోపాటు కేంద్రపాలిత ప్రాంతం పుదుచ్చేరిలో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్నాయి. మొత్తంగా 824 అసెంబ్లీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించనున్నారు. ఈ మేరకు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. ఎన్నికల షెడ్యూల్ విడుదలతో తక్షణమే ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. ఈసీ వెల్లడించిన షెడ్యూల్ ప్రకారం.. అస్సాం, కేరళ, పుదుచ్చేరిల్లో ఏప్రిల్ 9న పోలింగ్ జరుగనుంది. తమిళనాడులో ఏప్రిల్ 23న పోలింగ్ నిర్వహించనున్నారు. ఇక పశ్చిమబెంగాల్ రెండు విడుతల్లో పోలింగ్ నిర్వహించనున్నారు. తొలి విడుత పోలింగ్ ఏప్రిల్ 23న, రెండో విడుత పోలింగ్ ఏప్రిల్ 29న జరుగనుంది. మే 4న నాలుగు రాష్ట్రాలతోపాటు పుదుచ్చేరిలో అసెంబ్లీ ఎన్నికల ఓట్లను లెక్కించి ఫలితాలను వెల్లడించనున్నారు. నాలుగు రాష్ట్రాలతోపాటు పుదుచ్చేరిలో శాసనసభల పదవీకాలం మే, జూన్‌ల నెలల్లో వేర్వేరు తేదీల్లో ముగియనుంది. ఆయా రాష్ట్రాల్లో ఇప్పటికే ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను కూడా ఈసీ పూర్తిచేసింది. క్షేత్ర స్థాయి పరిస్థితులను పర్యవేక్షించేందుకు ఆయా రాష్ట్రాల్లో పర్యటించింది. కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్‌కుమార్, కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధూ, వివేక్ జోషీలు షెడ్యూల్ ప్రకటించారు. నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతంలో కలిపి మొత్తం 824 అసెంబ్లీ స్థానాలకు పోలింగ్ జరుగనుంది. అందులో తమిళనాడులో 234, పశ్చిమబెంగాల్‌లో 294, కేరళలో 140, అస్సాంలో 126, పుదుచ్చేరిలో 30 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. ఇక మొత్తం 17.4 కోట్ల మంది ఓటర్లు ఈ ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఈ ఎన్నికల కోసం 2.19 కోట్ల పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఎన్నికల నిర్వహణ విధుల్లో మొత్తం 25 లక్షల మంది అధికారులు పాల్గొననున్నారు.

# నోటిఫికేషన్‌కు ముందు మమతా బెనర్జీ కీలక నిర్ణయం.. పెండింగ్ డీఏ విడుదల

ఢిల్లీ: పశ్చిమ బెంగాల్ సహా నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతానికి ఆదివారం ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన సంగతి తెలిసిందే. అయితే, ఈ నోటిఫికేషన్ విడుదలవ్వడానికి కొన్ని గంటల ముందు పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ కీలక నిర్ణయం తీసుకున్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు పెండింగ్ డీఏ బకాయిలు విడుదల చేయాలని నిర్ణయించారు. ఇప్పటికే దీనికి సంబంధించిన ప్రక్రియ మొదలైనట్లు మమతా బెనర్జీ వెల్లడించారు. దీనివల్ల ప్రభుత్వ ఉద్యోగులకు, పెన్షనర్లకు మేలు జరుగుతుందని అభిప్రాయపడ్డారు. విద్యా సంస్థల్లోని టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్, పంచాయతీలు, మున్సిపల్ సంస్థలు, ఇతర సంస్థల ఉద్యోగులకు ఈ డీఏ విడుదల వర్తిస్తుంది. ఈ నెల నుంచే ఉద్యోగులకు డీఏ అందుతుంది. మరోవైపు రాష్ట్రంలోని పురోహితులకు, మసీదుల్లోని ముయెజ్జిన్‌లకు అందిస్తున్న గౌరవ వేతనాన్ని కూడా పెంచారు. ప్రస్తుతం అందిస్తున్న రూ.1,500కు అదనంగా మరో రూ.500 అందించనున్నట్లు తెలిపారు. ఇకపై వారికి రూ.2,000 గౌరవ వేతనం అందుతుంది. ఈ పెంపుపై ప్రభుత్వానికి వారు చేసిన విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు మమత తెలిపారు. అయితే, ఈ నిర్ణయాల్ని మమత.. ఎన్నికల నోటిఫికేషన్ వెలువడటానికి కొన్ని గంటల ముందు తీసుకోవడం విశేషం. వీటికి సంబంధించిన ఆదేశాలు జారీ అవ్వడం, ఆర్థిక శాఖ ఆమోదం తెలపడం, ఈ ప్రక్రియ మొదలవ్వడం జరిగిపోయింది. దీంతో ఈ నిర్ణయాలపై ఎన్నికల నోటిఫికేషన్ ఎఫెక్ట్ పడదు. నోటిఫికేషన్ వచ్చిన తర్వాత మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఉంటుందనే సంగతి తెలిసిందే. ఈ కోడ్ అమలులో ఉండగా, ఇలా ప్రజలకు లబ్ధి చేకూర్చే నిర్ణయాలు తీసుకోకూడదు. అందుకే మమత ముందే అప్రమత్తమై నిర్ణయం తీసుకుంది. ఇది వచ్చే నెలలో జరగనున్న ఎన్నికల్లో తమ పార్టీకి మేలు చేస్తుందని మమత భావిస్తోంది. పశ్చిమ బెంగాల్‌లో రెండు దశల్లో ఎన్నికలు జరుగుతాయి. ఏప్రిల్ 23న తొలి దశ, ఏప్రిల్ 29న రెండో దశలో ఎన్నికలు నిర్వహిస్తారు. మే 4న ఫలితాలు వెల్లడవుతాయి. నోటిఫికేషన్ వెలువడటంతో ఇప్పటికే ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది.

# కేసీఆర్‌ది అభివృద్ధి అయితే రేవంత్‌ది విధ్వంసం.. హరీశ్‌రావు ఫైర్

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్ ముషీరాబాద్ బోలక్‌పూర్‌లోని అంజుమన్ గర్ల్స్ హైస్కూల్‌లో నిర్వహించిన రంజాన్ తోఫా పంపిణీ కార్యక్రమంలో హరీశ్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముఠా గోపాల్, మాజీ ఎమ్మెల్సీ సలీంతో కలిసి ముస్లిం మహిళలకు రేషన్ కిట్ అందజేశారు. అనంతరం మాట్లాడుతూ.. మైనారిటీ నాయకులు సలీం ఇప్పటివరకు 10వేల తోఫా కిట్లను పంపిణీ చేశారని తెలిపారు. కేసీఆర్ నిరుపేదల గురించి ఆలోచించి షాదీ ముబారక్ పథకంతో లక్ష రూపాయలను అందజేసేవారని గుర్తుచేశారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక షాదీ ముబారక్ అమలు కావడం లేదని పేర్కొన్నారు. ఈ రెండున్నర సంవత్సరాల్లో ఒక్క మంచి పనైనా చేశారా అని ప్రశ్నించారు. ఇమామ్ మోజమ్‌లకు వేతనం పెంచుతామన్నారని.. తులం బంగారం ఇస్తామని అన్నారని.. ఏ ఒక్కటీ ఇవ్వలేదని చెప్పారు. రెండున్నర సంవత్సరాల్లో ఒక్క ఇల్లు కట్టలేదు కానీ లక్ష ఇళ్లు కూల్చారని తెలిపారు. రేవంత్ రెడ్డి జూనియర్ యోగి అయిపోయాడని హరీశ్‌రావు విమర్శించారు. బుల్డోజర్లతో ఇండ్లను కూల్చడమే పనిగా పెట్టుకున్నాడని తెలిపారు. కేసీఆర్‌ది అభివృద్ధి అయితే రేవంత్ రెడ్డిది విధ్వంసమని అన్నారు. కేసీఆర్ వచ్చాక మంచినీటి ఇబ్బందులు పోయాయని.. కానీ మళ్లీ మంచినీటి ఇబ్బందులు పోయాయని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత కేసీఆర్ కిట్ ఎందుకు మాయమైందని ప్రశ్నించారు. కరోనా సమయంలో కూడా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూసుకున్న నాయకుడు కేసీఆర్ అని హరీశ్‌రావు తెలిపారు. మీ అందరి దయ వల్ల అల్లా దయవల్ల మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలని ఆకాంక్షించారు. మళ్లీ మంచి రోజులు రావాలని అన్నారు. రంజాన్ నెల పవిత్ర మాసమని.. ఏదైనా కోరుకుంటే జరుగుతుందని వ్యాఖ్యానించారు. నేడు ప్రపంచమంతా యుద్ధ వాతావరణం ఉందని తెలిపారు. సిలిండర్ దొరకడం లేదు.. నిత్యవసర ధరలు పెరిగిపోయాయని పేర్కొన్నారు. ప్రజలందరి ఇబ్బందులు తొలగిపోవాలని ప్రార్థించాలని సూచించారు. మళ్లీ అందరికీ మంచి రోజులు రావాలని కోరుకుందామని పేర్కొన్నారు.

# 'కాన్షీరామ్‌కు భారతరత్న ఇవ్వాలి'.. ప్రధాని మోదీకి రాహుల్‌గాంధీ లేఖ

ఢిల్లీ: బహుజన్ సమాజ్ పార్టీ వ్యవస్థాపకుడు కాన్షీరామ్ కు మరణానంతరం భారతరత్న పురస్కారం ప్రదానం చేయాలని ప్రధాని నరేంద్ర మోదీ ని లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ కోరారు. ఈ మేరకు ఆదివారం ఆయన ప్రధానికి లేఖ రాశారు. కాన్షీరామ్ జయంతిని పురస్కరించుకుని, ఆయన సేవలను స్మరించుకుంటూ ఈ విజ్ఞప్తి చేస్తున్నట్టు పేర్కొన్నారు. భారత రాజకీయాల స్వరూపాన్నే కాన్షీరామ్ మార్చారని రాహుల్‌గాంధీ తన లేఖలో కొనియాడారు. ఉద్యమాల ద్వారా బహుజనుల్లో, పేదల్లో రాజకీయ చైతన్యం నింపారని తెలిపారు. బహుజనుల ఓటు, గళం, ప్రాతినిధ్యం ఎంతో ముఖ్యమని గుర్తుచేశారని, ఈ దేశం అందరిదీ అని చాటిచెప్పారని వివరించారు. ఆయన కృషివల్లే ఎందరో అణగారిన వర్గాల ప్రజలు రాజకీయాలను న్యాయం, సమానత్వం సాధించే మార్గంగా చూడటం ప్రారంభించారని లేఖలో రాశారు. ప్రతి భారతీయుడికి రాజ్యాంగం సమానత్వం, గౌరవం, భాగస్వామ్యం కల్పించిందని, ఆ హామీలను సమాజంలో అట్టడుగున ఉన్నవారికి అందించేందుకు కాన్షీరామ్ తన జీవితాన్ని అంకితం చేశారని రాహుల్ కీర్తించారు. ఇటీవల లక్నోలో జరిగిన 'సామాజిక్ పరివర్తన్ దివస్' కార్యక్రమంలోనూ ఈ డిమాండ్‌కు బలమైన మద్దతు లభించిందని ప్రధానికి రాసిన లేఖలో ప్రస్తావించారు. 2027లో యూపీ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో.. రాహుల్ ఈ అంశాన్ని లేవనెత్తడం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. కాన్షీరామ్‌కు భారతరత్న ప్రకటించడం ఆయన దేశానికి చేసిన సేవలకు దక్కే నిజమైన గౌరవమని రాహుల్‌గాంధీ ప్రధానికి రాసిన లేఖలో అభిప్రాయపడ్డారు. ఆయనను సాధికారతకు చిహ్నంగా భావించే కోట్లాది మంది ఆకాంక్షలను నెరవేర్చినట్టు అవుతుందని రాహుల్ తన లేఖను ముగించారు. అయితే, రాహుల్ డిమాండ్‌పై బీఎస్పీ అధినేత్రి మాయావతి విమర్శలు గుప్పించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వంటి దళిత ఐకాన్‌ల గుర్తింపు విషయంలో కాంగ్రెస్ పార్టీ గత చరిత్రను ఆమె నిలదీశారు.

# నెతన్యాహును వెంటాడి చంపుతాం

మొదటి పేజీ తరువాయి

నెతన్యాహు బతికి ఉన్నట్టే అయితే ఆయనను వెంటాడి మరీ అంతమొందిస్తామని హెచ్చరించింది. సోషల్ మీడియాలో ఈ మేరకు గట్టి వార్నింగ్ ఇచ్చింది. చిన్నారులను పొట్టనపెట్టుకున్న ఆయనను వదిలిపెట్టబోమని స్పష్టం చేసింది. ఇరాన్, ఇజ్రాయెల్-అమెరికా ఘర్షణలు మొదలై ఇప్పటికే రెండు వారాలు గడిచిపోయాయి. మరోవైపు, ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు కొన్ని రోజులుగా బహిరంగ ప్రదేశాల్లో కనిపించకపోవడంతో ఆయన ఆచూకీ విషయంలో రకరకాల వదంతులు వ్యాపించాయి. ఈ క్రమంలో ఇటీవల నెతన్యాహు పత్రికా సమావేశానికి సంబంధించిన వీడియో విడుదల కావడంతో అనుమానాలు మరింత బలపడ్డాయి. వీడియోలో నెతన్యాహు చేతికి ఏకంగా ఆరు వేళ్లు ఉండటం గమనించిన కొందరు అది ఏఐతో చేసిన వీడియో అని కామెంట్ చేశారు. ఈ క్రమంలో అమెరికా రాజకీయాల విశ్లేషకురాలు కాండిస్ ఓవెన్స్ కూడా నెతన్యాహు ఎక్కడ? అని ప్రశ్నించడం మరింత కలకలం రేపింది. ఈ నేపథ్యంలో ఇజ్రాయెల్ ప్రధాని కార్యాలయం కూడా స్పందించింది. ప్రధాని క్షేమంగా ఉన్నారని ఎక్స్ వేదికగా స్పష్టం చేసింది. నెట్టింట ప్రచారంలో ఉన్న వదంతులను కొట్టిపారేసింది. ఇక నెతన్యాహు తనయుడు కూడా కొన్ని రోజులుగా కనిపించట్లేదన్న వార్త కూడా ప్రస్తుతం కలకలం రేపుతోంది. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే ఆయన మార్చ్ 9 నుంచి ఎలాంటి పోస్టులు పెట్టకపోవడంతో ఆందోళన వ్యక్తమవుతోంది. ఇక ఈ యుద్ధంలో ఇప్పటివరకూ దాదాపు 2 వేల మంది మరణించగా వారిలో అధిక శాతం మంది ఇరాన్ పౌరులేనని అంతర్జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి.

# డ్రగ్స్ పార్టీలో పట్టుబడిన ఏలూరు ఎంపీ... టీడీపీపై షర్మిల ఫైర్

మొదటి పేజీ తరువాయి

అతడిపై తక్షణమే అనర్హత వేటు వేయాలని, తెలుగుదేశం పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా షర్మిల సోషల్ మీడియాలో స్పందిస్తూ... "ఢిల్లీలో పార్లమెంట్ సమావేశాలు జరుగుతుంటే, ఇక్కడ ఎంపీ కొకైన్‌తో విందు, చిందులు చేయడం దారుణం. రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉండి ఇంత బాధ్యతారహితంగా వ్యవహరిస్తారా? డ్రగ్స్ టెస్టులో పాజిటివ్ వచ్చింది కదా, ఇప్పుడు చంద్రబాబు ఏం చర్యలు తీసుకుంటారు?" అని ప్రశ్నించారు. డ్రగ్స్ తీసుకుంటూ పట్టుబడిన ఎంపీ సమాజానికి ఏం సందేశం ఇస్తున్నారని, యువతను డ్రగ్స్ వాడమని ప్రోత్సహిస్తున్నారా? అని షర్మిల నిలదీశారు. ఓట్లు వేసి గెలిపించిన ఏలూరు ప్రజలకు ఏం సమాధానం చెబుతారని ఆమె ప్రశ్నించారు. డ్రగ్స్‌పై నిజంగానే కూటమి ప్రభుత్వం ఉక్కుపాదం మోపాలనుకుంటే, ముందుగా తమ సొంత పార్టీ ఎంపీపై చర్యలు తీసుకుని ముఖ్యమంత్రి చంద్రబాబు తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని షర్మిల సవాల్ విసిరారు.

# ఏలూరు ఎంపీ పుట్టా మహేశ్‌పై చంద్రబాబు సీరియస్... నోటీసులు ఇవ్వాలని పల్లాకు ఆదేశం!

అమరావతి: మొయినాబాద్ ఫామ్ హౌస్‌లో జరిగిన డ్రగ్స్ పార్టీ వ్యవహారంలో ఏలూరు టీడీపీ ఎంపీ పుట్టా మహేశ్ కుమార్ యాదవ్ పట్టుబడటంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఆరోపణలను చాలా సీరియస్‌గా తీసుకున్న ఆయన, పార్టీ కార్యకలాపాలకు తక్షణమే దూరంగా ఉండాలని పుట్టా మహేశ్‌ను ఆదేశించారు. ఈ విషయంపై స్పందించిన చంద్రబాబు.. పుట్టా మహేశ్ నుంచి వివరణ కోరుతూ షోకాజ్ నోటీసులు జారీ చేయాలని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. అలాగే, డ్రగ్స్ కేసులో పుట్టా పట్టుబడిన వ్యవహారంపై పూర్తిస్థాయి నివేదిక సమర్పించాలని కూడా పల్లాను ఆదేశించారు. వ్యక్తుల బలహీనతలు, వ్యక్తిగత తప్పిదాల వల్ల పార్టీ ప్రతిష్ఠకు భంగం కలిగించే చర్యలను ఎట్టిపరిస్థితుల్లోనూ సహించేది లేదని చంద్రబాబు తేల్చిచెప్పారు. డ్రగ్స్ వంటి తీవ్రమైన ఆరోపణలు ఎదుర్కొంటున్న వారు ఎవరైనా సరే, ఉపేక్షించే ప్రసక్తే లేదని పార్టీ జాతీయ అధ్యక్షుడి హోదాలో ఆయన ఉద్ఘాటించారు. ఈ ఘటనపై పార్టీపరంగా కఠిన చర్యలు ఉంటాయనే సంకేతాలను ఇచ్చారు.

# డ్రగ్స్ పార్టీలో పట్టుబడిన పుట్టా మహేశ్‌కు ఎంపీగా ఉండే అర్హత లేదు- కాకాణి గోవర్ధన్ రెడ్డి

అమరావతి: డ్రగ్స్ పార్టీలో పట్టుబడిన ఏలూరు టీడీపీ ఎంపీ పుట్టా మహేశ్‌కు పదవిలో కొనసాగే నైతిక అర్హత లేదని వైసీపీ నేత, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శించారు. పుట్టా మహేశ్‌ను రక్షించడానికి స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబే రంగంలోకి దిగారని, డ్రగ్స్ మాఫియాను ఆయనే పెంచి పోషిస్తున్నారని ఆరోపించారు. సామాన్యుడికి ఒక రూల్, ప్రజాప్రతినిధికి మరో రూల్ ఉండకూడదని ఆయన స్పష్టం చేశారు. హైదరాబాద్ శివారు మొయినాబాద్‌లోని బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డికి చెందిన ఫామ్‌హౌస్‌లో జరిగిన వీకెండ్ పార్టీలో డ్రగ్స్ కలకలం సృష్టించిన సంగతి తెలిసిందే. ఈ పార్టీలో పుట్టా మహేశ్ డ్రగ్స్ తీసుకున్నట్లు ఈగిల్ ఫోర్స్ పోలీసులు అధికారికంగా ప్రకటించారు. ఈ ఘటన ఏపీ రాజకీయాల్లో పెద్ద దుమారం రేపింది. ఈ నేపథ్యంలో కాకాణి మాట్లాడుతూ, "చంద్రబాబు బ్రాండ్ అంటేనే డ్రగ్స్ బ్రాండ్" అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఈ ఘటనతో వైసీపీ నేతలు టీడీపీని 'డ్రగ్స్ పార్టీ'గా అభివర్ణిస్తూ విమర్శలు గుప్పిస్తున్నారు. ప్రస్తుతం ఈ డ్రగ్స్ కేసుపై పోలీసుల విచారణ కొనసాగుతోంది. ఇదే ఫామ్‌హౌస్‌లో కాల్పులు జరిపిన వ్యక్తిని కూడా అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ వ్యవహారంలో ప్రభుత్వం పుట్టా మహేశ్‌పై ఎలాంటి చర్యలు తీసుకుంటుందనేది రాజకీయ వర్గాల్లో ఆసక్తికరంగా మారింది.

# పార్లమెంట్ మెట్లపై టీ, పకోడీ.. రాహుల్ గాంధీకి ఆ మాత్రం తెలియదా - అమిత్ షా ఆగ్రహం



ఢిల్లీ: ప్రధాని మోదీని, బీజేపీని వ్యతిరేకించే క్రమంలో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ దేశాన్ని అపఖ్యాతి పాలు చేస్తున్నారని కేంద్ర హోంమంత్రి అమిత్ షా మండిపడ్డారు. ఇటీవల రాహుల్ గాంధీ పార్లమెంట్ మెట్లపై నిలబడి టీ, పకోడీ తీసుకోవడంపై అమిత్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్లమెంట్ అనేది చాలా పవిత్ర స్థలమని, అల్పాహారం ఎక్కడ తీసుకోవాలో కూడా రాహుల్‌కు తెలియదా అని ప్రశ్నించారు. రాహుల్ చర్యలను ఏ భారతీయుడూ సమర్థించడని అన్నారు . ప్రస్తుతం అస్సాం పర్యటనలో ఉన్న హోంమంత్రి అమిత్ షా ఆ రాష్ట్ర వైద్యారోగ్య రంగానికి సంబంధించి రూ.2 వేల కోట్ల విలువైన పనులకు శంకుస్థాపనలు చేశారు. అనంతరం ప్రసంగిస్తూ రాష్ట్రంలో కాంగ్రెస్ గత పాలనపై విమర్శలు గుప్పించారు. 'గత పదిహేనేళ్ల పాలనలో కాంగ్రెస్ అస్సాం వైద్యారోగ్య బడ్జెట్ నుంచి రూ.150 కోట్లు కాజేసింది. ఆ పార్టీ కేవలం తమ కుటుంబాల పాలన కోసమే పని చేసింది. ఆ సమయంలో రాష్ట్రంలో ఆరోగ్య వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండేది' అని అమిత్ షా విమర్శించారు. అస్సాం రాష్ట్రంలోని వైద్య సదుపాయాలను గుజరాత్, మహారాష్ట్ర, కర్ణాటక వంటి రాష్ట్రాల స్థాయికి తీసుకురావడానికి సీఎం హిమంత బిశ్వశర్మ ఎంతగానో కృషి చేశారని ప్రశంసించారు (దీభీ ఐం జశీఅస్త్రతీవంం ఎవమ్ఖ్వ). రాష్ట్రంలో అన్ని వర్గాల వారికి అందుబాటు ధరల్లో వైద్య సేవలు అందించేందుకు బీజేపీ ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. కాగా, త్వరలో అస్సాం రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు జరగబోతున్నాయి. ఈ నేపథ్యంలో ఆ రాష్ట్రంలో హోం మంత్రి అమిత్ షా తరచుగా పర్యటనలు చేస్తున్నారు.

# డ్రగ్స్ టెస్టుకు నేను సిద్ధం... - కాంగ్రెస్ సవాల్ స్వీకరించిన కేటీఆర్

మొదటి పేజీ తరువాయి



డ్రగ్స్ వాడేవారు ఎవరైనా, ఏ పార్టీకి చెందినవారైనా చట్ట ప్రకారం కఠినంగా శిక్షించాలని స్పష్టం చేశారు. "ఏ టెస్టుకైనా నేను సిద్ధమని ఇప్పటికే చాలాసార్లు చెప్పాను. అన్ని రాజకీయ పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులు ఈ పరీక్ష చేయించుకోవాలన్న మహేశ్ కుమార్ గౌడ్ సూచనను స్వాగతిస్తున్నాను. మనమే ఉదాహరణగా నిలుద్దాం" అని కేటీఆర్ 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. సోమవారం నుంచి ప్రారంభమయ్యే అసెంబ్లీ సమావేశాల సందర్భంగా, కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో పాటు కేటీఆర్, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలందరూ డ్రగ్స్ టెస్టుకు రావాలని టీపీసీసీ అధ్యక్షుడు బి. మహేశ్ కుమార్ గౌడ్ సవాల్ విసిరారు. శనివారం రాత్రి మొయినాబాద్‌లోని ఓ ఫామ్‌హౌస్‌పై పోలీసులు దాడి చేయగా, బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి సహా ఆరుగురు డ్రగ్స్ తీసుకున్నట్లు తేలిన నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ పరిణామాలపై స్పందించిన కేటీఆర్.. డ్రగ్స్ కేసును అడ్డం పెట్టుకుని బీఆర్ఎస్ పార్టీపై బురద చల్లడం నీచ రాజకీయాలకు నిదర్శనమని మండిపడ్డారు. ప్రతీ డ్రగ్స్ కేసులోకి అనవసరంగా తన పేరును లాగితే చట్టపరమైన నోటీసులతో స్పందించాల్సి ఉంటుందని హెచ్చరించారు. హైదరాబాద్ శివారు మొయినాబాద్‌లోని ఫామ్‌హౌస్‌పై శనివారం రాత్రి ఈగిల్ బృందం దాడి చేయగా, టీడీపీ ఎంపీ పుట్టా మహేశ్ కుమార్, మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డితో పాటు మొత్తం ఆరుగురికి డ్రగ్స్ పరీక్షల్లో పాజిటివ్‌గా నిర్ధారణ అయింది. పట్టుబడిన వారిని ఈగిల్ బృందం మొయినాబాద్ పోలీసులకు అప్పగించింది.

# ఏపీలో నేటి నుండి "రైతన్న మీ కోసం".. చంద్రబాబు ఆదేశం!



మొదటి పేజీ తరువాయి

రైతు సేవా కేంద్రం పరిధిలో కార్యక్రమాలు

ప్రతి జిల్లాలోను రైతు సేవా కేంద్రం పరిధిలో వ్యవసాయ అనుబంధ శాఖల సిబ్బంది, సహకార నీటి సంఘాల సభ్యులతో కలిసి ఈ కార్యక్రమాన్ని చేపడతారు. ప్రత్తిపాడు నియోజకవర్గ కేంద్రంగా ఈ కార్యక్రమం ప్రారంభమవుతుందని ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 47 లక్షల మంది రైతులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధుల ద్వారా రూ.2677 కోట్ల ఆర్థిక సహాయం అందించామని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

రైతాంగ సంక్షేమానికి ఏపీ సర్కార్ పెద్దపీట

రైతాంగం సంక్షేమం కోసం ప్రభుత్వం పలు చర్యలు తీసుకుంటోందని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో పంటకాలువల్లో పూడిక తొలగింపు పనులు నిర్లక్ష్యానికి గురయ్యాయని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కోట్లాది రూపాయలు ఖర్చు చేసి కాలువలను శుభ్రం చేయించినట్లు పేర్కొన్నారు. దీంతో సాగునీటి సరఫరా మెరుగుపడిందని అన్నారు.

# తెలంగాణ రైతులకు శుభవార్త



హైదరాబాద్: తెలంగాణ రైతులకు ప్రభుత్వం శుభవార్త అందించింది. ఈ నెల 22వ తేదీన రైతు భరోసా మొదటి విడత నిధుల విడుదల చేయనుంది. సిద్ధిపేట జిల్లా నర్మెట్టలో నిధులు విడుదల చేయనున్నారు సీఎం రేవంత్‌రెడ్డి. 70 లక్షల మంది రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమ చేయనుంది కాంగ్రెస్ ప్రభుత్వం. ఈ నిధుల్ని మొత్తం మూడు విడతల్లో విడుదల చేయనున్నారు . తొలి విడతగా రూ. 3, 590 కోట్ల నిధులు విడుదల చేయనుండగా, రెండో విడతగా రూ. 2, 650 కోట్ల నిధులు విడుదల చేయనున్నారు. ఈ నెల 22వ తేదీన తొలి విడత, ఆపై 20 రోజుల తర్వాత రెండో విడత నిధులు విడుదల చేయనుంది తెలంగాణ ప్రభుత్వం. మొత్తం మూడు విడతల్లో రూ. 9 వేల కోట్ల నిధులను విడుదల చేయనున్నారు.

డైలమాకు తెర..!

గత యాసంగిలో రైతు భరోసా పెట్టుబడి సాయం ముందుగానే రైతుల ఖాతాల్లో ఎకరానికి 6 వేల చొప్పున జమ చేసిన విషయం తెలిసిందే. కానీ ప్రస్తుత యాసంగిలో రైతు భరోసా ఇంకా రాకపోవడంతో రైతులు ఆందోళన వ్యక్తమైంది. చెందుతున్నారు. ఈ యాసంగి రైతు భరోసా డబ్బులు ఖాతాల్లో జమ చేస్తుందో చేయదో అన్న ఆందోళనలో ఉన్న సమయంలో ప్రభుత్వం శుభవార్త చెప్పడంతో రైతుల డైలమాకు తెరపడింది. ప్రస్తుత యాసంగి సీజన్ జిల్లా వ్యాప్తంగా 5,16,327 ఎకరాల్లో వరితో పాటు వివిధ పంటలు సాగయ్యాయి. వరి సుమారు 5 లక్షల ఎకరాల్లో సాగు చేశారు. పెట్టుబడుల సమయంలో రైతుభరోసా అందక రైతులు ప్రైవేట్ వ్యాపారులను ఆశ్రయించాల్సి వచ్చింది. పొలాలు దున్నకం, విత్తనాలు, ఎరువుల కొనుగోలు, వరి నాట్ల కోసం రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. పెట్టుబడి కోసం అధిక వడ్డీకి అప్పులు తీసుకుని యాసంగి సాగును పూర్తి చేశారు. రైతు భరోసా వస్తుందనే ఆశతో అప్పులు చేసి పెట్టుబడి పెట్టారు. తాజాగా రైతు భరోసా నిధులపై ప్రభుత్వ ప్రకటనతో రైతులకు ఊరట లభించింది.

# గ్యాస్ వినియోగదారులకు బిగ్ షాక్.. కేంద్రం కొత్త ఆదేశాలు



న్యూఢిల్లీ: ఎల్‌పీజీ,పీఎన్‌జీ గ్యాస్ వినియోగదారులకు కేంద్రం బిగ్ షాక్ ఇచ్చింది. వినియోగదారుల వద్ద ఒక గ్యాస్ కనెక్షన్ మాత్రమే ఉండాలని సూచించింది. రెండో గ్యాస్ కనెక్షన్ ఉంటే వెంటనే తిరిగి ఇచ్చేయాలని తెలిపింది. పశ్చిమాసియాలో జరుగుతున్న యుద్ధం ప్రపంచ దేశాల్లో గ్యాస్, చమురు,ఎరువుల రంగాలను తీవ్ర సంక్షోభానికి గురిచేస్తోంది. ఈ నేపథ్యంలో పలు దేశాలు సంక్షోభాన్ని తగ్గించేలా ఆయా రంగాల్లో కఠిన నిబంధనలు అమలు చేస్తున్నాయి. తాజాగా భారత్ సైతం ఎల్‌పీజీ గ్యాస్ కనెక్షన్‌ల విషయంలో కీలక నిర్ణయం తీసుకుంది. గ్యాస్ వినియోగదారులు ఏదైనా ఒక గ్యాస్ కనెక్షన్ వినియోగించుకోవాలి. రెండో గ్యాస్ కనెక్షన్ ఉంటే వెంటనే సంబంధిత గ్యాస్ ఏజెన్సీలకు సమాచారం ఇవ్వాలని కేంద్ర పెట్రోలియం మంత్రిత్వ శాఖ ఎల్‌పీజీ నియమాలలో మార్పులు చేసింది. ఈ మేరకు అధికారిక నోటిఫికేషన్ విడుదల చేసింది. పిప్డ్ నేచురల్ గ్యాస్ పాటు లిక్విఫైడ్ పెట్రోలియం గ్యాస్ కనెక్షన్ ఉన్న వినియోగదారులు ఎల్‌పీజీ కనెక్షన్‌ను తిరిగి సంబంధిత ఏజెన్సీలకు ఇచ్చేయాలని ఆదేశించింది. ఈ నిర్ణయం ఇంధన వినియోగంలో పారదర్శకతను పెంచడమే కాకుండా, సబ్సిడీ దుర్వినియోగాన్ని అరికట్టడమే లక్ష్యంగా తీసుకున్నట్లు అధికారిక ప్రకటనలో పేర్కొంది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా అనేక గృహాలు పీఎన్‌జీ కనెక్షన్‌తో పాటు ఎల్‌పీజీ కనెక్షన్‌ను కూడా కలిగి ఉన్నాయి. ఇది వినియోగదారులకు సౌకర్యంగా ఉన్నప్పటికీ, సబ్సిడీ లబ్ధి విషయంలో గందరగోళం, దుర్వినియోగం జరుగుతున్నట్లు ప్రభుత్వం గుర్తించింది. ఈ నేపథ్యంలో ఒక గృహానికి ఒకే ఇంధన కనెక్షన్ అనే విధానాన్ని కఠినంగా అమలు చేయాలని నిర్ణయించింది. పీఎన్‌జీ గ్యాస్ కనెక్షన్ ఉన్న గృహాలు వెంటనే ఎల్‌పీజీ కనెక్షన్‌ను సమర్పించాలి. ఈ ప్రక్రియను ఆలస్యం చేయకుండా సంబంధిత గ్యాస్ కంపెనీలకు సమాచారం ఇవ్వాలి. ఇకపై సబ్సిడీ లబ్ధి ఒకే కనెక్షన్‌కు మాత్రమే వర్తిస్తుంది. ఈ నిర్ణయం వల్ల వినియోగదారులకు కొన్ని మార్పులు చోటు చేసుకుంటాయి. పీఎన్‌జీ కనెక్షన్ ఉన్నవారు ఇకపై ఎల్‌పీజీ సబ్సిడీ పొందలేరు. ఎల్‌పీజీ కనెక్షన్‌ను సమర్పించిన తర్వాత పీఎన్‌జీ ద్వారా గ్యాస్ నిరంతర సరఫరా కొనసాగుతుంది. ఇంధన వినియోగంలో పారదర్శకత పెరుగుతుంది. అక్రమ గ్యాస్ కనెక్షన్లు తగ్గనున్నాయి. ఈ నిర్ణయంపై గ్యాస్ వినియోగదారులు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. కొందరు పీఎన్‌జీ కనెక్షన్ ఉన్నవారు ఎల్‌పీజీ అవసరం లేదని భావిస్తున్నారు. అయితే అత్యవసర పరిస్థితుల్లో ఎల్‌పీజీ సౌకర్యం లేకపోవడం ఇబ్బందికరమవుతుందని మరికొందరు అంటున్నారు. కాగా, పెట్రోలియం అండ్ నేచురల్ గ్యాస్ మంత్రిత్వ శాఖ , అలాగే పెట్రోలియం, నేచురల్ గ్యాస్ రెగ్యులేటరీ బోర్డ్ ద్వారా విడుదలైన గణాంకాల ఆధారంగా దేశంలో లిక్విఫైడ్ పెట్రోలియం గ్యాస్ కనెక్షన్ 33.2కోట్ల మందికి.. పిప్డ్ నేచురల్ గ్యాస్ కనెక్షన్1.36కోట్ల మంది వినియోగిస్తున్నారు.

# విదేశాల్లో ఉన్న సొంత పౌరుల రక్షణలో భారత్ మేటి... అంతర్జాతీయ మీడియా ప్రశంసలు

న్యూఢిల్లీ: ప్రపంచంలోని ఏ మూలన సంక్షోభం తలెత్తినా, యుద్ధ మేఘాలు కమ్ముకున్నా... అక్కడ చిక్కుకుపోయిన తమ పౌరులను కాపాడుకోవడంలో భారత్ అత్యంత చురుగ్గా, వేగంగా స్పందించే దేశంగా ముందు వరుసలో నిలుస్తోందని ఓ తాజా నివేదిక ప్రశంసించింది. ఈ విషయంలో భారత ప్రభుత్వం చూపుతున్న నిబద్ధత, సమన్వయంతో కూడిన భారీ తరలింపు చర్యలు ప్రపంచవ్యాప్తంగా దేశ కీర్తిని పెంచుతున్నాయని 'టైమ్స్ కువైట్' తన కథనంలో పేర్కొంది. కేవలం తమ పౌరులనే కాకుండా, అత్యవసర సమయాల్లో విదేశీయులను సైతం సురక్షితంగా తరలించి భారత్ తన మానవతా దృక్పథాన్ని, అంతర్జాతీయ సంఘీభావాన్ని చాటుకుంటోందని ఆ నివేదిక కొనియాడింది. వేగవంతమైన దౌత్యపరమైన చర్చలు, ప్రభుత్వ ఏజెన్సీల మధ్య అద్భుతమైన సమన్వయం, సమర్థవంతమైన సైనిక లాజిస్టిక్స్‌తో వేలాది మంది భారతీయులను ప్రమాదకర పరిస్థితుల నుంచి సురక్షితంగా స్వదేశానికి చేర్చగలిగిందని వెల్లడించింది. ఇటీవలి కాలంలో చేపట్టిన ఆపరేషన్ రాహత్, ఆపరేషన్ సంకట్ మోచన్, ఆపరేషన్ గంగ, ఆపరేషన్ కావేరి వంటివి ఇందుకు నిదర్శనమని నివేదిక వివరించింది. 2025 మధ్యలో ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య ఉద్రిక్తతలు పెరిగినప్పుడు, భారత ప్రభుత్వం 'ఆపరేషన్ సింధు' పేరుతో తమ పౌరులను సురక్షితంగా తరలించింది. సంక్షోభ ప్రాంతంలోని వారిని ముందుగా పొరుగున ఉన్న అర్మేనియాకు తరలించి, అక్కడి నుంచి ప్రత్యేక విమానాల్లో భారత్‌కు తీసుకొచ్చారు. ఈ తరలింపు ప్రక్రియ చాలా సాఫీగా, చక్కటి ప్రణాళికతో జరిగిందని, ప్రయాణ ఏర్పాట్లు చేసేంత వరకు సౌకర్యవంతమైన వసతి కల్పించారని స్వదేశానికి తిరిగి వచ్చిన వారు తెలిపినట్లు నివేదికలో పేర్కొన్నారు. భారత రాయబార కార్యాలయం అందించిన సహాయం చూసి తాను ఆశ్చర్యపోయానని కశ్మీర్‌కు చెందిన సెహ్రిష్ రఫీక్ చెప్పినట్లు టైమ్స్ కువైట్ ఉటంకించింది. 'మా కోసం రాయబార కార్యాలయం ఇంతలా శ్రమిస్తుందని నేను మొదట నమ్మలేకపోయాను. కశ్మీరీలు అందరూ భారత ప్రభుత్వానికి నిజంగా కృతజ్ఞతలు తెలుపుతున్నారు' అని ఆమె అన్నారు. ఈ ఆపరేషన్ ఎంతో సహాయకారిగా ఉందని, తమ భద్రతకు భరోసా ఇచ్చిన ఎంబసీకి పుల్వామాకు చెందిన మీర్ మహ్మద్ ముషారఫ్ కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా, రష్యా-ఉక్రెయిన్ యుద్ధ సమయంలో భారత్ 'ఆపరేషన్ గంగ'ను ప్రారంభించి రికార్డు స్థాయిలో తరలింపు చేపట్టింది. ఈ ఆపరేషన్ ద్వారా 23,000 మందికి పైగా భారత పౌరులతో పాటు 18 దేశాలకు చెందిన 147 మంది విదేశీయులను కూడా సురక్షితంగా తరలించింది. పౌరులను మొదట పోలాండ్, రొమేనియా, హంగరీ, స్లోవేకియా, మోల్డోవా వంటి పొరుగు దేశాలకు చేర్చి, అక్కడి నుంచి ప్రత్యేక పౌర, సైనిక విమానాల్లో భారత్‌కు తీసుకొచ్చారు.

అదే మా ప్రథమ ప్రాధాన్యత: భారత విదేశాంగ శాఖ

"విదేశాల్లోని భారత పౌరుల భద్రత, శ్రేయస్సే మా ప్రథమ ప్రాధాన్యత. వారిపై ప్రతికూల ప్రభావం చూపే పరిణామాలను మేము ఉపేక్షించలేము" అని భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో స్పష్టం చేసింది. గతంలో అమెరికా-ఇరాన్ మధ్య ఉద్రిక్తతల సమయంలోనూ భారత ప్రభుత్వం అక్కడి పరిణామాలను నిశితంగా గమనిస్తూ, పౌరుల తరలింపునకు అన్ని మార్గాలను అన్వేషించింది. స్వదేశానికి తిరిగి రావాలనుకునే వారి కోసం విమాన ఛార్జీలను స్థిరంగా, అందుబాటులో ఉంచేందుకు చర్యలు తీసుకుంది. ఈ నిరంతర ప్రయత్నాలు, మానవతావాదంతో కూడిన స్పందన... బాధ్యతాయుతమైన ప్రపంచ శక్తిగా భారత్ స్థానాన్ని మరింత పటిష్టం చేస్తున్నాయని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# ఎర్రబెల్లి స్వర్ణ ప్రమాణ స్వీకారోత్సవానికి తరలిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు




వరంగల్ ప్రతినిధి : మార్చి 15 నేటి శుభోదయ: గాంధీభవన్ లో ఆదివారం జరుగు ఎర్రబెల్లి స్వర్ణ రాష్ట్ర మహిళా అధ్యక్షులుగా ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి వరంగల్ తూర్పు నియోజకవర్గ నుంచి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. సుమారు 20 బస్సులలో 50 కార్లలో సుమారు 1500 మంది కార్యకర్తలు భారీ ఎత్తున తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వరంగల్ నుండి బయలుదేరే బస్సులను జిల్లా డిసిసి అధ్యక్షుడు ఎండి అయూబ్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో 20వ డివిజన్ కార్పొరేటర్సర్ గుండేటి నరేంద్ర కుమార్,25వ డివిజన్ కార్పొరేటర్ బస్వరాజు శిరీష శ్రీమన్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు బస్వరాజు కుమార్ స్వామి, పిసిసి సభ్యులు నల్లగొండ రమేష్,జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు నారగోని స్వప్న మురళీధర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోరంట్ల రాజు, మాజీ కార్పొరేటర్లు తత్తరి లక్ష్మణ్, జన్ను రవి, ధూపం సంపత్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొరివి పరమేష్, కార్యదర్శి కుసుమ వరుణ్, డిసిఎంఎస్ మాజీ డైరెక్టర్ గోపి,సీనియర్ కాంగ్రెస్ నాయకులు కరాటే ప్రభాకర్, కోదాటి అనిల్, జున్ను శ్యామ్, రాముల బాబు,,తోట హరీష్, ఆరెల్లి రవి,ఖ్యాతం వేణు, ఎస్కే ఇమ్రాన్, ఎండి మస్తాన్, డివిజన్ అధ్యక్షులు కొమ్ము సందీప్, జన్ను వేణు, మంద సందీప్, బత్తుల వినోద్ రామ యాదగిరి, బాబు సీనియర్ నేతలు తోట బాలరాజు, సందెల దామోదర్, మార్త ఆంజనేయులు, వెల్దండి లక్ష్మణ్, రాచర్ల కుమార్, సుందరగిరి శ్రీనివాస్, కొమ్ము రాజకుమార్, చిరంజీవి, నటరాజ్ ఇతర సీనియర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## లైఫ్ లైన్ ఫౌండేషన్ సేవా కార్యక్రమాలు అభినందనీయం : డాక్టర్ కూరపాటి ప్రదీప్







ఖమ్మం, నేటి శుభోదయ : లైఫ్ లైన్ ఫౌండేషన్ నిరుపేదలకు చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని ప్రముఖ పిల్లల వైద్యులు, అభయ హాస్పిటల్ సీఈవో డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్ అన్నారు. ఆదివారం అంజుమ్ క్లినిక్ ఆవరణలో నిరుపేద ముస్లిం లకు లైఫ్ లైన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అందజేస్తున్న రంజాన్ కిట్ల కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని , మాట్లాడారు. తొలుత తన చేతుల మీదుగా నిరుపేద ముస్లింలకు రంజాన్ కిట్లను పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ లైఫ్ లైన్ పౌండేషన్ ఏర్పాటు చేసి ,ఇటువంటి సేవా దృక్పథంతో ముందుకు రావడం అభినందనీయమని కొనియాడారు. నిరుపేదలకు, ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడంలో లైఫ్ లైన్ ఫౌండేషన్ ముందుండాలని ఆయన ఆకాంక్షించారు. సమాజంలో ఇటువంటి సంస్థల అవసరం ఎంతైనా ఉందని, ఫౌండేషన్ చేసే ప్రతి మంచి పనికి తన వంతు సహాయం ,సహకారం ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా లైఫ్ లైన్ఫౌండేషన్ సభ్యులు డాక్టర్ కూరపాటి ప్రదీప్ ను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో లైఫ్ లైన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు షేక్ . జానీ మియా , షేక్ .ఇమ్రాన్ , డాక్టర్. మొహమ్మద్ అల్తాఫ్ , షేక్. మన్సూర్ అలీ , యం డి. రహీం , మీరాజోదన్ , యం డి. ఆసిఫ్ , మహమ్మద్ ఖదీర్ , సుభాన్ తదితరులు పాల్గొన్నారు.

## రూ.250 కోట్ల విలువైన భూమిని కాపాడిన హైడ్రా

**2.34 ఎకరాల ప్రభుత్వ భూమికి చుట్టూ ఫెన్సింగ్ వేసిన హైడ్రా.**








రాజేంద్రనగర్,మార్చి15(నేటి శుభోదయ):కొందరు సి అత్యాశతో స్థలానికి కబ్జా చేయాలని ప్రయత్నించిన దానిని హైడ్రా కమిషనర్ రంగనాథన్ గుర్తించి అధికారుల చేత కూల్చివేయడం జరిగిందని హైడ్రా అధికారులు సూచించారు.ఆదివారం రాజేంద్రనగర్ మండలం అత్తాపూర్‌లోని రాంబాగ్ సర్వే నంబరు 354/1, 354/2, 354/3లలో 2.34 ఎకరాల ప్రభుత్వ భూమిని హైడ్రా కాపాడింది.దీని విలువ రూ.250 కోట్ల వరకూ ఉంటుందని అంచనా. చుట్టూ దేవాలయాలు..మధ్యలో ప్రభుత్వ భూమి ఉంది.ఈ భూమికి ఆనుకుని సిక్కులకు సంబంధించిన సమాధి ఉంది.ఒక వైపు దేవాలయాలకు కేటాయించాలని..మరో వర్గం సిక్కులకు ఇవ్వాలని స్థానికంగా ఎప్పటి నుంచో వివాదం నెలకొని ఉంది.ఎవరికి వారు తమదంటూ వాధిస్తూ వచ్చారు.ఇటీవల సిక్కులు తమకు ఈ భూమిని కేటాయించాలని కోరుతూ హైకోర్టును ఆశ్రయించారు.ఈ స్థలం విషయంపై సరైన నిర్ణయం తీసుకోవాలని జనవరి నెల 29న జిల్లా కలెక్టర్‌ను హైకోర్టు ఆదేశించింది.ఇందుకు గాను 3 నెలల సమయం ఇచ్చింది.ఈ లోగా సిక్కు మతస్తులు 2.34 ఎకరాల చుట్టూ టిన్ షీట్లతో ప్రహరీ నిర్మించి వారి ఆధీనంలోకి తీసుకున్నారు.దీంతో వివాదం తలెత్తింది.ఇరు వర్గాల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది. హైడ్రా కమిషనర్ పరిశీలన..మీడియాలో వచ్చిన కథనాలతో హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ఇటీవల పరిశీలించారు.ఇరు వర్గాలతో మాట్లాడారు.సంబంధిత పత్రాలను పరిశీలించారు. రెవెన్యూ అధికారులతో సమీక్షించారు.ప్రభుత్వ భూమిగా నిర్ధారించారు.ఫెన్సింగ్ వేసి ప్రభుత్వ భూమిగా పేర్కొంటూ బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.కమిషనర్ ఆదేశాల మేరకు ఆదివారం ఉదయం టిన్ షీట్లతో వేసిన ప్రహరీని తొలగించారు.ఆ వెంటనే 2.34 ఎకరాల చుట్టూ ఫెన్సింగ్ వేశారు.ప్రభుత్వ భూమిగా పేర్కొంటూ హైడ్రా బోర్డులు ఏర్పాటు చేశారు.అక్కడ ఎలాంటి గొడవలు జరగకుండా హైడ్రాతో కలసి పోలీసులు,రెవెన్యూ అధికారులు జాగ్రత్తలు తీసుకున్నారు.సిక్కుల సమాధి ఉన్న స్థలం 366 గజాల స్థలాన్ని వదిలిపెట్టి మిగతా భూమి చుట్టూ ఫెన్సింగ్ శారు.దీంతో అక్కడ సమస్య పరిష్కారమైంది. దశాబ్దాల సమస్యకు హైడ్రా పరిష్కారం చూపడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.ప్రభుత్వ భూమిని హైడ్రా కాపాడిందంటూ కొనియాడారు.

## తేనెల ఊటలా 'తేట తేట తెలుగులా'






ఖమ్మం కల్చరల్, నేటి శుభోదయ : ఓహో వాలు వానరరా పా, జాణవులే నెరజాణవులే, నన్ను వదిలి నీవు పోలేవులే ఇదీ నిజములే,ఏందిబే ఎట్టాగ వుంది ఒళ్లు,జపం జపం జపం కొంగజపం వంటి మధుర గీతాలతో పాటు హుషారు గొలిపే సినీ గీతాలతో గాయనీ గాయకులు హోరెత్తించారు. ఆదివారం పగలు ఖమ్మం భక్త రామదాసు కళాక్షేత్రంలో స్వరాజ్ ఆర్ట్స్ అండ్ ఈవెంట్స్ ఆధ్వర్యంలో తేట తేట తెలుగులా శీర్షికన సినీ గాన వాహిని జరిగింది.సంస్థ అధ్యక్షుడు జి.కుటుంబరావు సారథ్యంలో గాయనీగాయకులు ఆలపించిన గీతాలు ఆకట్టుకున్నాయి. హుషారు నింపే గీతాలతో వీవీరెడ్డి అలరించగా పున్నయ్య మధురంగా పాటలను వినిపించారు. వెంకట్ కుమార్, లక్ష్మీనారాయణ,పద్దు వెంకట్,బాజీ,భౌమిక్ సాయి భూషణం,ఖాశీం,రాంబాబు,రవి,జనార్ధన్,లక్ష్మణ్ తదితరులు ఆలపించిన గీతాలు ప్రేక్షకులను పరవశింపజేశాయి. అదేవిధంగా గాయనీమణులు మాలతినాయుడు,దేవమణి,కళ్యాణి,పావని,జసింత పాడిన యుగళ గీతాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఏడు గంటలపాటు సాగిన ఈ సుదీర్ఘ గానవాహినికి మంచి స్పందన లభించింది. కార్యక్రమాన్ని డి.ఫణి నడిపించారు.

## బి,ఆర్,ఎస్,నాయకుడు శివ విజయ్ కుమార్ జన్మదిన వేడుకలు

**హాజరైన బిజెపి నాయకులు శ్రీశైలం గౌడ్, రాఘవేందర్ గౌడ్**

**రిపోర్టర్ విజయ్ యాదవ్**





నేటిశుభోదయ: తలకొండపల్లి : తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలోని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు శివ విజయ్ కుమార్ గుప్తా జన్మదిన వేడుకలు గ్రామ సమీపంలోని రామసిపల్లి మైసమ్మ ఆలయ ప్రాంగణంలో నిర్వహించడం జరిగింది.సందర్భంగా గ్రామ ఉపసర్పంచ్ శివ విజయలక్ష్మి విజయ్ కుమార్ దంపతులను శాలువాతో సన్మానించిన, వెల్జాల్ బిజెపి సీనియర్ నాయకులు అయిల్ శ్రీశైలం గౌడ్, తిరుమణి రాఘవేందర్ గౌడ్,విజయ్ యాదవ్,ఆ భగవంతుని ఆశీర్వాదంతో నిండు నూరేళ్లు వర్ధిల్లాలని కోరుకుంటున్నాను అని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు తిరుమణి యుగంధర్ గౌడ్,కటికల రాజు యాదవ్, నిరడి స్వామి,గోపాల్ యాదవ్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా 'సర్వజ్ఞ సృజనోత్సవ్ వేడుకలు'

**ఖమ్మం నగరంలోని వీడిఓస్ కాలనీలో గల సర్వజ్ఞ పాఠశాల వార్షికోత్సవ వేడుకలు 'సర్వజ్ఞ**









ఖమ్మం, నేటి శుభోదయ : సృజనోత్సవ్' పేరిట అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా ప్రముఖ ప్రజా కవి, సినీ గేయ రచయిత పద్మశ్రీ సుద్దాల అశోక్ తేజ, గౌరవ అతిథిగా ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ, విచ్చేశారు. పాఠశాల చైర్మన్ ఆర్.వి. నాగేంద్ర కుమార్, డైరెక్టర్ నీలిమ తో కలిసి అతిథులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులు వివిధ రకాల సాంస్కృతిక, సృజనాత్మక కళలతో పాల్గొని అద్భుతమైన ఆకర్షనాలు చూపారు. ఈ సందర్భంగా మేయర్ పునుకొల్లు నీరజ గారు మాట్లాడుతూ పిల్లల భవిష్యత్తు అనేది ప్రాథమికంగా తల్లిదండ్రుల ప్రోత్సాహంపైనే ఆధారపడి ఉంటుందని, వారు బాగుంటేనే పిల్లల జీవితాలు బాగుంటాయని ఉద్ఘాటించారు. ముఖ్య అతిథిగా సుద్దాల అశోక్ తేజ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ పిల్లలు చాపట్లు కొట్టేటపాడు ఒక్కసారి అనుకోని కొట్టాలి. ఇవే రేపు జీవితం లో నేను కూడా కొట్టించుకోవాలి అన్నారు. "మిస్సైల్ మ్యాన్ ఏపీజే అబ్దుల్ కలాం వంటి గొప్ప వ్యక్తులను స్ఫూర్తిగా తీసుకోవాలి. చదువును కష్టపడి కాకుండా, ఇష్టపడి చదవాలి" అని సూచించారు. సర్వజ్ఞ వంటి గొప్ప విద్యాసంస్థలు పిల్లల లక్ష్య సాధనలో కీలక పాత్ర పోషిస్తాయని, విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి సర్వజ్ఞ ఒక 'రైట్ ఛాయిస్' అని పాఠశాల విశిష్టతను కొనియాడారు. ఈ రోజులోగా మారోజుల్లో కూడా ఇటువంటి సర్వజ్ఞ వంటి విద్యాసంస్థలు ఉంటే మా జీవితం కూడా ఎంతో గొప్పగా ఉండేదని, బాధ తో, అసూయ పడుతున్నా అని అన్నారు.అనంతరం చైర్మన్ ఆర్.వి. నాగేంద్ర కుమార్ మాట్లాడుతూ సర్వజ్ఞ కేవలం పుస్తక జ్ఞానానికే పరిమితం కాకుండా, విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికితీయడమే లక్ష్యంగా పనిచేస్తోంది. నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించేలా మేము ప్రత్యేక శిక్షణ అందిస్తున్నాం అన్నారు. డైరెక్టర్ నీలిమ మాట్లాడుతూ క్రమశిక్షణతో కూడిన విద్యే ఉత్తమ పౌరులను తీర్చిదిద్దుతుంది. తల్లిదండ్రుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా, ప్రతి విద్యార్థిని ఒక ఆణిముత్యంలా తీర్చిదిద్దడమే మా ధ్యేయం అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, పెద్ద సంఖ్యలో తల్లిదండ్రులు పాల్గొని వేడుకను విజయవంతం చేశారు.

## ఆక్రమణల పై 'హైడ్రా' ఉక్కుపాదం

**అత్తాపూర్ లో రూ.100 కోట్ల ప్రభుత్వం భూమి స్వాధీనం చేసుకున హైడ్రా.**

**కృతజ్ఞతలు తెలిపిన హైడ్రా కమిషనర్ కు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్.**

రాజేంద్రనగర్,మార్చి15(నేటి శుభోదయ):సర్కార్ భూముల ఆక్రమణల పై హైడ్రా అధికారులు ఉక్కు పాదం మోపుతున్నారు.విలువైన ఆస్తులను అక్రమణచర నుంచి విముక్తి కలిగించడానికి ఆపరేషన్ ల్యాండ్ ప్రొటెక్షన్ కొనసాగుతుంది.ఇందులో భాగంగా అత్తాపూర్ రెవిన్యూ పరిధిలోని 354/1 సర్వే నంబర్ లో దాదాపు 100 కోట్ల భూమిని హైడ్రా,రెవిన్యూ అధికారులు ఆదివారం స్వాధీన పరుచుకున్నారు.ప్రైవేట్ వ్యక్తుల ఆధీనంలో ఉన్న భూమిని తీవ్ర ఉద్రిక్త పరిస్థితుల నడుమ సర్కారు ఆధీనంలోకి తీసుకున్నారు.గత కొన్ని రోజులుగా రాంబాగ్,శివాలయం మద్యన ఉన్న ఈ స్థల వివాదం ఆందోళన దారి తీసింది.స్థానిక ప్రజలు దీని పై ఆందోళనకు దిగడంతో హైడ్రా కమిషనర్ రంగనాథ్ గురువారం ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ తో పాటు రెవిన్యూ అధికారులు వివాద స్థలాన్ని పరిశీలించారు.ఇట్టి స్థలం ప్రభుత్వ భూమి అని రంగనాథ్ స్పష్టం చేశారు.ఒక మతం పేరిట స్థలాన్ని స్వాధీనం చేసుకున్న వారికి కూడా ఆయన నచ్చజెప్పారు.దీని పై తీవ్ర ఉద్రిక్తత పరిస్థితులు నెలకొనుచుండడంతో అదికారులు అప్రమత్తమయ్యారు.హైడ్రా కమీషనర్ రంగనాథ్ ఆదేశాలు,ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సూచనతో అధికారులు తెల్లవారుజామున భారీ బందోబస్తు నడుమ ఒక గ్రూప్ ఏర్పాటు చేసిన రేకులు,ప్రహరీ,నిర్మాణాలను తొలగించారు. అనంతరం చుట్టు ఫెన్సింగ్ వేశారు. మత సెంటిమెంట్ దెబ్బ తినకుండా కొంత స్థలం వదిలారు.ఈ సందర్భంగా కొందరు అధికారులను అడ్డుకోవడానికి తీవ్రంగా ప్రయత్నించారు.పోలీసులు,రెవిన్యూ అధికారులు సంయనంతో వ్యవహరించి పరిస్థితులు సద్దుమనిగేలా చర్యలు తీసుకున్నారు.విలువైన ప్రభుత్వ స్థలాన్ని స్వాధీనం చేసుకోవడం పట్ల పాండురంగానగర్,హైదర్ గూడ,అత్తాపూర్ ప్రాంత వాసులు సంతోషం వ్యక్తం చేశారు.తాము ఏ మతానికి వ్యతిరేకం కాదని,కానీ,ప్రభుత్వ యంత్రాంగానికి సహకరించామని కొందరు పలు పార్టీలకు చెందిన నాయకులు వెల్లడించారు.రాజేంద్రనగర్ డిసిపి శ్రీనివాస్ ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ ఏసిపి తుల శ్రీనివాస్ స్వయ పర్యవేక్షణలో బందోబస్తు నిర్వహించారు.రంగనాథ్ కు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు..కొన్ని ప్రాంతాలలో హైడ్రా కమీషనర్ రంగనాథ్ కు స్థానికులు పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా హైడ్రా చర్యలు అభినందనీయమని కొనియాడారు.కోట్లాధి రూపాయల విలువైన ప్రభుత్వ భూమి కాపాడడంతో అన్ని శాఖ సమన్వయం చేసి రంగనాథ్ తీసుకున్న చర్యలు హర్షనీయమన్నారు.అందుకోసం పూర్తి సహకారం అందించిన స్థానిక ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ తోపాటు వివిధ శాఖల అధికారులకు,వివిధ రాజకీయ పార్టీల నాయకులు,ప్రణవ భక్త సమాజం సభ్యులు కృతజ్ఞత తెలిపారు.

## బిజెపి రంగారెడ్డి రూరల్ జిల్లా కార్యదర్శిగా పొన్నముని మల్లేష్ యాదవ్ నియామకం



రాజేంద్రనగర్,మార్చి15(నేటి శుభోదయ): భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి రూరల్ జిల్లా కార్యదర్శిగా పొన్నముని మల్లేష్ యాదవ్ నియమితులయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తనపై నమ్మకముంచి ఈ బాధ్యతను అప్పగించిన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రామచంద్ర రావు,జిల్లా అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్,చేవెళ్ల ఎంపి కొండ విశ్వేశ్వర్ రెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.?సాధారణ కార్యకర్త కష్టాన్ని గుర్తించి గౌరవించే పార్టీ బిజెపి అని,తన నియామకం కార్యకర్తలందరికీ గర్వకారణమని ఆయన పేర్కొన్నారు.పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ,రంగారెడ్డి రూరల్ జిల్లాలో పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తానని మల్లేష్ యాదవ్ స్పష్టం చేశారు.తనకు అండగా నిలిచిన సీనియర్ నాయకులకు,కార్యకర్తలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## ఇందిరమ్మ ఇండ్లు పథకం ద్వారా ఇల్లు లేని ప్రతి ఒక్కరికి తమ సొంత ఇంటి కల నెరవేరుతుంది, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంది కృష్ణ



సదాశివపేట మార్చు 15 నేటి శుభోదయ ప్రతినిధి : సదాశివపేట మండలంలోని అంకెనపల్లి గ్రామంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు పథకం ద్వారా ఇల్లు లేని ప్రతి ఒక్కరికి తమ సొంత ఇంటి కల నెరవేరుతుంది, ఈ పథకంలో భాగంగా బంటు సరస్వతి నరేష్ సొంత ఇల్లు కట్టుకొని నూతన గృహప్రవేశం చేయడం జరిగింది. లబ్ధిదారులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి ధన్యవాదములు చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమం లో సదశివపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంది కృష్ణ, మండల అధ్యక్షులు సిద్ధన్న, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు శ్రీనివాస్, సర్పంచుల ఫోరం జనరల్ సెక్రటరీ మల్లికార్జున్, ఎంఆర్ఎఫ్. కెపిఎస్. యూనియన్ అధ్యక్షులు గొల్ల చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు విట్టల్,గ్రామ నాయకులు దావీద్, సంగమేశ్వర్, నర్సింలు, వీరన్న, చెంద్రప్ప, సంగన్న, అవినాష్, ప్రవీణ్, శేఖర్, రమేష్, మల్లేశం గ్రామస్థులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు.....

**మత సామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగ....**

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మార్చ్**




15 నేటి శుభోదయ : మత సామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగని జామతే ఇస్లాం ఆర్గనైజేషన్ ప్రతినిధి హుస్సేన్ అన్నారు.రంజాన్ పండగను పురస్కరించుకొని ఆదివారం నిజామాబాద్ నగరంలోని ప్రెస్ క్లబ్ లో ముస్లిం జర్నలిస్టులకు ఇఫ్తార్ విందును ప్రెస్ క్లబ్ కార్యవర్గం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పంచారెడ్డి శ్రీకాంత్,ప్రధాన కార్యదర్శి సుభాష్ లు మాట్లాడుతూ....ప్రెస్ క్లబ్ లో ప్రతి సంవత్సరం ఇఫ్తార్ విందును ఏర్పాటు చేస్తామని,మత సమరస్యానికి ప్రత్యేకగా పండగను జరుపుకుంటామన్నారు.జర్నలిస్టులకి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా జమాతే ఇస్లామిక్ ప్రతినిధి షేక్ హుస్సేన్ మాట్లాడుతూ..మతసామరస్యానికి ప్రత్యేకతగా జరుపుకునే రంజాన్ పండుగను ప్రెస్ క్లబ్ లో జరపడం గొప్ప విషయం అన్నారు.ప్రతి సంవత్సరం కూడా జర్నలిస్టు మిత్రులకు ఈ ఇఫ్తార్ విందును ఏర్పాటు చేయడం గొప్ప విషయం అన్నారు.పవిత్ర రంజాన్ రోజుల్లో ఉపవాస దీక్షతో ఉండే జర్నలిస్టు సోదరులు ఆయురారోగ్యాలతో ఉండి అల్లా దీవెనలు పొందాలని ఆకాంక్షించారు.అనంతరం సామూహికంగా ప్రార్థనలు చేశారు.నిజామాబాద్ ప్రెస్ క్లబ్ లో జరిగిన ఇఫ్తార్ విందుకు సహాయ సహకారాలు అందించిన వెల్నెస్ ఆస్పత్రి డైరెక్టర్లు అసత్ ఖాన్,సుమన్ గౌడ్,వివేకానంద రెడ్డి,మేనేజర్ వినోద్ కుమార్ లకు నిజామాబాద్ ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ సెక్రెటరీ రాజు,ఉపాధ్యక్షులు గోవిందరాజ్,బైస సంగీత,ఈ సి సభ్యులు రవి చరణ్ రెడ్డి,భూమేష్,పప్పా ఖాన్,హైమద్ అలీ ఖాన్,ఎండి గౌస్,మాజీత్,అసద్,నహీమ్,ముకిత్ పారుకి,సయ్యద్ ఉస్మాన్,హాసిన్ అలీ,అన్వర్ ఖాన్,ఎంపీజే అలీమ్ కమార్,అజ్మత్ ఖాన్,జమాల్పూర్ గణేష్,రామ్ దయానంద్,అరవింద్ బాలాజీ,శ్రీధర్,రాజేష్ తదితర ప్రింట్,ఎలక్ట్రానిక్ జర్నలిస్టులు పాల్గొన్నారు.

## జగ్గారెడ్డి ఆధ్వర్యంలో సంగారెడ్డి లో ఘనంగా ఇఫ్తార్ విందు







సంగారెడ్డి మార్చ్ 15 నేటి శుభోదయ ప్రతినిధి : హాజరైన మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, దామోదర్ రాజనర్సింహ, ఎంపి సురేష్ శెట్కార్ జగ్గారెడ్డి మా అందరి అభిమాన లీడర్- కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి జగ్గన్న మానవత్వం ఉన్న మనిషి- ఉత్తమ్ కుమార్ రెడ్డి ముస్లిం సోదరులకు నా శుభాకంక్షలు- దామోదర్ రాజనర్సింహ సంగారెడ్డిలోరంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపిన మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, దామోదర్ రాజనర్సింహ,ఎంపి సురేష్ షెట్కార్ జగ్గారెడ్డి లు

## గ్యాస్ గోదాము తనిఖీ, హోటళ్లలో గృహ వినియోగ సిలిండర్ల అక్రమ వినియోగంపై చర్యలు






ఖమ్మం, నేటి శుభోదయ :: జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి, సిబ్బంది కొణిజర్ల వద్ద గల చాణక్య గ్యాస్ ఏజెన్సీ గోదామును తనిఖీ చేశారు. తనిఖీ సందర్భంగా జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి డీలర్‌కు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. వినియోగదారులకు రీఫిల్ సిలిండర్లు సీనియారిటీ క్రమంలో మాత్రమే అందజేయాలని, ఎట్టి పరిస్థితులలోనూ నిబంధనలకు విరుద్ధంగా పంపిణీ చేయరాదని హెచ్చరించారు. అదే సమయంలో, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి, సిబ్బంది , ఎన్ టి ఆర్ సర్కిల్ పరిధిలోని హోటళ్లు, రెస్టారెంట్లపై ప్రత్యేక దాడులు నిర్వహించారు. దాడుల్లో వ్యాపార అవసరాలకు గృహ వినియోగ గ్యాస్ సిలిండర్లను అక్రమంగా వినియోగిస్తున్న విషయం వెలుగులోకి వచ్చింది. అధికారులు మొత్తం 21 దేశీయ సిలిండర్లను స్వాధీనం చేసుకున్నారు. వ్యాపార అవసరాలకు దేశీయ సిలిండర్లను ఉపయోగించిన నేరానికి 6 హోటల్ యజమానులపై చట్టప్రకారం కేసులు (6ఏ) నమోదు చేయడమైంది. ఇటువంటి నిబంధనల ఉల్లంఘనలను గుర్తించేందుకు మరింత కఠినమైన తనిఖీలు కొనసాగుతాయని జిల్లా పౌర సరఫరాల అధికారి చందన్ కుమార్ తెలిపారు.

# కొండెక్కిన కోడి కూర ధరలు
# వినియోగదారులకు భారంగా మారిన మాంసం.

**నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి సిరికొండ మండలం**




(నేటిశుభోదయ)మార్చి15. సిరికొండ మండలంలో ఆదివారం రాగానే కుటుంబంతో కలిసి కోడికూర వండుకొని తినాలని భావించే ప్రజలకు ప్రస్తుతం కోడి మాంసం ధరలు ఆకాశన్ని అంటించాయి. గత కొద్ది రోజులుగా కోడి మాంసం ధరలు అమాంతం పెరగడంతో సామాన్యులు కొనుగోలు చేయడానికి వెనుకంజ వేస్తున్నారు. సిరికొండ మండలంలో కోడి మాంసం ధరలు గణనీయంగా పెరగడంతో ఆదివారం ప్రత్యేకంగా కోడి మాంసం తినాలని భావించిన చాలామంది వినియోగదారులు నిరాశ చెందుతున్నారు. గతంలో అందుబాటులో ఉన్న ధరలు ఇప్పుడు పెరిగిపోవడంతో ప్రజలకు ఆర్థిక భారం పడుతుంది. వ్యాపారులు చెబుతున్న ప్రకారం మార్కెట్లో కోళ్ల సరఫరా తగ్గడం పెరిగిన ఖర్చులు వంటి కారణాల వల్ల గారెలు పెరిగినట్లు తెలుస్తుంది. ధరలు పెరగడంతో వినియోగదారులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ధరలను నియంత్రించే చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. అలాగే రానున్న రోజుల్లో సరఫరా పెరిగితే ధరలు తగ్గే అవకాశం ఉందని వ్యాపారులు తెలిపారు.

## పారిశుద్ధ్య కార్మికులకు శానిటేషన్ కిట్లు మరియు ఆరోగ్య పరీక్షలు నిర్వహణ.

**నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి సిరికొండ మండలం**



(నేటిశుభోదయ)మార్చి15.: సిరికొండ మండలం కొండాపూర్ గ్రామంలో ఆదివారం గ్రామ సర్పంచ్ మానసశ్రీధర్ పాలకవర్గం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు శానిటేషన్ కిట్లు పంపిణీ చేయడం జరిగింది. అనంతరం పారిశుద్ధ్య కార్మికులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. గ్రామ పరిశుభ్రత కోసం నిరంతరం కృషి చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు తమ ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ సేవలు అందించాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ముబారక్‌పూర్--ఏ, వెల్టూర్, కొనాపూర్, నాగసన్‌పల్లి గ్రామాల్లో రూ. 29 లక్షతో సీసీ రోడ్లకు శంకుస్థాపన ----- ఎమ్మెల్యే చింత ప్రభాకర్



సదాశివపేట మార్చి 15 నేటి శుభోదయ ప్రతినిధి : మండలంలోని ముబారక్‌పూర్--ఏ, వెల్టూర్, కొనాపూర్, నాగసన్‌పల్లి గ్రామాల్లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంర్ ఇ జి స్ చీ=జు+టా) నిధుల ద్వారా చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ శంకుస్థాపన చేశారు. గ్రామాల అభివృద్ధికి ఈ రోడ్లు ఎంతో ఉపయోగపడతాయని ఆయన తెలిపారు. పనులు ప్రారంభమైన గ్రామాల వివరాలు: ముబారక్‌పూర్--ఏ -- రూ. 7 లక్షలు వెల్టూర్ -- రూ. 8 లక్షలు కొనాపూర్ -- రూ. 8 లక్షలు నాగసన్‌పల్లి -- రూ. 6 లక్షలుఈ సందర్భంగా గ్రామస్తులు ఎమ్మెల్యే చింత ప్రభాకర్ కి డప్పు చప్పులతో ఘన స్వాగతం పలికారు. పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు, పార్టీ నాయకులు కార్యక్రమానికి హాజరై తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.అనంతరం కొనాపూర్ గ్రామానికి చెందిన వార్డ్ సభ్యులు ఆశం, ఆదిల్ ఇద్దరూ గ్రామ సర్పంచ్ అనిల్ రెడ్డి ఆధ్వర్యంలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ నాయకత్వంలో పనిచేయాలని నిర్ణయించుకొని బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకిఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఎన్నికల వరకు మాత్రమే పార్టీలు, రాజకీయాలు ఉంటాయని, ఆ తర్వాత ప్రజలు గెలిపించిన ప్రతినిధులు ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని అన్నారు. సర్పంచులు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి గ్రామాల అభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు.అలాగే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన అనేక వాగ్దానాలు ఇప్పటికీ అమలు కాలేదని అన్నారు. ఉచిత హామీలు, పెద్ద పెద్ద వాగ్దానాలు చేసి ప్రజలను నమ్మించి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని, కానీ ప్రస్తుతం ఏ వర్గాల ప్రజలు కూడా సంతోషంగా లేరని వ్యాఖ్యానించారు. రాబోయే రోజుల్లో ప్రజల ఆశీర్వాదంతో మళ్లీ బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ విశ్వాసం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న వారిలో మండల పార్టీ అధ్యక్షులు పెద్దగొల్ల ఆంజనేయులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గడిల సుధీర్ రెడ్డి, మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు అమరేందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సత్యనారాయణ ,ఏఈ కోటేశ్వరరావు, ముబారక్ పూర్ సర్పంచ్ నవీన్ కుమార్, కోనాపూర్ సర్పంచ్ అనిల్ రెడ్డి, వెల్టూర్ సర్పంచ్ తోట కిష్టయ్య, నాగ్సన్పల్లి సర్పంచ్ రవికుమార్ బబ్బిలిగామా సర్పంచ్ కిష్టారెడ్డి, మాజీ సర్పంచ్లు లక్ష్మారెడ్డి, శేఖర్ ,నల్లల కుమార్ ,గడ్డమిది సత్యనారాయణ ,దశరథ్ మాణిక్ రెడ్డి , శ్రీనివాస్ మాజీ ఎంపిటిసిలు శివకుమార్ రాములు నాయకులు శంభు ప్రసాద్ ,హుస్సేన్, శివకుమార్ ,రాందాస్ ,పండరి ,దేవయ్య సంతోష్ జాఫర్ అంజయ్య వినోద్ ఆంజనేయులు ,రవికుమార్ ,జాఫర్ ఆయాగ్రామల ఉప సర్పంచ్లు వార్డు మెంబర్లు కార్యకర్తలు పాల్గొన్నారు

## తెలంగాణ బార్ కౌన్సిల్ సభ్యుడిగా ఆకుల మహేష్ కుమార్ విజయం



నేటి శుభోదయ వికారాబాద్ 15మార్చి : వికారాబాద్ పట్టణానికి చెందిన న్యాయవాది ఆకుల మహేష్ కుమార్ తెలంగాణ బార్ కౌన్సిల్ ఎన్నికల్లో ఘన విజయం సాధించారు. ప్రస్తుతం ఆయన హైదరాబాద్లో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేస్తూ న్యాయవాదుల మధ్య మంచి పేరు సంపాదించారు. మొత్తం 203 మంది అభ్యర్థులు పోటీ చేసిన ఈ ఎన్నికల్లో మహేష్ కుమార్ మూడో స్థానంలో నిలిచి సభ్యుడిగా ఎన్నికయ్యారు.సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ, తోటి న్యాయవాదులు ఎలాంటి సమస్యల్లో చిక్కుకున్నా వారికి సోదరుడిలా అండగా నిలుస్తూ, అవసరమైనప్పుడు ఆర్థిక సహాయం కూడా అందిస్తూ సహృదయుడిగా గుర్తింపు పొందారు. ఈ సేవాభావం మరియు న్యాయవాదుల మధ్య ఉన్న విశ్వాసం కారణంగా ఆయనకు మెజార్టీ మద్దతు లభించింది. తెలంగాణ బార్ కౌన్సిల్ సభ్యుడిగా ఆయన పదవీకాలం ఐదు సంవత్సరాలు ఉంటుంది. ఈ సందర్భంగా న్యాయవాది మరియు జాతీయ మానవ హక్కులు మరియు సామాజిక న్యాయ కమిషన్ తెలంగాణ రాష్ట్ర లీగల్ సెల్ జనరల్ సెక్రటరీ రాజశేఖర్ ఆవుటి ఆకుల మహేష్ కుమార్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన ఈ పదవిలో కూడా న్యాయవాదుల హక్కులు, సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆకాంక్షించారు.

## పారిశుద్ధ్య కార్మికులకు పీపీఈ కిట్లు పంపిణీ.

**సర్పంచ్ మల్లెల సాయిచరణ్.**

**నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి సిరికొండ మండలం**



(నేటిశుభోదయ)మార్చి15. : రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన 99 రోజుల ప్రణాళికలో భాగంగా ఆదివారం సిరికొండ మండల కేంద్రంలో గ్రామసర్పంచ్ మల్లెల సాయిచరణ్, పంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించి గ్రామ పారిశుద్ధ్య కార్మికులను సన్మానించి పిపిఈ(నిత్యవసర వస్తువులు) కిట్లను పంపిణీ చేయడం జరిగింది. మరియు వారి ఆరోగ్య క్షేమం కోసం హెల్త్ క్యాంపు ఏర్పాటు చేసి వారికి అన్ని రకాల టెస్టులు చేయించి వారి బాగోగులు తెలుసుకోనీ ఆరోగ్యం బాగ చూసుకోవలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గ్యమశోభన్, పంచాయతీ కార్యదర్శి వినీల్, కారోబర్ ప్రవీణ్, వార్డ్ సభ్యులు నర్సయ్య, కొలిపాక అశ్వినిసుమన్, బోల్గం హారిక శివకుమార్, బోడ లతనర్సింగ్ రావు, కనగందుల మురళి, కానాపురం సునీతరవీందర్, చిట్యాల రంజిత్, అల్లిపురం శంకర్, బాదావత్ తిరుపతి, పారిశుద్ధ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ నెలాఖరు నాటికి గోద్రెజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ పనులు పూర్తి :
## తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు

లాభదాయక పంటల వైపు రైతులు దృష్టి సారించాలి

ఫ్యాక్టరీ సమీపంలో సీడ్ గార్డెనింగ్ ఏర్పాటుకు చర్యలు

కొణిజర్ల మండలం అంజనాపురంలో ఏర్పాటు చేస్తున్న గోద్రెజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ పనుల పురోగతిని పరిశీలించిన మంత్రి తుమ్మల



ఖమ్మం, కొణిజర్ల, నేటి శుభోదయ : ఏప్రిల్ నెలాఖరు నాటికి గోద్రెజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ పనులు పూర్తి చేసి రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదివారం కొణిజెర్ల మండలంలో పర్యటించి అంజనాపురంలో ఏర్పాటు చేస్తున్న గోద్రెజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ పనుల పురోగతిని, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ స్వర్గీయ ఎన్టీఆర్ హయాంలో ఉమ్మడి రాష్ట్రంలో ఆయిల్ పామ్ మొక్కలు తీసుకొచ్చి మొదటిసారిగా నాటడం జరిగిందని అన్నారు. అప్పటివరకు మనకు ఈ పంట లేదని, రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు కూడా ఆయిల్ పామ్ పంట విస్తరణ కోసం అనుమతులు తాను సాధించినట్లు మంత్రి అన్నారు. ప్రతి ఎకరానికి 51 వేల రూపాయలు సబ్సిడీ ప్రభుత్వం రైతులకు అందిస్తుందని అన్నారు. పంటల మార్పిడి చేసుకోలేకపోతే రైతులు ఇబ్బందులు పడతారని, ధాన్యం కొనుగోలును కేంద్ర ప్రభుత్వం క్రమంగా తగ్గిస్తున్నదని తెలిపారు. పంజాబ్ రాష్ట్రంలో వరి పంట వేయకపోతే డబ్బులు ఇస్తున్నారని అన్నారు. యూరియా అధిక వాడకం వల్ల పంజాబ్ లో క్యాన్సర్ ఎక్కువ అయిందని, ప్రస్తుతం మన దగ్గర కూడా యూరియా ఎక్కువగా వాడుతున్నామని దీనివల్ల నష్టాలు వస్తాయని అన్నారు. పంటల మార్పిడి విధానం రైతులు తప్పని సరిగా అనుసరించాలని లేని పక్షంలో చాలా నష్టాలు వస్తాయని మంత్రి అప్రమత్తం చేశారు.




మల్టీ నేషనల్ కంపెనీ గోద్రెజ్ వ్యవసాయ ఉత్పత్తులపై దృష్టి సారించిందని, ఏపీలో గతంలోనే ఫ్యాక్టరీలు ఏర్పాటు చేశారని ప్రస్తుతం ఖమ్మంలో ఫ్యాక్టరీ నిర్మాణ పనులు జరుగుతున్నాయని అన్నారు. ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ తో పాటు ఇక్కడ రీసెర్చ్ డెవలప్మెంట్ సెంటర్ కూడా ఏర్పాటు చేస్తున్నామని, రైతులకు ఎటువంటి సందేహాలు ఉన్న నివృత్తి చేసుకోవచ్చని మంత్రి తెలిపారు. ఈ నెల 22న సిద్దిపేట జిల్లాలో సీఎం రేవంత్ చేతుల మీదుగా జరిగే నూతనంగా నిర్మించిన నర్మెట్ట ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవానికి రైతులందరూ వెళ్లాలని, అక్కడ 3 రోజుల పాటు వ్యవసాయ ప్రదర్శన ఉంటుందని అన్నారు. సీడ్ గార్డెనింగ్ ఏర్పాటుకు కంపెనీలకు ప్రభుత్వం నుంచి సంపూర్ణంగా సహకారం అందిస్తామని అన్నారు. సీడ్ గార్డెనింగ్ కోసం రైతుల దగ్గర్నుంచి భూమి తీసుకునే సమయంలో వారు సంతోషంగా ఉండేలా పరిహారం అందించాలని మంత్రి ఆదేశించారు. సీడ్ గార్డెనింగ్ ఏర్పాటు చేయడం ద్వారా దేశ రైతాంగానికి ఉపయోగపడుతుందని, దీనికి ప్రతి ఒక్కరూ సహకరించాలని మంత్రి కోరారు. అకాల వర్షాలు, కరువు కాటకాలకు తట్టుకొని నిలబడే పంట ఆయిల్ పామ్ అని అన్నారు. మిర్చి, మొక్క జొన్న, చివరికి వరిలో కూడా అంతర్ పంట కింద సాగు చేసి మొదటి 3 సంవత్సరాలు ఆదాయం సమకూర్చుకోవచ్చని తెలిపారు. ధాన్యం పంట సాగు వైపు కాకుండా వక్క, జాజి, ఆయిల్ పామ్ వంటి లాభదాయక పంటల వైపు రైతులు దృష్టికి సారించాలని అన్నారు. కష్టాలు లేకుండా తక్కువ ఖర్చుతో మంచి ఆదాయం వచ్చే పంట ప్రస్తుత పరిస్థితుల్లో ఆయిల్ పామ్ మాత్రమేనని అన్నారు. సీడ్ గార్డెనింగ్ కు సంబంధించి ఫ్యాక్టరీ సమీపంలో ఏర్పాటు చేసేందుకు అనువైన స్థలం రైతులను ఒప్పించి నెలాఖరు నాటికి సేకరణ చేయాలని అన్నారు. ఫ్యాక్టరీ వద్ద రోడ్లు, సబ్ స్టేషన్ సకాలంలో అందేలా చూడాలని అన్నారు. వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ గోద్రెజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ రావడం ద్వారా రైతులకు చాలా ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. గోద్రెజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీనీ త్వరగా పూర్తి చేసుకొని ప్రారంభించు కునే విధంగా అవసరమైన అన్ని రకాల సహాయ, సహకారాలు అందిస్తామని అన్నారు. ఆయిల్ పామ్ సాగు జిల్లాలో క్రమంగా పెరుగుతుందని, ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ద్వారా స్థానిక రైతాంగానికి మేలు జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత రావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, జిల్లా ఉద్యానవన అధికారి మధుసూదన్, ప్రాజెక్ట్ డిజిఎం, సర్పంచ్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ఎంపీ నామ జన్మదిన వేడుకలు

--- ప్రజా సేవలో ముందుండే నాయకుడు నామ : ఎమ్మెల్సీ తాత మధు

--- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఘనంగా మాజీ ఎంపీ నామ జన్మదిన వేడుకలు

ఖమ్మం, నేటి శుభోదయ : బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు జన్మదిన వేడుకలను ఆదివారం ఖమ్మం జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం తెలంగాణ భవన్‌లో ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్సీ, జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాత మధుసూదన్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా తాత మధుసూదన్ కేక్ కట్ చేసి నామకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం తాత మధు మాట్లాడుతూ నామ నాగేశ్వరరావుకు జిల్లా పార్టీ తరపున హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. గత మూడు దశాబ్దాలుగా ప్రజా సేవలో నామ చేసిన కృషిని కొనియాడారు. ప్రజా జీవితంలో మరింత సేవ చేస్తూ, రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ దిశానిర్దేశం, కేటీఆర్ నాయకత్వంలో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని






ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నామ జన్మదిన వేడుకలు శనివారం అర్ధరాత్రి నుంచే ప్రారంభమయ్యాయి. జిల్లా వ్యాప్తంగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు రాత్రి 12 గంటలు దాటగానే కేక్ కటింగ్ కార్యక్రమాలు నిర్వహిస్తూ నామకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పలు ప్రాంతాల్లో యువకులు భారీ కేక్‌లను కట్ చేసి ఆనందోత్సాహాల మధ్య వేడుకలు జరిపారు. అలాగే ఆదివారం ఉదయం నుంచే పలు దేవాలయాల్లో నామ గోత్ర నామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని భక్తులు ప్రార్థించారు. అనంతరం నామ క్యాంప్ కార్యాలయ ఇంచార్జి కనకమేడల సత్యనారాయణ, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఉప్పల వెంకటరమణ, పగడాల నరేందర్, మాజీ సర్పంచ్ మెంటెం రామారావు ఆధ్వర్యంలో ఖమ్మం జీవన్ సంధ్య వృద్ధాశ్రమంలో కేక్ కట్ చేసి అన్నదానం నిర్వహించారు. ఉమ్మడి జిల్లాలోని ఖమ్మం, సత్తుపల్లి, పాలేరు, వైరా, మధిర, కొత్తగూడెం, అశ్వారావుపేట తదితర నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ నాయకులు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. పట్టణాలు, మండలాలు, గ్రామాల్లో కేక్ కటింగ్ కార్యక్రమాలతో పాటు సేవా కార్యక్రమాలు చేపట్టారు. అనాధాశ్రమాలు, వృద్ధాశ్రమాల్లో పండ్లు, ఆహార పదార్థాలు పంపిణీ చేశారు. అనాథ పిల్లలతో కలిసి కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. పేదలకు భోజనం అందించేందుకు పలు ప్రాంతాల్లో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. వైరా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నామ పుట్టిన రోజు సందర్భంగా ఇఫ్తార్ విందు కూడా ఏర్పాటు చేశారు. నామ నాగేశ్వరరావు రాజకీయాల్లోకి రాకముందు నుంచే ప్రజా సేవలో ముందుండే వ్యక్తి అని అభిమానులు తెలిపారు. జిల్లా అభివృద్ధి కోసం ఆయన చేసిన కృషిని ఈ సందర్భంగా పలువురు నాయకులు స్మరించుకున్నారు. రాజకీయంగా మాత్రమే కాకుండా సామాజిక సేవలో కూడా నామ ముందుండి పనిచేస్తున్నారని పేర్కొన్నారు. పేదల సంక్షేమం కోసం ఎన్నో కార్యక్రమాలు చేపట్టిన నాయకుడిగా నామ నాగేశ్వరరావు పేరు నిలిచిపోయిందని అభిమానులు అన్నారు. నామ నాగేశ్వరరావు ఆయురారోగ్యాలతో మరింత కాలం ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షిస్తూ అభిమానులు, శ్రేయోభిలాషులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో బీఆర్ఎస్ ఖమ్మం నగర పార్టీ అధ్యక్షులు పగడాల నాగరాజు, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, భాషాబోయిన వీరన్న, కార్పొరేటర్ దండా జ్యోతి రెడ్డి, తోట రామారావు, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బెల్లం వేణు గోపాల్, భాషాబోయిన వీరన్న, కనగాల వెంకట్రావు, నాయకులు బోజెడ్ల రాంమోహన్, పెనుగొండ ఏడుకొండలు, తన్నీరు రవి, ముత్యాల వెంకటఅప్పారావు, కోటి అనంతరాములు, బంకా మల్లయ్య, మరికంటి రేణుబాబు, వాకదాని కోటేశ్వరరావు, మందడపు వెంకటేశ్వరరావు, కోడె బాబు, కనగాల వెంకటేశ్వర్లు, నామ వెంకన్న, కొత్తపల్లి నాగార్జున, కోటేష్, బలుసు మురళి కృష్ణ, మహమ్మద్ రఫీ, మహిళా నాయకురాలు చిత్తారు ఇందుమతి, ఎమ్మెల్సీ తాత మధు పీఏ సుమంత్, మాజీ ఎంపీ నామ వ్యక్తిగత కార్యదర్శి గోపాళం నాగరాజు, యువ నాయకులు పాల్వంచ రాజేష్, తాళ్లూరి హరీష్ బాబు, చీకటి రాంబాబు, రేగళ్ల కృష్ణ ప్రసాద్, పగడాల రవి, షారుఖ్, మునిగంటి భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

# మెట్ల దారిన, మొక్కుల దేవుని చెంతకు

--- శ్రీనివాసగిరిపై భక్తి పారవశ్యం, భక్తులతో కలిసి నడిచిన మంత్రి పొంగులేటి

--- అధికార ఆడంబరాలు పక్కన పెట్టి, సామాన్యుడిలా కాలినడకన గిరిశిఖరానికి

--- సతీమణి మాధురితో కలిసి స్వామివారికి పట్టువస్త్రాల సమర్పణ

--- వైభవంగా శ్రీనివాసుని కల్యాణం, గోవింద నామస్మరణతో మార్మోగిన పాల్వంచ

--- శ్రీనివాసగిరిని ప్రకృతి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తాం : మంత్రి పొంగులేటి హామీ





ఖమ్మం, పాల్వంచ, నేటి శుభోదయ :ఆధ్యాత్మిక క్షేత్రం శ్రీనివాసగిరి భక్తుల కోలాహలంతో నిండిపోయింది. కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వరస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం నిర్వహించిన తిరుకళ్యాణ మహోత్సవం కనులపండువగా జరిగింది. కొండపై వేద పండితుల మంత్రాలు, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి కల్యాణ వేడుక అత్యంత వైభవంగా సాగింది. ఈ పుణ్యకార్యంలో తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తన సతీమణి మాధురితో కలిసి పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.సామాన్య భక్తుడిలా ఈ వేడుకలో అందరినీ ఆకట్టుకున్న ప్రధానాంశం మంత్రి పొంగులేటి దంపతుల రాక సామాన్యుడిలా భక్తుల 1,600 మెట్లను కాలినడకన ఎక్కుతూ గిరిశిఖరానికి చేరుకున్నారు. దారి పొడవునా గోవింద నామస్మరణ చేస్తూ, తనను పలకరించిన భక్తులకు చిరునవ్వుతో సమాధానమిస్తూ ముందుకు సాగారు. దేవుని దగ్గర అందరూ సమానమే అని ఆయన చాటిచెప్పారు. లోక కల్యాణం కోసం 'సిరి' కల్యాణం ఆలయానికి చేరుకున్న మంత్రి దంపతులకు ఆలయ కమిటీ ఘనస్వాగతం పలికారు. స్వామివారికి మంత్రి దంపతులు పట్టువస్త్రాలు సమర్పించి, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం జరిగిన కళ్యాణ వేడుకను భక్తిశ్రద్ధలతో వీక్షించారు. పండితులు వారికి ఆశీర్వచనాలు, తీర్థప్రసాదాలు అందజేశారు. పర్యాటక ప్రాంతంగా శ్రీనివాసగిరి దర్శనం తర్వాత మంత్రి మాట్లాడుతూ "ప్రకృతి ఒడిలో ఉన్న శ్రీనివాసగిరిని దర్శించుకోవడం నా అదృష్టం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అటవీ శాఖ అధికారుల సహకారంతో ఈ క్షేత్రాన్ని గొప్ప 'ఎకో టూరిజం' (ప్రకృతి పర్యాటక) కేంద్రంగా తీర్చిదిద్దుతాం. భక్తులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తాం" అని చెప్పారు. రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆ స్వామిని వేడుకున్నట్లు తెలిపారు.

# శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎం పి వద్దిరాజు రవిచంద్ర





ఖమ్మం, పాల్వంచ, నేటి శుభోదయ : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ శ్రీనివాసగిరిలో కొలువైన శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయానికి భక్తులు వెళ్లేందుకు రోడ్డు లేనందున, ఇందుకోసం బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర పార్టీ ఎంపీల ప్రత్యేక నిధుల నుంచి కోటి 50 లక్షల రూపాయలు అందజేస్తామని హామీనిచ్చారు.ఈ ఆలయంలో ఆదివారం జరిగిన స్వామి వారి కళ్యాణ మహోత్సవానికి ఎంపీ రవిచంద్ర ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ ఈ గుడిని సందర్శించే భక్తుల సౌకర్యార్థం తనతో పాటు బీఆర్ఎస్ ఎంపీలు డాక్టర్ బండి పార్థసారథి రెడ్డి,దీవకొండ దామోదర్ రావుల ప్రత్యేక నిధుల నుంచి 50 లక్షల చొప్పున మొత్తం కోటిన్నర రూపాయలు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు.అవసరమయితే మరో 50 లక్షల రూపాయలు కూడా విడుదల చేయిస్తానని తెలిపారు.ఆలయ కమిటీ ప్రముఖులు, అర్చకులు ఎంపీ రవిచంద్ర,మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు,ఆయన కుమారుడు రాఘవ, బీఆర్ఎస్ నాయకులు దిండిగల రాజేందర్, కాపు సీతామహాలక్ష్మీ తదితరులకు సాదర స్వాగతం పలికారు. అర్చకులు వారికి పూలమాలలు వేసి శాలువాలు,కండువాలతో సత్కరించారు.వేద పండితులు వారికి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వచనాలు పలికారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు రాజు గౌడ్, రంగనాథ్,శాంతి నాయక్ తదితరులు ఉన్నారు.

## ఖమ్మం ఉమ్మడి జిల్లా మాజీ జేడ్పీ చైర్ పర్సన్ స్వర్గీయ విజయలక్ష్మీకి ఘన నివాళులు అర్పించిన ఎం పి వద్దిరాజు రవిచంద్ర



ఖమ్మం, నేటి శుభోదయ : ఉమ్మడి ఖమ్మం జిల్లా జేడ్పీ మాజీ చైర్ పర్సన్ గోనెల విజయలక్ష్మీ ఇటీవల మృతి చెందారు.ఈ సందర్భంగా ఆమె దశదిన కర్మకాండ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలం ముత్యాలంపాడులో ఆదివారం జరిగాయి.ఈ కార్యానికి బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, మున్నూరుకాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ, బీఆర్ఎస్ నాయకులు దిండిగల రాజేందర్,కాపు సీతామహాలక్ష్మీ తదితర ప్రముఖులు హాజరై స్వర్గీయ విజయలక్ష్మీ చిత్రపటానికి పూలుజల్లి ఘనంగా నివాళులర్పించి ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు.వారు దివంగత నాయకురాలు విజయలక్ష్మీ కూతురు ఆకుల కరుణ, అల్లుడు రవి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## మహిళల సేవలు సమాజాభివృద్ధికి పునాది : ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి






నేరెడ్ మెట్, మార్చి 15: మహిళలు కుటుంబంతో పాటు సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని మల్కాజిగిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఓల్డ్ మల్కాజిగిరిలోని కన్యకా పరమేశ్వరి దేవాలయంలో వైశ్య సంఘం మహిళ సభ్యులకు చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. మాజీ కార్పొరేటర్ నీరుగొండ జగదీశ్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పాల్గొని కేక్ కట్ చేసి మహిళా సోదరీమణులకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మహిళలను అభినందించిన ఎమ్మెల్యే, మహిళా సాధికారతకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైశ్య సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్, సెక్రటరీ సురేష్, అన్యూటెక్స్ శ్రీనివాస్, జూలూరి శ్రీనివాస్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మురుగేష్, చిన్న యాదవ్, సతీష్, ఉపేందర్, పిట్ల శ్రీనివాస్, నవీన్ పాల్గొన్నారు. మహిళా సంఘం అధ్యక్షురాలు గీతా రాణి, సెక్రటరీ ఉమా మహేశ్వరి, శారద, నిర్మల, సుజాత, స్రవంతి, కృష్ణవేణి తదితర మహిళలు భారీ సంఖ్యలో హాజరయ్యారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ నీరుగొండ మంజుల గౌడ్ కూడా పాల్గొన్నారు.

## సీపీఐ మండల కార్యదర్శి గుండె పిన్ని వెంకటేశ్వర్లు ను పరామర్శించిన సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ్యులు, కూనంనేని సాంబశివరావు, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె సాబీర్ పాషా



జూలూరుపాడు, నేటి శుభోదయ: ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన జూలూరుపాడు సీపీఐ మండల కార్యదర్శి గుండె పిన్ని వెంకటేశ్వర్లు ను ఆదివారం సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా పరామర్శించారు. ప్రజా ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొనే వెంకటేశ్వర్ల కు ప్రమాదం జరగటం పట్ల ధైర్యంగా ఉండాలని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు ఎల్లంకి మధు, గుడిమెట్ల సీతయ్య, కంచర్ల రాఘవేంద్రరావు, అనుమల అశోక్, చెరుకుమల రామకృష్ణ, షేక్ బుడెన్ పాషా, పతి పాటి మహేష్, ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్కే చాంద్ పాషా తదితరులు పరామర్శించారు.

## వైభవంగా శ్రీ వేంకటేశ్వరస్వామి తిరుకల్యాణ మహోత్సవం

నేరెడ్ మెట్,మార్చి 15: వినోభా నగర్‌లోని శ్రీ శ్రీదేవి భూదేవి సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో శ్రవణ నక్షత్రాన్ని పురస్కరించుకుని తిరుకల్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య సంప్రదాయబద్ధంగా నిర్వహించిన ఈ వేడుకలు భక్తి శ్రద్ధల మధ్య ఎంతో వైభవంగా సాగాయి. ఈ సందర్భంగా వేద పండితులు తిరుకల్యాణ మహోత్సవ విశిష్టతను భక్తులకు వివరించి, స్వామివారి కృపతో సకల శుభాలు కలుగుతాయని తెలిపారు. కార్యక్రమంలో పుర ప్రముఖులు, ఆలయ కమిటీ సభ్యులు, జీవితకాల సభ్యులు, దాతలు, భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు. అన్నప్రసాదం కోసం చల్లా కృష్ణమూర్తి -- ఇందిర దంపతులు ద్రవ్య సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో 400 మందికి పైగా భక్తులు పాల్గొని భక్తి పరవశంలో తిరుకల్యాణాన్ని తిలకించి శ్రీ వేంకటేశ్వరస్వామి అనుగ్రహాన్ని పొందారు. ఇదిలా ఉండగా, తెలుగు నూతన సంవత్సరమైన ఉగాది సందర్భంగా గురువారం సాయంత్రం ఆలయ ప్రాంగణంలో శ్రీ పరాభవ నామ సంవత్సర పంచాంగ ఆవిష్కరణతో పాటు పంచాంగ శ్రవణం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పంచాంగ శ్రవణం విని తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని కమిటీ సభ్యులు కోరారు. కార్యక్రమం మొత్తం భక్తి వాతావరణంలో జరిగి, ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక ఉత్సాహంతో కళకళలాడింది.

# శీర్షిక: ప్రజా ఐక్యత గీతం

పర్వత శిఖరములపై పలికిన
కవితా నాదమది
పృథ్వీ గర్భమంతట పరిమళించి
విరజిల్లె;
భాషల గోడలన్నియు భగ్నమగునని
బోధించి
భావాల సేతువై మానవ
హృదయములను కలిపె.

కులమత భేదముల కలుషిత
చీకటిలో
కరుణా కాంతిరేఖలై కవిత వెలుగె;
విభేద వలయముల విరిచి సమత్వ
మార్గమున
సామరస్య సుగంధమై సమాజమున
పరచె.

పేదవాని నిశ్వాసము, ధనవాని
గర్వగీతము
ఒకే రాగమై కలిసిన క్షణమున
సమానత్వ సత్యమై సమాజ
గర్భమందు
స్నేహ స్వరమై సర్వలోకమున
మార్మోగె.

సరిహద్దు రేఖలతో భూమిని చీల్చిన
చేతులకన్నా
స్నేహసూత్రమే శాశ్వతమని కాలమే
చెప్తుంది;

మనసుల నదులన్నియు ఒకే
సముద్రమై చేరగా
మానవత్వమే జగతికి
మహాసంగీతమవుతుంది.

కావున కవిత కేవలం పదాల
అలంకారముకాదు---
ప్రజల హృదయాలను కలిపే
పవిత్ర జ్యోతి అది;
ప్రపంచ కవితా స్వరమై మార్మోగిన
వేళ
ప్రజల ఐక్యత రాగమే భూమికి
శాశ్వత గీతమవుతుంది.

రచన: మంజుల పత్తిపాటి
యాదాద్రి భువనగిరి జిల్లా
తెలంగాణ రాష్ట్రం
చరవాణి 9347042218



## ఖమ్మం జిల్లా ఆమ్ ఆద్మీ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, కో కన్వీనర్ గా పసుమర్తి



ఖమ్మం, నేటి శుభోదయ : తెలంగాణా ఇన్ ఛార్జ్ ప్రియాంక కక్కర్ ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ స్పొక్ పర్సన్ సుప్రీం కోర్టు లాయర్ అదేశాలు ప్రకారం తెలంగాణా రాష్ట్ర ఆమ్ ఆద్మీ పార్టీ కమిటీ రాష్ట్ర కన్వీనర్ హేమ సుదర్శన్ జిల్లోజు,వర్కింగ్ ప్రెసిడెంట్ బుర్రా రాము గౌడ్, స్టేట్ జనరల్ సెక్రటరీ షేక్ అన్సారీ ఖమ్మం జిల్లా కమిటీ ని నియమించారు నేలకొండపల్లి కీ చెందిన పసుమర్తి శ్రీనివాస్ ను డిస్ట్రిక్ట్ కో కన్వీనర్ గా నియమించారు. పసుమర్తి శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర కమిటీ ధన్యవాదములు తెలుపుతూ జిల్లా ప్రజా సమస్య ల పై నిరంతరం పోరాడుతాను అని ఖమ్మం జిల్లా లో ముగ్గురు మంత్రులు జిల్లా అభివృద్ధి లో విఫలం అయ్యారు అని ప్రజలు ఇబ్బంది పడుతున్న పట్టించుకోవడం లేదు అని ప్రతి సమస్య పరిష్కారం అయ్యేవరకు పోరడుతాను అని, వెలుగు మట్ల బాధితుల కోసం కోర్టును ఆశ్రఇస్తాం అని,త్వరలో జిల్లా మొత్తం అన్నిమండలం లో కమిటీ ఏర్పాటు చేసి పార్టీ ని బలోపేతం చేస్తాను మీడియా కు తెలిపారు.

## కాకతీ మాజీ వీసి ప్రొఫెసర్ ఎన్.లింగమూర్తి మృతి విద్యారంగానికి తీరని లోటు

### నేదునూరి కనకయ్య తెలంగాణ ఎకనామిక్స్ ఫోరం అధ్యక్షుడు



కరీంనగర్, నేటి శుభోదయ ప్రముఖ ఆర్థికవేత్త, కాకతీయ విశ్వవిద్యాలయం మాజీ ఉపకులపతి ప్రొఫెసర్ లింగమూర్తి ఆకస్మిక మరణం ఆర్థిక శాస్త్రానికి, యూనివర్సిటీ విద్యారంగానికి తీరని లోటని తెలంగాణ ఎకనామిక్స్ ఫోరం అధ్యక్షులు నేదునూరి కనుకయ్య ఒక ప్రకటనలో తెలిపారు. కాకతీయ విశ్వవిద్యాలయ వీసీగా పనిచేసిన లింగమూర్తి అనారోగ్య కారణాలతో శనివారం వరంగల్ లో మృతి చెందారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సంతాప సభలో కనుకయ్య మాట్లాడుతూ కాకతీయ విశ్వవిద్యాలయంలో నూతన కోర్సులు ప్రవేశపెట్టి, యూనివర్సిటీ విద్యను గ్రామీణ పేద బడుగు బలహీన వర్గాల వారికి అందుబాటులోకి తేవడానికి ఆయన అమలు చేసిన సంస్కరణలు వెలకట్టలేని వన్నారు.ప్రవేశపెట్టిన విద్యావేత్త ప్రొఫెసర్ లింగమూర్తి మరణం ఉన్నత విద్యారంగానికి తీరని లోటని, వారి ఆశయాల సాధన కొరకు కృషి చేయడమే నిజమైన నివాళి అని నేదునూరి కనకయ్య ఆ ప్రకటనలో పేర్కొన్నారు. దూరవిద్య వ్యాప్తి కోసం కృషిచేసి గ్రామీణులకు సైతం విద్యను అందుబాటులోకి తెచ్చిన ప్రగతి శీల, ప్రజాస్వామ్య పాలనా వేత్తగా లింగమూర్తిని అభివర్ణించారు. సమావేశంలో ఎకనామిక్ ఫోరం సలహాదారులు డాక్టర్ కే మురళి మాట్లాడుతూ ప్రొఫెసర్ లింగమూర్తి మూర్తి లేబర్ ఎకనామిక్స్ లోపట్టున్న గొప్ప ఆర్థిక శాస్త్ర అధ్యాపకులుగా గుర్తింపు తెచ్చుకున్నారని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల శ్రామిక విధానాల రూపకల్పనలో ఆయన క్రియాశీల పాత్ర పోషించారని తెలిపారు. ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ సి హెచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ మాజీ విసి లింగమూర్తి యూనివర్సిటీ విద్యా అభివృద్ధికి చేసిన సేవలను కొనియాడుతూ సంతాప తీర్మానం ప్రవేశపెట్టారు. విద్యా రంగానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని, యువ ఆర్థికవేతలకు స్ఫూర్తిగా నిలుస్తాయన్నారు. ఈ సమావేశంలో డాక్టర్ మనోహరచారి, డాక్టర్ టివి స్వామి, పరుశరాంరెడ్డి, వీరాస్వామి, బైరీ సుధాకర్, తిరుమల్ తదితరులు పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు.

## శ్రీధర్ మరణానికి రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలి



ఖమ్మం, నేటి శుభోదయ :సోషల్ వెల్ఫేర్ గురుకుల కళాశాల, ఖమ్మంలో ఇంగ్లీష్ జెఎల్ గా 2024 నవంబర్ 30 న రిటైర్ అయిన శ్రీధర్ ఊపిరితిత్తుల సంబంధిత వ్యాధితో కిమ్స్ హాస్పిటల్ లో దాదాపు 1.2 కోట్లు ఖర్చుపెట్టి లంగ్స్ ట్రాన్స్లేషన్ చేయించుకున్నారు. బిల్లు చెల్లింపు కోసం గత డిసెంబర్ నుండి పలుమార్లు వ్యక్తిగతంగా, టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ పక్షాన ప్రభుత్వానికి, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శికి విన్నవించినా అతనికి రావలసిన బెనిఫిట్స్ విడుదల చేయలేదు. అనారోగ్యంతోపాటు, అప్పుల బాధతో మానసిక వేదనకు గురైన శ్రీధర్ మరణించారు. ఈ మరణానికి రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని టిఎస్ యుటిఎఫ్ డిమాండ్ చేస్తోంది. టిఎస్ యుటిఎఫ్ జిల్లా కమిటీ పక్షాన శ్రీధర్ కి అశ్రు నివాళులు, వారి భార్య వీరకుమారి కి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## ఎత్తైన ప్రాంతాలకు నీటి సరఫరా కోసం బూస్టర్ పరిశీలించిన ఎమ్మెల్యే.....



నేరెడ్ మెట్,మార్చి 15: మల్కాజిగిరి నియోజకవర్గం మౌలాలి డివిజన్‌లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు . హనుమాన్ నగర్ జెడ్‌టీసీ గ్రౌండ్ సమీపంలో దాదాపు రూ.32 లక్షల వ్యయంతో చేపట్టనున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, హనుమాన్ నగర్ పరిసర ప్రాంతాల్లో గత కొంతకాలంగా డ్రైనేజీ సమస్య తీవ్రంగా ఉన్నదని, ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని శాశ్వత పరిష్కారం కోసం చర్యలు తీసుకున్నామని తెలిపారు. డ్రైనేజీ మార్గం రైల్వే స్థలం గుండా వెళ్లాల్సి ఉండటంతో రైల్వే అధికారులతో ప్రత్యేకంగా చర్చలు జరిపి అనుమతులు పొందిన తర్వాత ఈ పనులకు శ్రీకారం చుట్టినట్లు వెల్లడించారు. పనులు పూర్తయిన అనంతరం ఈ ప్రాంత ప్రజలకు డ్రైనేజీ సమస్య నుంచి గణనీయమైన ఉపశమనం లభిస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అదేవిధంగా మౌలాలి పరిధిలోని కేసీఆర్ బస్తీ, పీఎన్ఆర్ కాలనీ, నాన్న హిల్స్ వంటి ఎత్తైన ప్రాంతాల్లో మంచినీటి సరఫరా సక్రమంగా అందడం లేదని స్థానికులు పలుమార్లు దృష్టికి తీసుకువచ్చారని చెప్పారు. దీనికి పరిష్కారంగా జలమండలి ద్వారా బూస్టర్ ఏర్పాటు చేసి, ఎత్తైన ప్రాంతాలకు కూడా సమృద్ధిగా నీరు చేరే విధంగా చర్యలు తీసుకున్నామని తెలిపారు. అనంతరం జలమండలి అధికారులతో కలిసి బూస్టర్ ఏర్పాటును ఎమ్మెల్యే పరిశీలించి, నీటి సరఫరా వ్యవస్థపై వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జలమండలి జనరల్ మేనేజర్ సునీల్ కుమార్, డీజీఎం విద్యాసాగర్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు అమీరుద్దీన్, మురుగేష్, ఇబ్రహీం, ఉస్మాన్, నవాబ్, సంతోష్ గుప్తా, ఆదినారాయణ, గణేష్, మారుతి ప్రసాద్, ఉషాశ్రీ, రాణి, పర్వీన్ తదితరులు, స్థానిక ప్రజలు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలి

### పార్లమెంటులో మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదించాలి

### చలో అసెంబ్లీ పోరాటాన్ని జయప్రదం చేయండి :

### టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చావా దుర్గాభవాని డిమాండ్





ఖమ్మం, నేటి శుభోదయ : రాష్ట్రంలో విద్యారంగం, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని, పార్లమెంటులో మహిళ రిజర్వేషన్ బిల్లును వెంటనే ఆమోదించాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చావా దుర్గాభవాని డిమాండ్ చేశారు. స్థానిక యుటిఎఫ్ భవన్ నందు జిల్లా అధ్యక్షులు షేక్ రంజాన్ అధ్యక్షతన ఆదివారం జరిగిన జిల్లా కమిటీ సమావేశం మరియు మహిళా సదస్సులో చావా దుర్గాభవాని ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యాకమీషన్ రిపోర్ట్ లోని అంశాలపై చర్చించేందుకు ఉపాధ్యాయ సంఘాలతో వెంటనే సమావేశం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. విద్యా కమిషన్ నివేదికలో అనేక అసంబద్ధమైన సిఫార్సులు ఉన్నాయని తెలియజేశారు. మహిళలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై ఉపాధ్యాయ వర్గం పోరాడాలని పిలుపునిచ్చారు. అనేక సంవత్సరాల నుండి అమలుకు నోచుకోని మహిళా రిజర్వేషన్ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టి వెంటనే ఆమోదించాలని కోరారు. మహిళలు నేడు అనేక వివక్షలకు గురవు తున్నారని వాటిని అరికట్టవలసిన బాధ్యత మనందరి మీద ఉందని ఆమె అన్నారు. జిఓ 25ను సవరించాలని, వేసవి సెలవుల ప్రారంభంలోనే ఉపాధ్యాయులకు పదోన్నతులు,బదిలీలు పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పిఆర్సీ నివేదిక తెప్పించి జులై 2023 నుండి అమలు చేయాలని, పెండింగ్ డిఎ లను విడుదల చేయాలని, పెండింగ్ బిల్లులు చెల్లించాలని , రిటైరైన ఉద్యోగుల, ఉపాధ్యాయుల బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల మేనిఫెస్టోలోని అంశాలను అమలు చేయాలని కోరారు. జిల్లా అధికారులు ఉపాధ్యాయులపై వేధింపులు మానుకొని సానుకూలమైన సమీక్షలు నిర్వహించి జిల్లా విద్యారంగాన్ని ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. ఛలో అసెంబ్లీ పోరాటం విజయవంతం చేయండి కెజిబివి,యుఆర్ఎస్,సమగ్ర శిక్ష ఉద్యోగ, ఉపాధ్యాయుల అపరిష్కృత సమస్యలను పరిష్కరించాలని, శ్రమకు తగ్గ వేతనం మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే నిరసన ప్రదర్శనను, ఈనెల 20వ తేదీన జరిగే చలో అసెంబ్లీ పోరాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు జి.వి.నాగమల్లేశ్వరరావు, బి.రాశీదాస్,జిల్లా ఉపాధ్యక్షులు బుర్రి వెంకన్న, కోశాధికారి వల్లంకొండ రాంబాబు, జిల్లా కార్యదర్శులు డిఎస్ నాగేశ్వరరావు,పి.సురేష్, కె.నిర్మలాకుమారి, వి.వి.రామారావు,షేక్ ఉద్దండు షరీఫ్, జి.రామకృష్ణ, కట్టా పద్మ, డి.ఉమామహేశ్వరరెడ్డి, కె.విజయకుమార్, పి.ప్రశాంతి,యన్.సుధాకర్ రావు, వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## పదోన్నతి పొందిన అధ్యాపకులకు ఘన సన్మానం



మల్కాజిగిరి, మార్చి 15: తెలంగాణ ప్రభుత్వ కళాశాలల్లో పదోన్నతులు పొందిన అధ్యాపకులను గౌరవించడం విద్యా రంగ అభివృద్ధికి ప్రోత్సాహం కలిగిస్తుందని కళాశాల విద్యా శాఖ అధికారులు పేర్కొన్నారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల మల్కాజిగిరిలో తెలంగాణ గవర్నమెంట్ కాలేజ్ టీచర్స్ అసోసియేషన్ (టీజీసీటీఏ) ఆధ్వర్యంలో నిర్వహించిన సన్మాన సభలో ఇటీవల ప్రొఫెసర్లుగా, ప్రభుత్వ డిగ్రీ కళాశాలల ప్రిన్సిపల్స్‌గా పదోన్నతి పొందిన అధ్యాపకులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి మల్కాజిగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బండి రాజు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా కళాశాల విద్యా సహసంచాలకులు ప్రొఫెసర్ రాజేందర్ సింగ్, ప్రొఫెసర్ బాల భాస్కర్, ప్రొఫెసర్ రాజేంద్రప్రసాద్, మా జీ సహసంచాలకులు ప్రొఫెసర్ యాదగిరి, రిటైర్డ్ ప్రిన్సిపల్ శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సహసంచాలకులు ప్రొఫెసర్ బాల భాస్కర్, ప్రొఫెసర్ రాజేందర్ సింగ్ మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలల్లో అధ్యాపకులు నాణ్యమైన విద్యాబోధన అందిస్తూ పరిశోధనలను కొనసాగించాలని సూచించారు. దేశీయ, అంతర్జాతీయ జర్నల్స్‌లో పరిశోధన పత్రాలను ప్రచురిస్తూ విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరచాలని కోరారు. తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో ప్రభుత్వ కళాశాలల విద్యను బలోపేతం చేసి విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించేలా అధ్యాపకులు కృషి చేయాలని పేర్కొన్నారు. సంఘ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఈ.బ్రిజేష్, అధ్యక్షులు డాక్టర్ బి. శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ కళాశాల అధ్యాపకులకు సకాలంలో అకాడమిక్ ప్రమోషన్స్ (సీఏఎస్) మంజూరు చేసినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా ప్రిన్సిపల్ సెక్రటరీ యోగితా రానా, కళాశాల విద్య కమిషనర్ శ్రీదేవసేన సహకారాన్ని అభినందించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ సంఘం అధ్యక్షులు సంగి రమేష్, కార్యదర్శి కె. విజయ్ కుమార్ పాల్గొన్నారు. రాష్ట్ర నలుమూలల నుంచి సుమారు 200 మంది కళాశాల అధ్యాపకులు ఈ సభకు హాజరయ్యారు. స్థానిక కళాశాల టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది కూడా పాల్గొన్నారు. కార్యక్రమానికి డాక్టర్ జగన్ వ్యాఖ్యాతగా వ్యవహరించారు.

## సామినేని రాఘవులు సేవలు చిరస్మరణీయం



ఖమ్మం, నేటి శుభోదయ : వైద్య వృత్తిలో పట్టాను అందుకున్నాక కారేపల్లిలో ప్రజా వైద్యశాలను నెలకొల్పిన ప్రముఖ ప్రజా వైద్యులు, సింగరేణి , కామేపల్లి, ఇల్లందు , కొత్తగూడెం ప్రాంతం వాసులకు దశాబ్దాల కాలంగా పేద ప్రజలకు వైద్య సేవలు అందించిన కామేపల్లి మండలం ఊట్కూరు గ్రామ వాస్తవ్యులు డాక్టర్ సామినేని రాఘవులు ( 85 ) ఆదివారం తెల్లవారుజామున ఖమ్మంలో పరమపదించారు. ఉదయం ఖమ్మంలో పిఆర్పిఏ జిల్లా కన్వీనర్ యలమద్ది వెంకటేశ్వర్లు ( వై వి) డాక్టర్ రాఘవులు భౌతిక దేహాన్ని సందర్శించి నివాళులర్పిస్తూ రాఘవులు సేవలు పేద ప్రజల గుండెల్లో ఎప్పటికీ నిలిచిపోతాయని అన్నారు. పిఆర్ టి యు రాష్ట్ర, జిల్లా బాధ్యులు రాయల నరసింహారావు , గుడిపూడి శ్రీనివాస్ , లింగం సతీష్ , వేణుమాధవ్, జిటి రమేష్, సిరిపురపు రమణారావు, నివాళులర్పించారు. డాక్టర్ రాఘవులు అల్లుళ్ళు నల్లమోతు వెంకటేశ్వరావు (ఎన్ వి) , మలీదు రమేష్ ను ఓదార్చారు. ఈ కార్యక్రమానికి హాజరైన పలువురు రాఘవులు నిరాడంబరత, ధార్మిక సేవలను గుర్తు చేసుకుంటూ, పేద ప్రజలకు వారు అందించిన వైద్య సేవలను కొనియాడుతూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి, సంతాపం వ్యక్తం చేశారు.

## సేవాభావంతో ప్రజల మనసులు గెలుచుకున్న నాయకుడు -- మాజి సర్పంచ్ కంఠం కృష్ణారెడ్డికి ఘన జన్మదిన వేడుకలు



శామీర్ పేట మార్చి 15: గ్రామాభివృద్ధికి కృషి చేస్తూ ప్రజల మనసుల్లో ప్రత్యేక స్థానం సంపాదించిన అలియాబాద్ మాజీ సర్పంచ్ కంఠం కృష్ణారెడ్డి జన్మదినాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరై ఆయనను శాలువాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కంఠం కృష్ణారెడ్డి సర్పంచ్‌గా ఉన్న సమయంలో గ్రామాభివృద్ధికి పలు కార్యక్రమాలు చేపట్టి ప్రజల విశ్వాసాన్ని పొందారని కొనియాడారు. గ్రామ ప్రజల సమస్యల పరిష్కారంలో ఎప్పుడూ ముందుండే నాయకుడిగా ఆయన ప్రత్యేక గుర్తింపు పొందారని పేర్కొన్నారు. సమాజ సేవే లక్ష్యంగా ప్రజలతో మమేకమై పనిచేస్తూ యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారని అభినందించారు. కార్యక్రమంలో పలువురు కౌన్సిలర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కంఠం కృష్ణారెడ్డిని సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అభిమానులు కేక్ కట్ చేసి ఆనందోత్సాహాల మధ్య వేడుకలను నిర్వహించారు.ఈ కార్యక్రమం లో మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్, రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులు మహమ్మద్ ముజీబుద్దిన్, జిల్లా ఆర్టీఏ సభ్యులు భీమిడి జైపాల్ రెడ్డి, నియోజకవర్గ ఏ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జిడిపల్లి వేణుగోపాల్ రెడ్డి, అలియాబాద్ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు తుంకి రమేష్ తదితరులు హాజరయ్యారు.

## వికారాబాద్‌లో యోగ సెంటర్‌ఏర్పాటుకు సహకారంఅందిస్తాం



శ్రీనివాస్ ముదిరాజ్‌నేటి శుభోదయ వికారాబాద్ 15మార్చి : వికారాబాద్ పతంజలి యోగ బృందం సభ్యులు వికారాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ ముదిరాజ్ ను కార్యాలయంలో కలిసి ఆత్మీయంగా సన్మానించారు. ఈ సందర్భంగా వికారాబాద్ పట్టణంలో యోగ సెంటర్ ఏర్పాటు చేయడానికి సహకారం అందించాలని బృందం సభ్యులు కోరారు. దీనికి స్పందించిన శ్రీనివాస్ ముదిరాజ్, తెలంగాణ శాసనసభాపతి మరియు వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ సహకారంతో పాటు వికారాబాద్ మున్సిపల్ ఛైర్పర్సన్ గడ్డం అనన్య చొరవతో యోగ సెంటర్ ఏర్పాటుకు సహకరిస్తామని తెలిపారు. ప్రతి ఒక్కరూ యోగను తమ జీవితంలో భాగంగా చేసుకోవాలని, యోగ చేయడం ద్వారా మానసిక ప్రశాంతతతో పాటు శారీరక ఆరోగ్యం కూడా మెరుగుపడుతుందని ఆయన పేర్కొన్నారు.

## 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా 23వ డివిజన్‌లో మున్సిపల్ కమిషనర్ పర్యటన







ఖమ్మం, నేటి శుభోదయ ::: నగరపాలక సంస్థ పరిధిలో చేపట్టిన 99 రోజుల ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక అమలును క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు ఖమ్మం నగర పాలక సంస్థ మున్సిపల్ కమిషనర్ ఆగస్త్య ఆదివారం నగరంలోని పలు ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించారు. 23వ డివిజన్‌లో పర్యటనకు ముందుగా కమిషనర్ 23వ డివిజన్‌లో పర్యటించి, అక్కడ జరుగుతున్న పారిశుధ్య పనులను తనిఖీ చేశారు. రోడ్ల శుభ్రత, డ్రైనేజీల నిర్వహణపై సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం డివిజన్‌లోని పార్కును సందర్శించి, అక్కడ కొనసాగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. పనులన్నీ నాణ్యతతో, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో స్థానిక కార్పొరేటర్, అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్, ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు. మామిళ్లగూడెంలో పన్ను వసూళ్ల పరిశీలన చేశారు. అనంతరం మామిళ్లగూడెం ప్రాంతంలో కొనసాగుతున్న ఇంటి పన్ను వసూళ్ల ప్రక్రియను కమిషనర్ స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా రెవెన్యూ సిబ్బందితో సమీక్ష నిర్వహిస్తూ పన్ను వసూళ్లను మరింత వేగవంతం చేయాలని ఆదేశించారు. ప్రజలకు పన్ను చెల్లింపులు సులభతరం చేసేందుకు నగరంలోని ప్రధాన కూడళ్లలో అదనపు పన్ను వసూలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. నగర అభివృద్ధిలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని, సకాలంలో పన్నులు చెల్లించి కార్పొరేషన్ అభివృద్ధికి సహకరించాలని కమిషనర్ ఆగస్త్య ఈ సందర్భంగా కోరారు.

## పారిశుద్ధ్య కార్మికులను సన్మానించిన సర్పంచ్.

**హుస్సేన్ నగర్ గ్రామసర్పంచ్ జిల్ల మల్లేష్ యాదవ్.**

**నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి సిరికొండ మండలం**



(నేటిశుభోదయ)మార్చి15. : సిరికొండ మండలం హుస్సేన్ నగర్ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజపాలన ప్రగతి ప్రణళిక కార్యక్రమంలో భాగంగా ఆదివారం గ్రామంలో సర్పంచ్ జీల మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు శాలువలతో సన్మానించారు. అనంతరం కార్మికులకు ఆరోగ్య పరీక్షలు కూడ నిర్వహించారు. గ్రామ పరిశుభ్రత కోసం కృషి చేస్తున్న కార్మికుల సేవలను సర్పంచ్ జిల్లా మల్లేష్ అభినందించారు. వారి ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ సేవలు కొనసాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కారోబర్, వైద్య సిబ్బంది, గ్రామ ప్రజాప్రతినిధులు, స్థానికులు పాల్గొన్నారు.

## శామీర్ పేట లో రంజాన్ తోఫా కిట్ల పంపిణీ....



శామీర్‌పేట, మార్చి 15: రంజాన్ పవిత్ర మాసాన్ని పురస్కరించుకుని మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని శామీర్‌పేట్ ప్రాంతంలో ముస్లిం సోదర సోదరీమణులకు ప్రభుత్వం అందజేస్తున్న "రంజాన్ తోఫా" దుస్తుల కిట్ల పంపిణీ కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక మసీదు వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నాయకులు ముస్లింలకు కిట్లను అందజేసి రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రంజాన్ నెల ముస్లింలకు అత్యంత పవిత్రమైనదని, ఉపవాస దీక్షలు, ప్రత్యేక ప్రార్థనలు, దానధర్మాలతో భక్తి శ్రద్ధల మధ్య పండుగను జరుపుకుంటారని పేర్కొన్నారు. ముస్లిం సోదరుల పట్ల ప్రత్యేక శ్రద్ధతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం రంజాన్ తోఫా కిట్లను అందజేస్తూ పండుగను ఆనందంగా జరుపుకునేలా సహకరిస్తోందని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులు మహమ్మద్ ముజీబుద్దిన్, జిల్లా ఆర్టీఏ సభ్యులు భీమిడి జైపాల్ రెడ్డి, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు మహమ్మద్ షఫీఉద్దీన్, మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు యాష్కీ శంకర్ గౌడ్, విలాసాగరం అశోక్, మాజీ సర్పంచ్ బత్తుల కిషోర్ యాదవ్, మాజీ ఎంపీటీసీ దప్పు సాయి బాబా, ఇందిరమ్మ కమిటీ సభ్యులు మేకల అంజనేయులు, సోగడి బాల్‌రాజు, నాయకులు వంగా నర్సింహా రెడ్డి, సాయి పేట్ శ్రీనివాస్ యాదవ్, మాజీ కో-ఆప్షన్ సభ్యులు చాంద్ పాషా, మాజీ వార్డు సభ్యులు ఇర్ఫాన్, అఫ్జల్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు. 15ఎస్ ఎమ్ పి టీ 2 తోఫా కిట్లు పంపిణి చేస్తున్న రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులు మహమ్మద్ ముజీబుద్ధిన్, జిల్లా ఆర్టీఏ సభ్యులు భీమిడి జైపాల్ రెడ్డి, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు మహమ్మద్ షఫీఉద్దీన్, మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు యాష్కీ శంకర్ గౌడ్ తదితరులు

## శిక్షణ ను సద్వినియోగం చేసుకొని జనగణన పకడ్బందీగా చేపట్టాలి : ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి




ఖమ్మం, నేటి శుభోదయ : శిక్షణ ను సద్వినియోగం చేసుకొని, జనగణన-2027 ను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్, జిల్లా ప్రధాన గణన అధికారి అనుదీప్ దురిశెట్టి అన్నారు. ఆదివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అధికారులకు చేపట్టిన 3 రోజుల శిక్షణా కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ జనగణన సమాచారం వివిధ పథకాల రూపకల్పన, నియోజకవర్గాల పునర్విభజన, ఓటరు నమోదు ప్రక్రియ లో ఎంతో కీలకమని అన్నారు. జనగణన ఎన్యుమరేషన్ బ్లాక్ ఎంపిక ప్రక్రియ చేయాలన్నారు. జనగణన లో తొలిసారిగా డిజిటల్ ఆధారంగా గణన ప్రక్రియ, పౌరులు వెబ్ ఆధారంగా తమ వివరాలను స్వయంగా నమోదు చేసుకొనే అవకాశాన్ని కల్పించాలని కలెక్టర్ తెలిపారు. మొదటి దశలో ఇండ్ల జాబితా ప్రక్రియ ను 11 మే, 2026 నుండి 9 జూన్, 2026 వరకు, రెండవ దశలో జనగణన ఫిబ్రవరి, 2027 నెలలో జరుగునని కలెక్టర్ అన్నారు. శిక్షణ లో ఛార్జ్ అధికారులైన తహశీల్దార్లు, అదనపు ఛార్జ్ అధికారులైన మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మునిసిపల్ పరిధిలోని మునిసిపల్ కమిషనర్లు, మేనేజర్లు హాజరుకాగా, డైరెక్టరేట్ జనగణన విభాగం సంయుక్త సంచాలకులు శ్రీకాంత్, మాస్టర్ ట్రైనర్ రవికుమార్ శిక్షణ ను ఇవ్వనున్నారు. శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా గణనాధికారి ఏ. శ్రీనివాస్ ఏ. శ్రీనివాస్ సమన్వయం చేస్తూ, జనగణన యొక్క ప్రాముఖ్యత, ఇందులో వివిధ అధికారుల పాత్రను వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, జిల్లా పంచాయతీ అధికారి రాంబాబు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలి

**దళిత జాతి అభ్యున్నతి అభివృద్ధి,కోసం పనిచేయాలి**

**సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఒంటేరు రమేష్**

వరంగల్ ప్రతినిధి : మార్చి 15 నేటి శుభోదయ : ప్రజల అభిమానాన్ని, నమ్మకాన్ని నిలబెట్టుకునేలా పనిచేయాలని పరకాల పట్టణంలోని ఎస్సీ ఎస్టీ కౌన్సిలర్లకు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఒంటేరు రమేష్ నిర్దేశం చేశారు.పురపాలక సంఘం పరకాలలోని వివిధ వార్డులలో ఇటీవల మున్సిపల్ ఎన్నికలలో నూతనంగా ఎన్నికైన ఎస్సీ ఎస్టీ కౌన్సిలర్లకు అంబేద్కర్ సంఘాలు,యువజన సంఘాల ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులైన కౌన్సిలర్లను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమాలలో భాగంగా శాలువాలు, పుష్పగుచ్ఛాలతో వారిని సత్కరించి, ప్రజలకు సేవ చేయాలని,పట్టణాల అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు.హనుమకొండ జిల్లా పరకాల పట్టణంలో 4వ వార్డు అంబేద్కర్ భవన్ లో అంబేద్కర్ అభివృద్ధి కమిటీ రాజిపేట వారి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఎస్సీ ఎస్టీ నూతన కౌన్సిలర్ల ఆత్మీయ సన్మాన సభ ఏర్పాటులో బొచ్చు రాజు స్వేరో అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఒంటేరు రమేష్ సర్కిల్ ఆఫ్ ఇన్స్పెక్టర్ పోలీస్, మరియు డాక్టర్ బి.ఆర్ అంబేద్కరిస్ట్ వాగ్దేయ కళాకారుడు రచయిత మచ్చ దేవేందర్ విచ్చేశారు.ఈ సన్మాన కార్యక్రమంలో నాలుగు 1వ వార్డు దుబాసి వెంకటస్వామి,2వ వార్డు బొచ్చు శ్యామల -బాబు రావు,4వ వార్డు ఏకు దివ్య విద్యాసాగర్ వైస్ చైర్మన్,10వ వార్డు పసుల లావణ్య-రమేష్,11వ వార్డు గుండెల్లి సదన్ కుమార్,13వ వార్డు బొచ్చు మాధవీలత-జాన్సన్,17వ సుభద్ర-సాల్మన్,19వ వార్డు కొయ్యడ శ్రీనివాస్,20వ




వార్డు పాలకుర్తి శ్రీనివాస్,21వ వార్డు సుదమళ్ళ రమేష్ లను రాజపేట అంబేద్కర్ కమిటీ తరపున సీఐ ఒంటేరు రమేష్ చేతుల మీదుగా నూతన కౌన్సిలర్లను శాలువాతో సన్మానించి ఫోటో ఫ్రేమ్ అందించారు ఘనంగా సత్కరించి ప్రత్యేక శుభాకాంక్షలు తెలుపుతూ ఆల్ ద బెస్ట్ తెలియజేశారు, సీఐ రమేష్ మాట్లాడుతూ..అసలైన అంబేద్కరిస్టులు నిరంతరం అంబేద్కర్ చెప్పిన 'బోధించు -- సమీకరించు -- పోరాడు' సిద్ధాంతాన్ని పాటించాలి. అంబేద్కరిస్టులు సహనం, ఓర్పు, నేర్పు, తెలివి కలిగి ఉండాలి. అందరితో కలవాలి, అందరినీ జ్ఞానవంతుల్ని చేయాలి. దేశాభివృద్ధి కోసం, దళిత జాతి అభ్యున్నతి కోసం ప్రగతిశీల వాదులంతా అంబేద్కరిజాన్ని ఆచరించాలని పిలుపునిచ్చారు.అంబేద్కర్ అనేక గ్రంథాలను అధ్యయనం చేసి ఈ దేశానికి కులం ద్వారా పెను ప్రమాదం ఉందని తెలుసుకున్నారు. 'కుల నిర్మూలన' పుస్తకం రాశారు. అధ్యయనం నుంచే ఆచరణ మొదలవ్వాలని సూచించారు. అంబేద్కర్ తన చిన్నతనం నుంచి ఎదుర్కొన్న కుల వివక్షను, దానికి మూలమైన హిందూ మత కట్టుబాట్ల సంకెళ్లను తెంపడానికి జీవితాంతం పోరాటం చేశారు. భారత సమాజాన్ని మార్చాలనే ఉద్దేశంతో నిరంతరం అధ్యయనం చేశారు. ఉన్నత విద్యాభ్యాసం చేస్తున్నప్పుడు రోజుకు ఒక్క టీ తాగి కడుపు నింపుకొని 18 గంటలు చదివారు.అంబేద్కర్ వాదులు కుల నిర్మూలనను తమ ప్రధాన లక్ష్యంగా భావిస్తారు. బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన 'కుల నిర్మూలన' పుస్తకం ఆధారంగా, హిందూ మత కట్టుబాట్లు, వర్ణవ్యవస్థను పూర్తిగా రద్దు చేసి, కుల రహిత, సమానత్వ సమాజాన్ని స్థాపించాలని వారు పోరాడుతున్నారు. విద్య, ఆత్మగౌరవం, కులాంతర వివాహాలు, మరియు బౌద్ధమత స్వీకరణ ద్వారా ఈ లక్ష్యాన్ని సాధించవచ్చని వారు నమ్ములని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు మరియు కమిటీ సభ్యులు గడ్డం రమేష్,ఏకు కేశవులు, ఏకు సారయ్య,గొవింద కుమార స్వామి(డిలర్),పెండెల శ్రీనివాస్ నేటి శుభోదయ జిల్లా స్టాఫ్ రిపోర్టర్,ఒంటేరు మహేందర్,దాట్ల మహేష్, మేకల అశోక్ తిక్క దినేష్, కోడెపాక సచిన్ అంబేద్కర్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

## నిరుపేదలకు ఉచిత వస్త్రాలు పంపిణి



మధిర, నేటి శుభోదయ :స్థానిక అజాద్ రోడ్ లో ప్రముఖ సంఘ సేవకులు లంకా కొండయ్య నిర్వహిస్తున్న మహాత్మాగాంధీ ఉచిత పాత బట్టల కేంద్రం ద్వారా వివిధ ప్రాంతాల పేద ప్రజలకు, వికలాంగులకు మధిర పట్టణం చుట్టూ ప్రక్కల ప్రాంతాల దయార్ద హృదయ దాతలు ద్వారా సేకరించిన వస్త్రాలను ఏ కుటుంబం పేదరికంలో వుంది తెలుసుకొని కొండయ్య వారి గృహానికి వెళ్లి ఉచితంగా ఇచ్చి రావటం కొండయ్య గృహం వద్దకు వచ్చిన వివిధ వర్గాల ప్రజలుకు వారికి నచ్చిన వస్త్రాలు ఉచితంగా ప్రతి ఆదివారం పంచి పెట్టటం ఆనవాయితీ గా పెట్టుకొని కొనసాగించారు. ఈ కార్యక్రమంనకు కొండయ్య చేస్తున్న కృషిని గుర్తించి నీ సేవా,మా సహాయం అంటూ కొంతమంది దాతలు వారే కొండయ్య గృహానికి వెళ్లి స్వచందంగా వస్త్రాలు వారి ఇంటిలో అదనపు దుస్తులు కొండయ్య గృహనికి పంపిస్తున్నారు. కొంతమంది దాతలు కొండయ్యకు ఫోన్ చేసి వారి గృహంలో పాత వస్తువులు బట్టలు, వంట పాత్రలు దానం చేయటం అభినందనీయం. ఇలా ప్రతి ఒక్కరు ఎదుటి మనిషికి తమ వంతుగా సహాయపడటం మానవ ధర్మంగా భావించి ఇలాంటి సమాజహిత కార్యక్రమంలో పాల్గొని ఆ భగవంతునీ కృపా కు పాత్రులు అవ్వాలి అని కొండయ్య సమాజ ప్రజలకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో లంకా సేవా ఫౌండేషన్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## నేరేడ్ మెట్ లో స్కోఫిక్ స్ట్రీట్ స్టోర్ -2 దుకాణం ప్రారంభించిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి...



నేరెడ్ మెట్ , మార్చి 15: నేరేడ్మెట్ డివిజన్‌లోని ఆర్కే పురం ప్రధాన రహదారి సమీపంలో ఏర్పాటు చేసిన పురుషుల వస్త్రాల దుకాణాన్ని మల్కాజిగిరి నియోజకవర్గ శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్థానిక యువత వ్యాపార రంగంలో ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. ఇలాంటి ఆధునిక వ్యాపార సంస్థలు ఏర్పడడం ద్వారా ప్రాంతీయ యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, ప్రాంత అభివృద్ధికి కూడా దోహదపడుతుందని పేర్కొన్నారు. వ్యాపారాన్ని నిజాయితీగా కొనసాగిస్తూ వినియోగదారుల విశ్వాసాన్ని సంపాదించాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో దుకాణ నిర్వాహకులు మణికంఠ, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. అలాగే బీఆర్ఎస్ నాయకులు జీకే హనుమంతరావు, ఏకే మురుగేష్, అమీనుద్దీన్, మధుసూదన్ రెడ్డి, శంకర్రావు, సాయి గౌడ్, నవీన్ రాజ్, అవినాష్, సంపత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఒడిశా రాష్ట్రంలో 11 మంది మావోయిస్టుల లొంగుబాటు





ఖమ్మం, నేటి శుభోదయ : ( మాధవ రావు యెగినాటి, నేటి శుభోదయ , తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల కో ఆర్డినేటర్) ఒడిశా రాష్ట్రంలోని కలహండిలోజిల్లా కేంద్రం లో 11 మంది మావోయిస్టులు ఆదివారం పోలీసు ఉన్నతాధికారులైన డిఐజి యోగేశ్వర్ బహదూర్ ఖురానియా, ఎస్పీ బ్రజేష్ కుమార్ రాయ్, ఇతర పోలీసు అధికారుల ఎదుట లొంగిపోయారు. లొంగిపోయిన వారిలో 1 డీవీసీమ్ , 4 ఏసీమ్ లు వున్నారు . లొంగిపోయిన మావోయిస్టుల వద్ద ఉన్న 1 ఎ కే 47, 4 ఎస్ ఎల్ ఆర్ , 1 ఇన్సాస్ , 1 12 బోర్, 2 సింగిల్ షాట్ ఆయుధాలతో లొంగిపోయారు. లొంగిపోయిన మావోయిస్టులలో చాలామంది ఛత్తీస్గఢ్ రాష్ట్రం బస్తర్‌లోని వివిధ జిల్లాల నివాసితులు ఉన్నారు. లొంగిపోయిన మావోయిస్టులపై రూ. 1 కోటి 34 లక్షల రివార్డును కూడా ప్రకటించారు.

## జన్మదిన శుభాకాంక్షలు ఎమ్మెల్యే శంకరన్నకు

**ప్రజల ప్రియతమైన నాయకుడు వీర్లపల్లి శంకర్ అన్న కు ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు**

**గూడూరు గ్రామ సర్పంచ్ ఉప్పల దయానద్ గుప్తా గారి ఆధ్వర్యంలో**




షాద్ నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి మార్చి 15 : షాద్ నగర్ నియోజకవర్గ ప్రజల హృదయాలలో ప్రత్యేక స్థానం సంపాదించుకున్న ప్రజలకు ప్రియతమైన నాయకుడు అభివృద్ధి పరుడు అయిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్న గారికి ఘనంగా జన్మదిన వేడుకలు నియోజకవర్గం అంతట నిర్వహించబడ్డాయి ఈ సందర్భంగా ఆయన నివాసంలో పండగ వాతావరణం నెలకొంది అభిమానులు కార్యకర్తలు నాయకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి తమ అభిమాన నాయకుడికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపినారు ఈ సందర్భంగా కొత్తూరు మండలంలోని గూడూరు గ్రామపంచాయతీ సర్పంచ్ ఉప్పల దయానంద్ గుప్తా గూడూరు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కల్వకుల్ సిద్దు గౌడ్ గూడూరు మాజీ ఎంపిటిసి మోడీ దర్శన్ కాసారం రాజు మొగులపల్లి రాజిరెడ్డి నా డి మహిముద్ డి మల్లేష్ ఎం సంపత్ మైలారం విశాల్ గూడూరు కార్యకర్తలు భారీగా తరలి వెళ్లి ఎమ్మెల్యే శంకర్ అన్నకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపినారు

## విద్యా కుసుమం రేణుక కు వీల్ చైర్ సౌకర్యం కల్పించాలి




ఖమ్మం, నేటి శుభోదయ : కూసుమంచి మండల కేంద్రంలో పదవ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యా కుసుమం రేణుక తన అంగవైకల్యం జయించినప్పటికీ , అధికారుల నిర్లక్ష్యం, అలసత్వం ముందు ఓడిపోయింది. జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాధికారి పదవ తరగతి పరీక్షలకు పకడ్బంది ఏర్పాట్లు చేసినప్పటికీ కూసుమంచి మండల కేంద్రంలో కొందరి అధికారుల పనితీరు, వైఫల్యాలు విస్మయం కలిగిస్తుంది. విద్యకుసుమం రేణుక తన తల్లి సహాయంతో అంగవైకల్యం ను మనోధైర్యం తో గుండె నిబ్బరంతో గెలిచినప్పటికీ ,అధికారుల నిర్లక్ష్యం,అలసత్వం ముందు ఓడిన బాగావిద్యా కుసుమం రేణుకకు వీల్ చైర్ సౌకర్యం కల్పించి, రెండో అంతస్తు లో పరీక్ష రాయుటకు పైకి తీసుకువెళ్ళుటకూ, దిగేవిధంగా సహాయకులను ఏర్పాటు చేయాలని కోరారు.

## మాజీ జడ్పీ ఛైర్మన్ గోనెల విజయలక్ష్మీకి నివాళులు





ఖమ్మం, నేటి శుభోదయ : ఖమ్మం జిల్లా పరిషత్ మాజీ చైర్మన్, కాంగ్రెస్ మహిళా జిల్లా నాయకురాలు, గోనెల విజయలక్ష్మీ దశదిన కర్మ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలం ముత్యాలగూడెం నందు జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రివర్యులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు సంబాని చంద్రశేఖర్, ఇల్లందు ఏం ఎల్ ఏ కోరం కనకయ్య, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు శెట్టి రంగారావు, పసుపులేటి దేవేందర్ , రంగిశెట్టి కోటేశ్వర రావు, పసుపులేటి నాసరయ్య,యాస రామారావు, చింతలపూడి వెంకన్న, చింతలపూడి శేఖర్, పసుపులేటి లక్ష్మీ, దాసరి బాలకృష్ణ తదితరులు పాల్గొని జిల్లా పరిషత్ లో తను నిస్వార్థం గా చేసిన సేవలను కొనియాడారు. అనంతరం కూతురు ఆకుల కరుణ, అల్లుడు రవి, వారి కుటుంబ సభ్యులను కలిసి ఓదార్చి సానుభూతి తెలియచేసారు.

## అట్టేపల్లి రామప్రభు ఆధ్వర్యంలో ఘనంగా మహిళాదినోత్సవ వేడుకలు..

**ఉచితఅంబులెన్స్ సేవలను ప్రారంభించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్..**





శేరిలింగంపల్లి నేటి శుభోదయ.: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మియాపూర్ డివిజన్ పరిధిలో అట్టేపల్లి లక్ష్మీనారాయణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ అట్టేపల్లి రామప్రభు, పురుషోత్తం ఆధ్వర్యంలో మహిళల కోసం విశేష కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. గత 15 రోజులుగా మియాపూర్ పరిధిలోని వివిధ కాలనీలలో మహిళల కోసం వినోదాత్మక గేమ్స్ , ప్రతిభా పోటీలు నిర్వహించి మహిళలలోని ప్రతిభను వెలికితీయడానికి ప్రత్యేక ప్రయత్నం చేశారు. ఈ పోటీలలో విజేతలకు మొత్తం 24 మొదటి బహుమతులు (ప్రతి ఒక్కరికీ రూ.5,000 విలువైన బహుమతి) మరియు 24 రెండవ బహుమతులు (ప్రతి ఒక్కరికీ రూ.3,000 విలువైన బహుమతి) అందజేశారు. అదనంగా పోటీల్లో పాల్గొన్న ప్రతి మహిళకు ప్రోత్సాహకంగా చీరలను పార్టిసిపేషన్ గిఫ్ట్‌లుగా 800 వందలు మందికి అందజేసారు. మహిళ మహారాణి మహిళ సంకల్పిస్తే ఏదైనా సాధ్యం అనే సందేశంతో నిర్వహించిన ఈ కార్యక్రమం మియాపూర్‌లోని ప్రగతి ఎంక్లేవ్ కమ్యూనిటీ హాల్ లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు అత్యంత వైభవంగా జరిగింది. కార్యక్రమంలో బహుమతి ప్రదానోత్సవం మరియు విందు కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఇదే సందర్భంగా మియాపూర్ ప్రాంత ప్రజల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని ఉచిత అంబులెన్స్ సేవలను ప్రారంభించారు. ఈ సేవను హైడ్రా కమిషనర్ రంగనాథ్ చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హైడ్రా కమిషనర్ రంగనాథ్, ప్రిన్సిపల్ కమిషనర్ ఇన్కమ్ ట్యాక్స్ కె మధుసూదన్,అర్జున అవార్డు గ్రహీత జీవంజీ దీప్తి, డాక్టర్ జె బి రావు మియాపూర్ లా అండ్ ఆర్డర్ ఎస్.ఐ వెంకటేష్, కిమ్స్ ఆసుపత్రి గైనకాలజిస్ట్ డాక్టర్ కావ్య ప్రియ,మియాపూర్ జడ్పీహెచ్ఎస్ ప్రిన్సిపాల్ వసుంధర, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు చంద్రిక ప్రసాద్ బోయిని మహేష్ యాదవ్, నిమ్మల రామకృష్ణ గౌడ్,మోహన్ ముదిరాజ్,ముప్వ సత్యనారాయణ, పురుషోత్తం యాదవ్, ఓం ప్రకాష్, కృష్ణ పటేల్,డిఎస్ ఆర్ కె ప్రసాద్, బాబ్జి, సుధీర్,వినయ్ ముదిరాజ్, శ్రీకాంత్ యాదవ్,తదితర ప్రముఖులు ఏ ఆర్ పి టీం సభ్యులు, అట్టేపల్లి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.దాదాపు 1300 మంది ఈ కార్యక్రమంలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. ఈ సందర్భంగా అట్టేపల్లి రామప్రభు మాట్లాడుతూ, మహిళలు సమాజ అభివృద్ధికి పునాది, మహిళ సాధికారతే దేశ అభివృద్ధికి మార్గం అని తెలిపారు. ఇంత భారీ స్థాయిలో మహిళలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం తనకు ఎంతో ఆనందంగా ఉందని పేర్కొంటూ, పాల్గొన్న ప్రతి మహిళకు ధన్యవాదాలు తెలియజేసి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

RNI TELTEL/2024/89620
నేటి శుభోదయ



# ప్రముఖ యువ డాక్టర్ అనుమానాస్పద మృతి



వరంగల్ ప్రతినిధి మార్చి 15 నేటి శుభోదయ : వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలో ప్రముఖ వైద్యుడిగా పేరుగాంచిన డాక్టర్ శశిధర్ రెడ్డి (35) ఆదివారం అనుమానాస్పద స్థితిలో ప్రాణాలు కోల్పోయారు. ఈ వార్త తెలియడంతో స్థానిక వైద్య వర్గాలు, పట్టణ ప్రజలు దిగ్భ్రాంతికి లోనయ్యారు.డాక్టర్ శశిధర్ రెడ్డి నరసంపేట పట్టణంలో ఒక మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిని నిర్వహిస్తూ, వైద్య సేవలు అందిస్తున్నారు. ఆయన అకస్మాత్తుగా మరణించడానికి గల కారణాలపై ఇంకా స్పష్టత రాలేదు. అయితే, ప్రాథమిక సమాచారం ప్రకారం అది గుండెపోటు కావచ్చని తోటి వైద్యులు అభిప్రాయపడుతున్నారు.ఎంతో భవిష్యత్తు ఉన్న యువ వైద్యుడు ఇలా అకాల మరణం చెందడంతో ఆయన కుటుంబ సభ్యులు, ఆసుపత్రి సిబ్బంది కన్నీరుమున్నీరవుతున్నారు.ప్రస్తుతం ఈ మృతికి సంబంధించి మరిన్ని పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ఇందిరమ్మ రాజ్యం అంటే ఇదేనా?

ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి

ఎదిరలో నిరుపేద క్రిష్ణయ్య ముదిరాజ్ కు దక్కని ఇందిరమ్మ ఇల్లు

కాంగ్రెస్ కండువ వేసుకుంటేనే అర్హతకు కొలమాణమా?

కాంగ్రెస్ కండువా వేసుకుంటేనే ఇందిరమ్మ ఇల్లంటున చౌదర్ గూడ

మండల అధికారులు స్థానిక నాయకులు

ఎదిర గ్రామంలో క్రిష్ణయ్య ముదిరాజ్ కంటే ఆర్థికంగా మెరుగైన వారికీ

ఇల్లు ఇచ్చి ఇతని ఇవ్వకపోవడం రాజకీయ కక్షే

క్రిష్ణయ్య ముదిరాజ్ నివసిస్తున్న పూరి గుడిసెను సందర్శించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి



షాద్ నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి మార్చి 15 : షాద్ నగర్ నియోజకవర్గంలో నిరుపేదలందరికీ ఇళ్లు ఇస్తానని అబద్ధపు హామీతో అధికారులకు వచ్చిన రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లపేరుతో ఇల్లును పంపిన మొదలుపెట్టి అర్హులైన పేదవాళ్ళకి ఇవ్వకుండా తమకు పార్టీ నాయకులకు మాత్రమే ఇల్లను కేటాయించడం సమంజసం కాదని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అన్నారు. షాద్నగర్ నియోజకవర్గం లోని జిల్లెడు చౌదరి కూడా మండలంలోని ఎగిరే గ్రామంలో నిరుపేద కృష్ణయ్య ముదిరాజ్ నివసిస్తున్న పూరిగుడిసెను స్థానిక నాయకులతో కలిసి సందర్శించారు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి.ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి ఇందిరమ్మ ఇల్లుకు అర్హులైన క్రిష్ణయ్య కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ జరిగిన విషయాన్ని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో అత్యంత అర్హత కలిగిన అర్హునికి ఇవ్వకుండా రాజకీయ కక్ష సాధింపు చర్యకు స్థానిక నాయకులు మండల అధికారులు చేస్తున్నారని కాంగ్రెస్ కండువా కప్పుకుంటేనే ఇల్లు సాంక్షన్ చేస్తానడం దుర్మార్గమని ప్రభుత్వం ఏదైనా ముందుగా అర్హులైన పేదలను గుర్తించి ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని అలా కాకుండా సాక్షాత్తు మండల అధికారి ఎంపీడీవోనే కాంగ్రెస్ కండువా కప్పుకుంటేనే ఇల్లు సాంక్షన్ చేస్తానడం సిగ్గుచేటు అని అధికారులను ఉద్దేశించి మాట్లాడారు రాబోయే లిస్టులో అన్ని అర్హతలు ఉన్న క్రిష్ణయ్యకు ఇల్లు మంజూరు చేయకపోతే పెద్ద ఎత్తున మండలం పరిషత్ ఆఫీసు వద్ద స్థానిక అర్హులతో ధర్నాకు దిగుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమం కొందుర్గు మాజీ జాడ్పి టిసి తనయుడు రామక్రిష్ణ,బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మహాదేవ్ పూర్ రవీందర్ సర్పంచ్ అనూష రవీందర్ రెడ్డి,ఎదిర విజయలక్ష్మి దామోదర్ రెడ్డి,మాజీ ఎంపిటిసి ప్రమోద్ పంతులు,ముష్టిపల్లి సర్పంచ్ జంగయ్య,ఉమెంతల్ మాజీ సర్పంచ్ నర్సిమ, అయోధ్య పూర్ మాజీ సర్పంచ్ గోపాల్ నాయక్ గ్రామస్తులు,శ్రీనివాస్ రెడ్డి,వెంకటేష్ బీరఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ తొఫా పంపిణీ చేసిన :ఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి, మున్సిపల్ చైర్మన్ నాగేష్ షేట్కార్






నారాయణఖేడ్ మార్చి 15 నేటి శుభోదయ ప్రతినిధి: నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం తెలంగాణ ప్రభుత్వం తరపున ఏర్పాటుచేసిన రంజాన్ గిఫ్ట్ ప్యాకెట్ (తోఫా) పంపిణీ చేసిన నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవ రెడ్డి, ఖేడ్ మున్సిపల్ చైర్మన్ నాగేష్ షేట్కార్, పీసీసీ సభ్యులు కే శ్రీనివాస్ పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే, చైర్మన్ మాట్లాడుతూ.. రంజాన్ మాసం పవిత్ర మాసం. తెలంగాణ ప్రభుత్వం ముస్లిం సోదరీ సోదరీమణుల శ్రమలు, భక్తిని గౌరవించి ఈ తోఫాను అందిస్తోంది. మా ప్రభుత్వం అందరి మతాలు, సంప్రదాయాలను గౌరవిస్తూ, సమానంగా అందరికీ సంక్షేమం చేరువ చేయాలని కృత సంకల్పం. రంజాన్ ఆశీర్వాదాలతో అందరూ ఆరోగ్యంగా, సుఖశాంతిగా ఉండాలి అని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ముస్లిం సమాజం ప్రతి ఒక్కరూ సంతోషంగా ఆనందించారు. రంజాన్ పవిత్ర మాసం. మా ప్రభుత్వం అందరి మతాలను గౌరవిస్తూ సంక్షేమం అందిస్తుంది. అందరూ ఆరోగ్యంగా ఉండాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖేడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు:తాహిర్ అలీ మరియు వైస్ చైర్మన్ దారం శంకర్, ఖేడ్ మున్సిపల్ కౌన్సిలర్లు మరియు సర్పంచ్లు, ముస్లిం సోదర సోదరీమణులు, నారాయణఖేడ్ మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# కళ్యాణ లక్ష్మిడ షాది ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన: ఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి





నారాయణఖేడ్ మార్చి 15 నేటి శుభోదయ ప్రతినిధి: ఖేడ్ మండల పరిధిలోని జుక్కల్ శివారులోనీ కన్వెన్షన్ హాల్ ఆదివారం వివిధ మండలాల కు చెందిన చెక్కులను కల్హేర్:40 నా"ఖేడ్: 87, కంగ్టి:59,మానూర్:2, నగల్ గిద్ద:1, సిర్గాపూర్:23, మొత్తం చెక్కులు:228 చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేదలకు పార్టీ వివక్ష లేకుండా అన్ని సంక్షేమ పథకాలు అందిస్తామని, ముఖ్యంగా కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు త్వరగా అందేలా చూస్తామని చెప్పారు, కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమానికి, అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. పార్టీలు చూడకుండా అన్ని పథకాలు సమయానుకూలంగా అందిస్తామని తెలిపారు. ఈ పథకాలు పేద కుటుంబాల పెళ్లి భారాన్ని తగ్గిస్తాయని ఆయన అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి-సంక్షేమానికి కట్టుబడి ప్రతి పేదవాడికి ప్రతి ఒక్క పథకం అందే విధంగా కృషి చేస్తామని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్లు,ఉప సర్పంచ్లు,నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు,మహిళలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఖేడ్ మున్సిపల్ లో వెలగని వీధి లైట్ల కు మరమ్మతులు

వీధి దీపాల మరమ్మత్తుల దృశ ఖేడ్ పట్టణ ప్రజల సంతోషం

వీధిలైట్లు మరమ్మతులు చేస్తున్న దృశ్యం



నారాయణఖేడ్ ఫిబ్రవరి 15 నేటి శుభోదయ ప్రతినిధి : ఖేడ్ మున్సిపల్ పరిధిలోని శ్రీ దత్తాత్రేయ కాలనీతో పాటు వివిధ కాలనీల్లో ఆదివారం వెలగని వీధి లైట్లకు మరమ్మతులు చేసినట్లు ఎలక్ట్రిషన్ అమర్ తెలిపారు. నారాయణఖేడ్ మున్సిపల్ చైర్మన్ నగేష్ కుమార్ షేట్కార్, ఖేడ్ మున్సిపల్ కమిషనర్ జే.జగ్జీవన్ ఆదేశాల మేరకు పట్టణంలోని ప్రతి వార్డు లో పాడైన వీధి దీపాలు సరి చేయడం వాటి స్థానంలో కొత్త వీధి దీపాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మున్సిపల్ ఎలక్ట్రిషన్ అమర్ మాట్లాడుతూ.. పాడైపోయిన వివిధ కాలనీలలో మున్సిపల్ ఎలక్ట్రిసిటీ, విజయ్ కుమార్ వీధిలై ట్లకు మరమ్మతులు చేశారు. అలాగే ఖేడ్ మున్సిపల్ పరిధి లోని ఏవైనా సమస్యలు ఉంటే సంబంధిత మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ కు సెల్ నెంబర్: 09949309592ద్వారా సమాచారం ఇవ్వాలని వారు అన్నారు.

# మల్లాపూర్ పంచాయతీ సిబ్బందికి సర్పంచ్ చిట్టెడు నర్సింహా రెడ్డి సన్మానం

గ్రామ పంచాయతీ సిబ్బందే గ్రామ భాగ్యవిధాతలు అలుపెరుగని సేవలకు ఘనమైన గౌరవం:చిట్టెడు నర్సింహా రెడ్డి






షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి మార్చి 15 : మల్లాపూర్ గ్రామ పంచాయతీలో 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక' అమలులో భాగంగా గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్న పంచాయతీ సిబ్బందిని సర్పంచ్ చిట్టెడు నర్సింహా రెడ్డి ఈరోజు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలోనూ, గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడంలోనూ సిబ్బంది కృషి వెలకట్టలేనిదని కొనియాడారు. వారి సేవలను గుర్తించి ప్రోత్సహించాలనే ఉద్దేశంతోనే ఈ సన్మాన కార్యక్రమం చేపట్టినట్లు ఆయన తెలిపారు. గ్రామంలోని పారిశుధ్య కార్మికులు, కార్యాలయ సిబ్బంది మరియు ఇతర క్షేత్రస్థాయి సిబ్బందికి శాలువాలు కప్పి, వారి పనితీరును సర్పంచ్ అభినందించారు.పాలకవర్గం, సిబ్బంది మరియు ప్రజలు కలిసికట్టుగా పనిచేస్తేనే మల్లాపూర్ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దగలమని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాణి మరియు రాజేష్, జయంధర్ రెడ్డి, భరత్ రెడ్డి మరియు గ్రామ పెద్దలు పాల్గొని సిబ్బందిని అభినందించారు. తమ కష్టాన్ని గుర్తించి గౌరవించినందుకు పంచాయతీ సిబ్బంది సర్పంచ్ చిట్టెడు నర్సింహా రెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు.

# లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం - ఎంపీ రఘునందన్ రావు

లయన్ సంజయ్ గుప్తా ఆధ్వర్యంలో ఘనంగా రీజియన్ సమావేశం







గజ్వేల్ 15 మార్చి 2026 : నేటి శుభోదయ : సిద్దిపేట జిల్లా : గజ్వేల్ లో ఆదివారం ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ లయన్ సంజయ్ గుప్తా లయన్ సుమలత దంపతుల ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ దిల్ సే సిద్దిపేట్ రీజియన్ మీట్ సుమాంజలి కార్యక్రమం నిర్వహించి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించిన వారికి బహుమతులు అందజేశారు, ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ సేవకు ప్రతిరూపం లయన్స్ క్లబ్ అని లయన్స్ క్లబ్ నిర్వహిస్తున్న సేవలు పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నాయని, లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ సంజయ్ గుప్తా సుమలత దంపతులను అభినందించి, రాబోయే రోజుల్లో లయన్స్ క్లబ్ సేవలను విస్తృతపరచాలని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమాలకు తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు, అనంతరం లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ లయన్ బాబురావు, లయన్ అమర్నాథ్ రావు, లయన్ ప్రకాష్ రావు, లయన్ సూర్యరాజ్, మాట్లాడుతూ సిద్దిపేట్ రీజియన్ లో లయన్స్ క్లబ్ సభ్యుల సేవలు అభినందనీయమని, చక్కని కార్యక్రమంలో పాల్గొన్నందుకు సంతోషంగా ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ రాజమౌళి, లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ అధ్యక్షులు ఉప్పల మెట్టయ్య, లయన్ సంగునూరి సత్యనారాయణ,లయన్ డాక్టర్ లింగం, లయన్ పరమేశ్వర చారి, లయన్ సత్తయ్య,గోలి సంతోష్,నేతి శ్రీనివాస్, గుడాల రాధాకృష్ణ,మల్లేశం గౌడ్, దొంతుల సత్యనారాయణ, లయన్స్ క్లబ్ ఆఫ్ మహతి,సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా ఉన్న లయన్స్ క్లబ్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు

# గజ్వేల్లో ఇఫ్తార్ విందులో పాల్గొన్న టిఆర్ పి పార్టీ అధ్యక్షుడు : తీన్మార్ మల్లన్న

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గురించి ఆసక్తికరమైన వ్యాఖ్యలు.





సిద్దిపేట జిల్లా : గజ్వేల్ - ప్రేజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని సంగపూర్ మజీద్ లో తెలంగాణ రాజ్యాధికార పార్టీ సిద్దిపేట జిల్లా మైనార్టీ అధ్యక్షుడు సయ్యద్ బాబా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొన్న టిఆర్ పి పార్టీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఈ సందర్భంగా మాట్లాడుతూ సంగపూర్, గజ్వేల్ లో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని, రంజాన్ మాసం పవిత్రమాసమని, ముస్లిం, మైనారిటీ సోదరులందరికీ రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో 119 ఎమ్మెల్యే లు వారి, వారి నియోజకవర్గాలలో స్థానికంగా ఉండరని, కానీ కేసీఆర్ మాత్రం గజ్వేల్ లోనే ఉంటూ, గజ్వేల్ నియోజకవర్గం ప్రజలకు అందుబాటులో ఉండరని ఎద్దేవాచేశారు. గజ్వేల్ లో బిఆర్ఎస్ పార్టీని కతం చేస్తామని వాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో టిఆర్పి పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జ్యోతి పండల్, టిఆర్పి పార్టీ జిల్లా అధ్యక్షుడు తుప్పతి భిక్షపతి, జిల్లా ఉపాధ్యక్షుడు నర్సింగ్, జిల్లా మహిళ అధ్యక్షురాలు తుప్పతి శ్వేతా, టిఆర్ పి పార్టీ మర్కుక్ మండల అధ్యక్షుడు ఆకుల అనిల్ కుమార్, సంపత్, గడ్డం వెంకటేష్, టి ఆర్ పి పార్టీ నాయకులు కార్యకర్తలు ముస్లిం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వెంకటాపూర్ లో ఘనంగా పారిశుద్ధ్య కార్మికులకు సన్మానం

-సర్పంచ్ భూజూరి పుష్పమ్మ అంజన్ రెడ్డి



నేటిశుభోదయ: తలకొండపల్లి : తలకొండపల్లి మండలం వెంకటాపూర్ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ప్రవేశపెట్టిన ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా సర్పంచ్ భూజూరి పుష్పమ్మ అంజన్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ పారిశుద్ధ్య, కార్మికులకు, వాటర్ మెన్ కు,కారోబార్ లను సన్మానించి వారికీ సబ్బులు,షాంపూలు,నూనెలు, ఇవ్వడం జరిగింది.సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న పారిశుద్ధ్య కార్మికులను సన్మానించుకోవడం సంతోషంగా ఉందని,గ్రామాన్ని ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచి, గ్రామ అభివృద్ధిలో కీలక పాత్ర వహిస్తున్న, పారిశుద్ధ్య కార్మికులకు ధన్యవాదాలు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చొప్పరి చంద్రశేఖర్, వార్డు సభ్యులు మొగిలి శెట్టి మహేష్, గొర్రె మల్లేష్,ఆయిల్ శివకుమార్ పావని,సెక్రెటరీ అలివేలు మేడంగారు,భాషమోని మల్లేష్ ,రమేష్, జింకల నారాయణ, వడ్డె రాములు,సోప్పరి మల్లేష్, గ్రామ పారిశుద్ధ కార్మికులు,గ్రామప్రజలు,యువకులు పాల్గొనడం జరిగింది.

# జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సమస్యలను పరిష్కరించాలి



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో మార్చ్ 15 (నేటి శుభోదయ)ఎంపీ చామలకి వినతిపత్రం అందజేసిన తెలంగాణా జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు షానూర్ బాబా యాదాద్రి భువనగిరి జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సమస్యలను పరిష్కరించి ఆదుకోవాలని భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డిని తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా వారి కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టుల ఇండ్ల సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పలు సమస్యలను ఖచ్చితంగా పరిష్కరించే దిశగా కృషి చేస్తానని అన్నారు . ఇందిరమ్మ గృహ పథకంలో జర్నలిస్టులకు ప్రాధాన్యత కల్పించాలని అని అడిగిన విషయాన్ని కూడా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు . జర్నలిస్టులకు ప్రజా పాలన ప్రభుత్వం మీకు పూర్తిగా అండగా ఉంటుందని అన్నారు .

# నయాబ్ వెంచర్ అధినేత డాక్టర్ వాజిద్ ఆధ్వర్యంలోఇఫ్తార్ విందు



సదాశివపేట మార్చి 15 నేటి శుభోదయ ప్రతినిధి : మజీద్ అన్వర్ సాహ నయాబ్ కాలనీలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ శ్రీనివాస్ ను ఆహ్వానించారు. ఈ సందర్భంగా డాక్టర్ వాజిద్ మాట్లాడుతూ రంజాన్ మాసం ముస్లింలకు అతి పవిత్రమైనదని, అంతేగాక హిందూ ముస్లింలు బాహి బాహీగా కలిసి ఉండాలని ఉద్దేశంతోనే ఈ ఇఫ్తార్ విందులు ఒకరికొకరు ఇచ్చుకోవడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరి పైన అల్లా ఆశీస్సులు ఉండాలని కోరుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నవాబ్, అంజిరెడ్డి, నాగరాజ్, మంగలి రాజు తదితరులు పాల్గొన్నారు.

# కొండగట్టుకు చేరుకున్న పాదయాత్ర

అంజన్న అందరిని చల్లగా చూడాలి

బిఆర్ఎస్ నాయకులు

నాగులవిజయ్ కుమార్



సదాశివపేట మార్చి 15 నేటి శుభోదయ ప్రతినిధి : సదాశివపేట పట్టణంలోని శ్రీకృష్ణ నగర్ కాలనీలో నెలకొన్న శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి ఆలయ వార్షికోత్సవ అనంతరం బిఆర్ఎస్ నాయకులు నాగుల విజయ్ కుమార్ ఆధ్వర్యంలో మిత్రులు, భక్త బృందంతో కలిసి కోరిన కోరికలు తీర్చే కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయానికి పాదయాత్రగా బయలుదేరారు. ఆరు రోజులు 220 కిలోమీటర్లు సాగిన పాదయాత్ర ఆదివారం నాడు జగిత్యాల జిల్లా కొండగట్టుకు చేరుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కలు చెల్లించుకున్నారు. అనంతరం నాగుల విజయ్ కుమార్ మాట్లాడుతూ కోరిన కోరికలు తీర్చే కొండగట్టు అంజన్న స్వామి ప్రజలందరిని చల్లగా చూడాలని కోరినట్టు తెలిపారు. గత మూడు సంవత్సరాలుగా మిత్రులతో కొండగట్టుకు పాదయాత్రగా వస్తున్నన్నారు. ఈ కార్యక్రమంలో పంచముఖ ఆంజనేయస్వామి ఆలయ కమిటీ అధ్యక్షులు గురుగుల నాగరాజ్ , కార్యదర్శి మంబిగారి ఆంజనేయులు, చిల్వరి అంబదాస్ , దూరోజీ నాగరాజ్ మంబిగారి రమేష్ , అల్లం శ్రీనివాస్, నీరుడి శ్రీనివాస్, గోపి, చందు తదితరులు పాల్గొన్నారు.

# రేపు ఎంపీడీవో కార్యాలయం ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయండి..

ఉపాధి కూలీల సమస్యలను పరిష్కరించాలి..

సిపిఎం సదాశివపేట ఏరియా కార్యదర్శి వి ప్రవీణ్ కుమార్..




సదాశివపేట మార్చి 15 నేటి శుభోదయ ప్రతినిధి : మండలంలో ఉన్న ఉపాధి కూలీల సమస్యలను పరిష్కరించాలని వార వారం ఉపాధి కూలీలకు పేమెంట్ ఇవ్వాలని, పని ప్రదేశంలో వారికి కనీస సౌకర్యాలు కల్పించాలని విబిజి రాంజీ చట్టాన్ని రద్దు చేయాలని రేపు సోమవారం రోజు ఎంపీడీవో కార్యాలయం ముందు జరిగే ధర్నాలో ఉపాధి కూలీలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం సదాశివపేట ఏరియా కార్యదర్శి జ ప్రవీణ్ కుమార్ ఉపాధి కూలీలకు పిలుపునిచ్చారు.. ఈరోజు సదాశివపేట మండలంలోని వివిధ గ్రామాల్లో పర్యటన చేయడం జరిగింది. ఈ సందర్భంగా జ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ అనేక గ్రామాల్లో ఉపాధి కూలీ పనులు ప్రారంభం అయి రెండు నెలలు అవుతున్న ఇప్పటివరకు కూలి రాలేదు అన్నారు. సకాలంలో కూలి రాకపోతే వారు ఏ విధంగా జీవనం సాగించాలని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఎర్రటి ఎండలో ఉపాధి కూలీలు పనిచేస్తున్నారు పని ప్రదేశంలో ఎలాంటి సౌకర్యాలు లేవు అని ఆయన అన్నారు త్రాగడానికి మంచినీరు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు మెడికల్ కిట్లు టెంట్లు ఉండాలని చట్టంలో ఉన్న ఎందుకు ఏర్పాటు చేయడం లేదు అధికారులు సమాధానం చెప్పాలన్నారు. ఉపాధి కూలీలకు పది ప్రదేశంలో పని ప్రదేశంలో అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు పని ముట్లు ఇంతవరకు ఇవ్వడం లేదు ఉపాధి కూలికి రెండుసార్లు ఫోటో క్యాప్చర్ చేయడం చాలా దుర్మార్గమన్నారు పేదవాడు కూలి కోసం పోతే వారిని దొంగలాగా సృష్టించడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు తక్షణమే రెండుసార్లు ఫోటో క్యాప్చర్ విధానాన్ని రద్దు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బకాయి ఉన్న ఉపాధి కూలీలకు తక్షణమే పేమెంట్ ఇవ్వాలని ఇతర సమస్యలు పరిష్కరించాలని రేపు ఎంపీడీవో కార్యాలయం దగ్గర భారీ ధర్నా నిర్వహించడం జరుగుతుందని ఈ ధర్నాకు ఈ మండలంలో ఉన్న ఉపాధి కూలీలు అందరూ పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని అయినా పిలుపునిచ్చారు.

RNI TELTEL/2024/89620
నేటి శుభోదయ
సోమవారం - 16- మార్చి-2026

# 21 న మా భగవతి విశాల్ జాగరణ్

## మా వైష్ణో దేవి మాతా జాగరణ్ మండల్



హైదరాబాద్, మార్చి 15: సనాతన సంప్రదాయాల పరిరక్షణలో భాగంగా, దైవిక రక్షణ, కుటుంబాల ఆశీర్వాదం కోసం ప్రేమ, కరుణ, భక్తి, ధర్మం వంటి విలువలను పెంపొందించేందుకు హైదరాబాద్, నాంపల్లి, ఎక్షిబిషన్ గ్రౌండ్స్ లో 2026, మార్చ్ 21 న "మా భగవతి విశాల్ జాగరణ్" ను పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు మా వైష్ణో దేవి మాతా జాగరణ్ మండల్, హైదరాబాద్ కోర్ కమిటీ సభ్యులు రామ్ కిషన్ అగర్వాల్, అంజనీ కుమార్ అగర్వాల్, రాకేష్ నర్సింగ్‌పురియా, సంజయ్ అగర్వాల్, ధీరజ్ అగర్వాల్, మనీష్ అగర్వాల్, పురుషోత్తం అగర్వాల్, ముఖేష్ అగర్వాల్, రాకేష్ జలాన్, , సూర్యకమల్ జి పుత్రా, అంజనీ కుమార్ సరోగి, లు ప్రకటించారు. హైదరాబాద్, నాంపల్లి, ఎక్షిబిషన్ గ్రౌండ్స్ లో ఆదివారం "మా భగవతి విశాల్ జాగరణ్" ఏర్పాట్లలో భాగంగా వారు భూమి పూజ నిర్వహించి అనంతరం జరిగిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మార్చ్ 21 న సాయంత్రం ఏడు గంటలకు ప్రముఖ వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం "మా భగవతి విశాల్ జాగరణ్" ప్రారంభమౌతుందని, జోధ్‌పూర్ కు చెందిన ప్రముఖ జాతీయవాద గాయకుడు ఛోటూ సింగ్ రావ్నా న్యూఢిల్లీ కు చెందిన ప్రముఖ భజన గాయకుడు సుమిత్ సైని, హైదరాబాద్‌కు చెందిన ప్రధాన భజన గాయకుడు భజన సామ్రాట్ మురారి దహిమా తదితరులు పూజలో భాగంగా భజనలు మరియు భక్తి గీతాలు ఆలపిస్తారని వారు తెలిపారు. సుమారు 20,000 మంది భక్తులు హాజరవుతారని, ఉచిత ప్రవేశం, ఫలహారాలు మరియు విందు, 'ప్రసాదం' జాగరణకు హాజరయ్యే భక్తులకు ఉచితంగా పంపిణీ చేయబడుతుందని వారు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ప్రముఖులు తదితరులు హాజరై అమ్మవారి ఆశీస్సులు పొందుతారని వారు తెలిపారు. తల్లి భగవతి ఆస్థానంలో అఖండ జ్యోతి, మహాసభ, అతీంద్రియ దర్శనం, భజన గంగా, మాత నిధి, తారా రాణి కథ, ఆర్తి వంటివి జరుగుతాయని, భక్తులందరూ తమ కుటుంబ సభ్యులతో, సన్నిహితులతో కలిసి వచ్చి తల్లి భగవతి ఆశీస్సులకు పాత్రులు అయి వారి జీవితాన్ని విజయవంతం చేసుకోవాలని వారు విజ్ఞప్తి చేసారు.

# ముస్లింల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

## ఖైరతాబాద్ డీసీసీ అధ్యక్షుడు మోత రోహిత్ ముదిరాజ్



హైదరాబాద్, మార్చి 15: ముస్లింల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని కాంగ్రెస్ పార్టీ ఖైరతాబాద్ జిల్లా అధ్యక్షుడు మోత రోహిత్ ముదిరాజ్ అన్నారు. రంజాన్ పండుగను పురస్కరించుకుని ప్రభుత్వం తరపున అందజేసే రంజాన్ తోఫాలను జీహెచ్‌ఎంసీ మాజీ ఫ్లోర్ లీడర్ దిడ్డి రాంబాబు ఆధ్వర్యంలో ఆదివారం కాచిగూడ లోని మస్తాన్ సాబ్ మజీద్ లో ముస్లింలకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముస్లింలకు మరిన్ని సంక్షేమ పథకాలు చేరువయ్యేలా కృషి చేస్తామన్నారు. అంబర్ పేట నియోజకవర్గంలో ప్రతి ముస్లిం కుటుంబానికి అండగా ఉంటామని అన్నారు.

# శ్రీ పోచమ్మ దేవి విగ్రహ దాత, మరియు గుడి నిర్మాణ దాతగా: విగ్రహం రాజన్ గౌడ్



నారాయణఖేడ్ మార్చి 15 నేటి శుభోదయ ప్రతినిధి: ఖేడ్ నియోజకవర్గం పెద్ద శంకరంపేట్ (ఎ) మండలంలోని గ్రామంలో జాతీయ బిసి సెక్రటరీ విగ్రహం రాజన్ గౌడ్ సూచన మేరకు ఆలయ నిర్మాణ దాత విగ్రహం రాజన్ గౌడ్ ఆధ్వర్యంలో మాజీ ఎంపీపీ శ్రీనివాస్ గౌడ్ చేతుల మీదుగా విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా కళ్ళు గీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు అంజా గౌడ్, జిల్లా కమిటీ సభ్యుడు నరసింహ గౌడ్, నిజాంపేట్ సొసైటీ ఉపాధ్యక్షుడు ప్రతాప్ గౌడ్, ఉపాధ్యాయుడు భాస్కర్ గౌడ్, గంగారాం సింగ్, ఇస్మాయిల్, రవి, శ్రీకాంత్ గౌడ్, నిజాంపేట్ మండల నాయకులు మరియు ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. గ్రామ అభివృద్ధికి ఇలాంటి కార్యక్రమాలు సమైక్యతను పెంపొందిస్తాయని పలువురు పేర్కొన్నారు. గ్రామ ప్రజలు కలిసి ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం అభినందనీయమని వారు తెలిపారు. అనంతరం గ్రామ పెద్దల సమక్షంలో విగ్రహాన్ని ప్రతిష్ఠాపించి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు పెద్ద ఎత్తున పాల్గొని తమ ఐక్యతను చాటుకున్నారు.

# వల్లభి ఆశ్రమ పాఠశాల విద్యార్థిని శ్వేత మృతికి కారుకులైన వారిని డిస్మిస్ చేయాలి

--- దోషులపై హత్య కేసును నమోదు చేయాలి

--- ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి మార్చురి ముందు వామపక్ష విద్యార్థి, యువజన సంఘాల ధర్నా

--- స్పందించిన ట్రైబల్ వెల్ఫర్ డి.డి. విజయలక్ష్మీ ఘటన స్థలానికి చేరుకున్న డి.డి

--- బాధ్యులపై చర్యలు తీసుకొని,విద్యారిని తల్లికి అవుట్ సోర్సింగ్ ఉద్యోగం హామీ,కుటుంబానికి తక్షణ సాయం లక్ష యాభై వేలు,శాఖ తరుపున మిగిలిన సాయం చేస్తా : డి.డి హామీ



ఖమ్మం, నేటి శుభోదయ : ఖమ్మం జిల్లా వల్లభి ఆశ్రమ పాఠశాలలో వర్కర్, హెచ్.యం వేధింపులు తట్టుకోలేక ఆత్మహత్యకి పాల్పడి మృతి చెందిన 9వ తరగతి శ్వేత అనే విద్యార్థిని కుటుంబానికి న్యాయం చేయాలనీ,వెంటనే ఏటిడిఓ ని, వల్లబి ఆశ్రమ పాఠశాల హెచ్ ఎం ను, వర్కర్ లను సస్పెండ్ చేయాలనీ, శ్వేత కుటుంబానికి 25 లక్షల రూపాయల నష్టపరిహారం ఇచ్చి,వల్ల అమ్మకు ఉద్యోగం ఇవ్వాలనీ ఏ.ఐ.ఎస్.ఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యులు ఇటికల రామకృష్ణ,ఏ. ఐ.వై.ఎఫ్ జిల్లా నాయకులు చింతల రమేష్, ఎస్.ఎఫ్.ఐ జిల్లా కార్యదర్శి ప్రవీణ్,పి.డి. యఎస్.యు జిల్లా అధ్యక్షులు మస్తాన్, ఐసా జిల్లా కార్యదర్శి అశోక్,జార్జిరెడ్డి పి.డి.ఎస్.యు జిల్లా అధ్యక్షులు సురేష్,యు ఎస్.ఎఫ్.ఐ జిల్లా కార్యదర్శి సాగర్, డి.వై.ఎఫ్.ఐ జిల్లా కార్యదర్శి మధు లు డిమాండ్ చేశారు. స్థానిక ప్రభుత్వ హాస్పిటల్ మార్చురి ముందు వామపక్ష విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది.ధర్నాకు స్పందించిన ట్రైబల్ వెల్ఫర్ డి.డి. విజయలక్ష్మీ ఘటన స్థలానికి చేరుకొని మాట్లాడుతూ బాధ్యులపై చర్యలు తీసుకొని, విద్యారిని తల్లికి అవుట్ సోర్సింగ్ ఉద్యోగం హామీ,కుటుంబానికి తక్షణ సాయం లక్ష యాభై వేలు,శాఖ తరుపున మిగిలిన సాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెంటనే ఈ ఘటనపై అధికారులు సమగ్ర విచారణ జరపాలని, ఆ బాలిక మృతికి కారణమైన హెచ్ ఎం ను, వర్కర్ ను డిస్మిస్ చేసి,హత్యాయత్నం కేసును నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వామపక్ష విద్యార్థి యువజన సంఘాల జిల్లా నాయకులు,విద్యార్థిని కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# దిగ్విజయంగా ద్విపాత్రాభినయం లో మేకల కాపరి

--- ప్రిన్సిపాల్ గా కొనసాగేనా

--- మేకలు తోలుకొని పాల్వంచ పోయేనా

--- విలేకరుల కాలనీలో ఏం జరుగుతుంది....

--- విలేకరుగా ప్రిన్సిపాల్ రూటు మార్చానా

--- పోలీస్ అధికారులే నా చెప్పు చేతల్లో ఉంటారు ప్రిన్సిపాల్ వింత అత్యుత్సాహం

--- ఉద్యోగం దమ్మపేట ఉండేది పాల్వంచ విలేకర్ కాలనీ

--- బూతు పురాణంతో చిందులేస్తున్న ప్రిన్సిపాల్ ఆశ్చర్యంలో ప్రశ్నార్థకం





కొత్తగూడెం, నేటి శుభోదయ : బడికి పోతానమ్మ అంటే , వద్దురా మనకి బర్రెలు ఉన్నాయి అవి మేపుకుంటే చాలు పది రోజులకోసారి పరమన్నం వండుకోవచ్చు, అన్న రోజుల నుంచి బడుగు బలహీన వర్గాల కోసం అభివృద్ధి కావాలని లక్ష్యం తోటి ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన విద్యాసంస్థలు అనేకంగా ఉన్నాయి. అందులో భాగంగానే నిర్మించిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఓ ప్రిన్సిపాల్ కల్లు తాగిన కోతి వలె చిందులేస్తున్న సందర్భాలు రోజురోజుకు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. దమ్మపేట మండలంలో సోషల్ వెల్ఫేర్ లో విద్యార్థులను, ఉపాధ్యాయులను, వసతి గృహ సముదాయ పరిస్థితులను, కార్మికులను, నిర్ణీత సమయంలో సమయపాలన పాటించడంలో కీలకపాత్ర వహించాల్సిన ఓ ప్రిన్సిపాల్ నేడు ఉపాధ్యాయ యంత్రాంగం పట్ల, విద్యార్థుల పట్ల, విద్యార్థుల తల్లిదండ్రుల పట్ల, కార్మికులను సైతం లెక్కచేయకుండా, పరిశీలన అనుకూలించకుండా తన ఇష్ట రాజ్యంగా, పదులు, ఈరవై, వందల సంఖ్యల్లో ఏకంగా పాఠశాల ఆవరణలోనే విద్యార్థులు ఆకర్షింపతులు అయ్యే విధంగా ప్రవర్తిస్తూ ఉండటం, ప్రశ్నించిన తల్లిదండ్రులను సైతం వీధి రౌడీల ప్రవర్తించడం, పాత్రికేయున్నంటూ పొగరు చూపించడం, అన్ని పాత్రికేయ రంగాలు తన చెప్పు చేతుల్లోనే నడుస్తాయని చెప్పుకొస్తూ ఉండటం, తనే ఒక పెద్ద పాత్రికే రంగంలో పనిచేస్తున్న అని చెప్పుకొస్తూ ఉండటం, వింత ప్రవర్తనగా ప్రస్తుతం సామాజిక సంక్షేమం పాఠశాల ప్రాంగణంలో కనిపిస్తూ ఉండటం , ప్రస్తుతం మతిస్థిమితం లేని మాదిరిగా ప్రిన్సిపాల్ పరిస్థితి కనిపిస్తుంది. మేకలు ఎవరివి...... సమాచారం అందుకున్న ప్రిన్సిపాల్ కథనాలు అందుతున్నాయి అన్న సమాచారం తెలుసుకొని మొత్తం మేకల్ని గుత్తేదారు బేరానికి అమ్మకానికి ఇవ్వబోతున్నారుం అన్న సమాచారాలు కూడా ప్రస్తుతం స్పష్టం అవుతున్నాయి, పూర్వ వైభోగ స్థితిలో పశువులను పాఠశాల ప్రాంగణంలో ఆకర్షింపులను చేస్తే విద్యార్థులకు పూర్వ వైభోగాలు గుర్తు వచ్చి, విద్యాబుద్ధులు మాని పశువులు కాపరిగానే కొనంంంసాగే పరిణామాలు లేకపోలేదు, విలేకరుల కాలనీలో ఉంటుంది ఎవరు... సుమారు 50 నుంచి 60 కిలోమీటర్ల దూరం ఉన్న పాల్వంచ పట్టణానికి సామాజిక సంక్షేమ పాఠశాల ప్రిన్సిపాల్ కు పరస్పర సంబంధాలు మాత్రం తెలియటం లేదు, పాఠశాల ప్రాంగణంలో ఉండాల్సిన అధికారులు ప్రభుత్వ నియమ నిబంధనలు ప్రకారం మండల కేంద్రం సమీపంలో ఉండాల్సిన పరిస్థితి లేకపోవడంతో విద్యార్థులు నిస్సహాయ స్థితిలో ఉండిపోయారు, గతంలో విద్యార్థులు మిస్సింగ్ ప్రస్తుత ప్రిన్సిపల్ పరిపాలన కాలంలోనే పాఠశాల ఆవరణంలో ఆటల ప్రదేశంలో నుంచి, వసతి గృహం ప్రదేశంలో నుంచి అనేకమంది కనపడకపోయినప్పటికీ ఎలాంటి ఫిర్యాదులు లేకపోవడంతో ప్రిన్సిపాల్ పాత్రికే రంగంలోకి అడుగుపెట్టి ఎవరిని కథనాలు రాపియ్యకుండా అడ్డుకున్నారన్న వాస్తవాలు కూడా వస్తున్నాయి, అధికారులే నా చెప్పు చేతల్లో ఉంటారు ప్రశ్నించిన సామాన్యులను సైతం నువ్వెంత చిన్నపిల్లవాడివి నీ అంతు చూస్తా నా తడాఖా చూపిస్తా అంటూ ప్రిన్సిపాల్ ఏకంగా బెదిరిస్తూ ఉండటం, సంబంధిత అధికారులు సైతం నా చెప్పు చేతల్లోనే ఉంటారు నన్నెవరూ ఏమి చేయలేరన్న ధీమా వ్యక్తం చేస్తా ఉండటం ప్రిన్సిపాల్ పవర్ తనపై పలువురు కోపొద్దేశాన్ని ఉద్రేకిస్తున్నారు, నేనే పాత్రికేయుడనీ నేను పాల్వంచ పట్టణంలో ఉంటాను, విలేకరుల కాలనీలో నా జీవనం సాగిస్తుంటాను నా చుట్టూరా పరిసర ప్రాంతంలో పాత్రికేయులను ఉచిస్తా ఉన్నారు. నేను నివాసం ఉండేది విలేకరుల కాలనీ నేనే ఒక పెద్ద పాత్రికే రంగంలో పనిచేస్తున్నాను అంటూ ప్రశ్నించిన సామాన్యులను సైతం మెనూ మాటను పక్కనపెట్టి బెదిరింపులకు పాల్పడతా ఉండటం విడ్డూరంగా ఉండిపోయింది, ప్రిన్సిపాల్ పై చర్యలు ఉంటాయా..? లేవా... మేకల్ని వెంటనే తోలుకొని పాల్వంచ వెళ్లిపోవాలని, లేకుంటే అదే పరిణామాని జీవన ఉపాధిగా తమ పిల్లలు జీవనోపాధికి అలవాటు పడే అవకాశం ఉందని, ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని, ఇదే పరిణామములు కొనసాగుతున్న అధికారిని అనేక చోట్లగా ఇన్చార్జిగా వ్యవహరిస్తే అన్ని వసతి భవనాల్లో కూడా ఇదే కోణంలో దరి చూపే అవకాశం ఉందని, విద్యార్థుల తల్లిదండ్రులు స్థానికులు ప్రాధేయపడుతున్నారు. ప్రిన్సిపల్ కు సపోర్ట్ చేస్తుంది ఎవరు... నిజంగా రెండు విభాగాలలో ప్రిన్సిపాల్ పని చేస్తున్నారా అలా చేసే అవకాశం ఉందా పాత్రికేయులు నిజంగా ప్రిన్సిపాల్ చేసే అక్రమాలను కప్పిపుచ్చే ప్రయత్నానికి సహాయపడుతున్నారా అన్న వాస్తవాలు కూడా ప్రస్తుతం చర్చిని అంశమైంది.

# ఇఫ్తార్ విందులు మతసామరస్యానికి ప్రతీక.





ఏన్కూర్, (ఎమ్మెస్ గోపాలరావు నేటి శుభోదయ ప్రతినిధి): సమాజంలో అన్ని వర్గాల ప్రజలు సోదర భావంతో కలిసి జీవించాలని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ అన్నారు. పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ఆదివారం ఏన్కూరు మండల కేంద్రంలోని మసీదులో తెలంగాణ ప్రభుత్వం, ముస్లిం సోదరుల కోసం ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో ముఖ్య అతిథిగా హాజరై ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఉపవాసం విరమణ చేశారు. ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఒక్కరి కోరికలు నెరవేరాలని అల్లాను ప్రార్థించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ..... కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లింల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపడుతుందని, ముస్లింలు ఆర్థికంగా ,రాజకీయంగా, సామాజికంగా ,విద్యా రంగాల్లో వెనుకబడిన పరిస్థితులు ఉన్న దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలను అందిస్తుందని, మైనార్టీ కార్పొరేషన్ ద్వారా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. సమాజంలో అందరూ సోదర భావంతో కలిసి మెలిసి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ శ్రీనివాస్, జి పి ఓ శ్రీనివాసరావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు స్వర్ణ నరేందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ లచ్చిరాం నాయక్, మేడ ధర్మారావు, ఓ బి సి మండల అధ్యక్షుడు మొగిలి నాగరాజు, తాళ్లూరి నవీన్, ముస్లిం సోదరులు నన్నే ఖాన్ మజీద్ ఖాన్ ,జమీల్, హుస్సేన్ , అక్బర్, అఫ్జల్ ముస్లిం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.ది

# మధిర పిల్లలకు రాష్ట్ర స్థాయి కరాటేలో స్వర్ణ విజయం



మధిర, నేటి శుభోదయ : మధిర పట్టణానికి చెందిన ప్రముఖ దంత వైద్యులు డా. పర్వతం లక్ష్మీ ప్రకాష్ మరియు డా. ప్రశాంత కుమారి దంపతుల కుమారుడు జయదీప్, కుమార్తె మోహిత ఆదివారం ఖమ్మంలో నిర్వహించిన తెలంగాణ-ఆంధ్రప్రదేశ్ స్టేట్ లెవల్ షోటోకన్ కరాటే ఛాంపియన్‌షిప్‌లో ప్రథమ బహుమతి సాధించారు. నిర్వాహకులు వినోద్ చేతుల మీదుగా వారు ట్రోఫీలను అందుకున్నారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు కరాటే మాస్టర్ వీరన్న కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# బంగారు భవిష్యత్తుకు కేరాఫ్ స్మార్ట్ ఎడ్యుకేషన్ కన్సల్టెన్సీ

- అనుభవజ్ఞుల సూచనలతో కెరిర్ గైడెన్స్ కు దిక్సూచి
- మధుకుమార్, శ్రావ్యల ఆధ్వర్యంలో ఖమ్మంలో స్మార్ట్ ఎడ్యుకేషన్ కన్సల్టెన్సీ సేవలు సులభతరం
- ఖమ్మం లో నూతన స్మార్ట్ ఎడ్యుకేషన్ కన్సల్టెన్సీ సంస్థను ప్రారంభించిన డాక్టర్ తుమ్మల యుగంధర్, మేయర్ పునుకొల్లు నీరజ



ఖమ్మం, నేటి శుభోదయ : మీ బంగారు భవిష్యత్తుకు కేరాఫ్ స్మార్ట్ ఎడ్యుకేషన్ కన్సల్టెన్సీ అని, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు, డాక్టర్ తుమ్మల యుగంధర్, ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ అన్నారు. ఆదివారం ఖమ్మం జిల్లా కేంద్రంలోని బైపాస్ రోడ్ లో రెస్ట్ ఇన్ హోటల్ ఎదురుగా నూతన స్మార్ట్ ఎడ్యుకేషన్ కన్సల్టెన్సీ సంస్థను. వారు ప్రారంభించి మాట్లాడారు. ఇక్కడ విద్యావేత్తల సూచనలతో కెరిర్ గైడెన్స్ కు దిక్సూచి గా ఈ స్మార్ట్ ఎడ్యుకేషన్ కన్సల్టెన్సీ నిలుస్తుందని, నిర్వాహకులు మధుకుమార్ - శ్రావ్యల ఆధ్వర్యంలో ఖమ్మంలో స్మార్ట్ ఎడ్యుకేషన్ కన్సల్టెన్సీ సేవలు సులభతరంగా, అందుబాటులో ఉన్నాయని, ఇంటర్ విద్య అనంతరం పలు కోర్సులు స్వదేశం, విదేశాలలో సైతం వీరు సంధానకర్తలుగా వ్యవహరిస్తూ చక్కటి సూచనలతో మీ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసేందుకు వీరి కృషి ఉండబోతుందని వారన్నారు. ఇండియా, విదేశాల్లో కూడా ఎంబిబిఎస్, ఇంజనీరింగ్ విభాగాల విద్యకోర్సు, వైద్య అధ్యయనాలలో విజయవంతమైన కెరీర్‌ల వైపు విద్యార్థులను మార్గనిర్దేశం చేయడానికి వీరు అంకితభావంతో సేవలు అందించేందుకు సంసిద్ధులుగా ఉన్నారని వారన్నారు. అనంతరం స్మార్ట్ ఎడ్యుకేషన్ కన్సల్టెన్సీ సంస్థ అధినేతలు మధుకుమార్ - శ్రావ్యలు మాట్లాడుతూ వివిధ విద్యా రంగాలలో తమ మార్గదర్శకత్వం ఉంటుందని, ఇండియా లో ఎంబీబీఎస్, ఎం టెక్, డెంటల్, బీబీఎ, నర్సింగ్, వ్యవసాయం, ఎంబిఎ, ఫార్మసీ, వివిధ విద్యా రంగాలలో తమ సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. విద్యా రుణ సౌకర్యం ఎంసెట్, /నీట్ ఎండ్-టు-ఎండ్ అడ్మిషన్ సపోర్ట్, స్కాలర్షిప్ గైడెన్స్, బిబిఎ, స్టడీ ఇంజనీరింగ్ ఇన్ ఉత్తరాంచల్ యూనివర్సిటీ డెహ్రాడూన్, నాక్ గ్రేడ్ ఎ ం , సందీప్, కె కావేరి, హిందూస్థాన్, ఎం బి బీఎస్ విద్యా కోర్సును తజికిస్తాన్, కజకిస్తాన్, ఉజ్బెకిస్తాన్, జార్జియా, దేశాలలో ఉన్నత అందిపజేస్తామని అన్నారు. తాము వ్యాపార దృక్పథంతో కాకుండా తమ విద్యా సేవల ద్వారా విద్యార్థులు ఉన్నత రంగంలో రాణించినప్పుడే లభించే తృప్తి, ఆత్మ సంతృప్తి మాటల్లో వర్ణించలేనిదని వారన్నారు. సందేహాలనివృత్తి కోసం, పలు సలహాలు సూచనల కోసం 9515319494, 9573135252 నంబర్లకు సంప్రదించవచ్చని వార



# పాల్వంచలో జరిగిన ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎం పి వద్దిరాజు రవిచంద్ర

ఖమ్మం, పాల్వంచ, నేటి శుభోదయ : పవిత్ర రంజాన్ మాసం ఉపవాస దీక్షల సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలో ఆదివారం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ముఖ్య అతిథిగా హాజరయ్యారు.పాల్వంచ నటరాజ్ చౌరస్తా వద్ద ఉన్న జామామసీద్ లో ఏర్పాటు చేసిన ఈ విందుకు విచ్చేసిన ఎంపీ రవిచంద్ర,వనమా రాఘవలను స్థానిక ముస్లిం మత పెద్దలు పూలమాలలు శాలువాలతో సత్కరించారు.బీఆర్ఎస్ నాయకుడు మల్లెల రవిచంద్ర,ఆయన సతీమణి,37వ డివిజన్ కార్పోరేటర్ స్వప్నకుమారిల ఆధ్వర్యాన ఏర్పాటైన ఈ విందుకు సుమారు 1,000 మంది హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు ముస్లిం సోదరులకు పవిత్ర రంజాన్ మాసం శుభాకాంక్షలు తెలిపారు. న్నారు.

# "చేయూత" లేనట్లేనా

కొత్త పెన్షన్ల కోసం ఎదురుచూపులు (ఏనిగండ్ల శ్రీనివాస్ రావు సీనియర్ జర్నలిస్ట్ ) ఖమ్మం, నేటి శుభోదయ ::: సామాజిక పెన్షన్ల కోసం ఖమ్మం జిల్లాల్లో వేలాది దరఖాస్తుల పెండింగ్ లో ఉన్నాయి గత నాలుగు సంవత్సరాల నుంచి ఒక్క కొత్త పెన్షన్ మంజూరు కాలేదు. ఆసరా లేని పేద దిగువ మధ్యతరగతి వర్గాలన వారిని ఆదుకునేందుకు ప్రభుత్వం వివిధ రకాల సామాజిక పెన్షన్లను ఇచ్చి ఆదుకుంటుంది. జిల్లాలో అర్హులైన పలువురు పింఛన్ల కోసం ఏళ్లగా ఎదురుచూస్తున్నారు. అన్ని అర్హతలు ఉన్నా కొత్త పింఛన్లు మంజూరులో జాప్యం జరుగుతుండడం, ప్రభుత్వం మారి రెండేళ్లు దాటినా ఫలితం లేకపోవడంపై అర్హులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే పథకం పేరును "ఆసరా" నుంచి "చేయూత"గా మార్చింది. సుమారు 18 వేల మంది దరఖాస్తు దారులు కొత్త వాటిపై గంపెడాశలు పెట్టుకున్నారు త్వరలో జరిగే బడ్జెట్ సమావేశాల్లోనైనా కొత్త పెన్ష న్ల మంజూరుపై ప్రకటన వస్తుందని ఆశావాహంతో ఉన్నారు ఎన్నికల వేళ ఇచ్చిన హామీ మేరకు నగదు పెంచాలని ప్రస్తుత లబ్ధిదారులు కోరుతున్నారు. --- ఎదురుచూపులు పెన్షన్ల కోసం వృద్ధులు, దివ్యాంగులు, వితంతువు లు, ఒంటరి మహిళలు, కల్లూ గీత, బీడీ, చేనేత కార్మికులు, పైలేరియా, డయాలసిస్, బాధితులు దరఖాస్తు చేసుకుంటూనే ఉన్నారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి(ఎంపీడీఓ), మున్సిపల్ కార్యాలయాలకు వచ్చిన దరఖాస్తులను అధికారులు పరిశీలించి, క్షేత్రస్థాయిలో విచారించి. అనర్హులను తొలగించి అర్హులను గుర్తించి ప్రభుత్వం ఎప్పుడు వెబ్సైట్ ఓపెన్ చేస్తే అప్పుడు లబ్ధిదారుల జాబితాను అప్లోడ్ చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. జిల్లాలో చేయూత పింఛన్ల కోసం రమారమి 18 వేల దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. గత ప్రభుత్వంతో పాటు ప్రస్తుత ప్రభుత్వంలొ అందినవి ఇందులో ఉన్నాయి. తమకు ఎప్పుడు మంజూరుఅవుతాయె నోనని దరఖాస్తుదారులు కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. అయితే,రాష్ట్ర ప్రభుత్వం నుంచి స్పష్టత లేకపోవడంతో అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, సామాజిక సేవకులు వారికి సమా ధానం చెప్పడానికి ఇబ్బంది పడుతున్నారురాష్ట్ర శాసనసభ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో వృద్ధాప్య, వితం తు, ఒంటరి మహిళ చేనేత, గీత కార్మికుల, వివిధ రుగ్మతలతో బాధపడే వారి పెన్షన్ 2000 నుంచి 4 వేలకు, దివ్యాంగులకు 4000 నుంచి 6 వేలకు పెంచుతామనే హామీ కూడా నేటి వరకు అమలుకు నోచుకోలేదు. గత నాలుగు సంవత్సరాల నుంచి రాష్ట్రంలో కొత్త పింఛన్లు మంజూరు చేయడం లేదు. 2022 ఆగస్టులో గత ప్రభుత్వం పెన్షన్లు మంజూరు చేసాక.. మళ్లీ ఇప్పటివరకు దరఖాస్తులలొ చలనం లేదు. ప్రస్తుతం జిల్లాలో పెన్షన్ లబ్ధిదారులు వితంతువులు 69,617 వృద్ధులు 68,804 దివ్యాంగులు 27,372 ఒంటరి మహిళలు 8,419 ఎయిడ్స్ బాధితులు 3,382 కల్లూ గీత కార్మికులు 3,091 పైలేరియా బాధితులు 1,373 చేనేత కార్మికులు 415 డయాలసిస్ బాధితులు 277 బీడీ కార్మికులు 02 మొత్తం 1,82,752 --- పెంపుపై చిగురిస్తున్న ఆశలు , ప్రస్తుతం ఇస్తున్న పెన్షన్ ను హామీ మేరకు ఒక్కసారిగా పెంచకుండా, ఏటా రూ.500 చొప్పున పెంచాలనే వార్తలు వస్తుండడంతో లబ్ధిదారుల ఆశలు చిగురిస్తున్నాయి కొత్తవి మంజూరు చేయాల్సివస్తే ఇ ఏడాది కూడా పెంపు ఉండదని మరో వైపు ప్రచారం ఉంది ఈనెలలో జరిగే శాసనసభ బడ్జెట్ సమావేశాల్లో ఈ అంశాలపై స్పష్టత వస్తే బాగుంటుంది. జిల్లాలో అన్ని కేటగిరీలు కలిపి 1,82,752 మంది లబ్ధిదారులు ఉండగా, వీరు నెలకు 42.34 కోట్ల రూపాయలు తీసుకుంటున్నారు.

# శుభాకార్యాలలో పాల్గొన్న మల్లి బాబు యాదవ్

ఖమ్మం , నేటి శుభోదయ :గత నెల 19వ తారీఖు ప్రారంభమైన శుభ ముహూర్తాల కార్యక్రమాలకు ఆహ్వానం మేరకు రాజకీయ నాయకులు



తమ వ్యక్తిగత పనులున్నప్పటికి తప్పనిసరిగా పాల్గొనవలసిన అవసరం వచ్చింది. కామేపల్లి మండలం పండితాపురం గ్రామానికి చెందిన మంజల రామారావు - సుభద్ర ల కూతురు చి ల సౌ మంజు -చి.జమాల్ ల వివాహం స్థానిక ఫంక్షన్ హాల్ లో జరిగింది.ఆ పెళ్లి వేడుక లో మరియు మామిళ్ళ చిన్న నరసయ్య మనవడు, మామిళ్ల మురళి -శ్రీ కావ్య ల కుమారుడు చి. సిద్దార్థ్ కు పుట్టువెంట్రుకలు తీసిన సందర్భంగా జరిగిన శుభకార్యంలో కామేపల్లి మాజీ జెడ్పిటిసి డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పాల్గొని అక్షింతలు వేసి, కలకాలం నిండు నూరేళ్లు అన్యోన్య దాంపత్యంతో జీవించాలని మనస్ఫూర్తిగా నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలోఉప సర్పంచ్ మేకల మల్లిఖా ర్జున్ రావు, జంగా వెంకటరెడ్డి దంపతులు,చల్ల మల్లయ్య దేరంగుల తిరపయ్య దేరంగుల రామారావు శీలం పుల్లయ్య , జక్కంపూడి వెంకటేశ్వర్లు పాడిబండ ప్రసాదు బాదావత్ నాగరాజు, బండి నాగేశ్వరరావు, మంజుల వెంకన్న మంజుల నరసమ్మ, మంజుల భాస్కరరావు, తురక బిక్షం నరసింగుల పుల్లయ్య, రాయల నాగ శంకర్, వెంకన్న, సతీష్,రాయల ఉపేందర్, గొడుగు రమేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందు మత సామరస్యానికి ప్రతీక

## సంగారెడ్డిలో ఇఫ్తార్ విందులో పాల్గొన్న రాష్ట్ర మంత్రులు



సంగారెడ్డి, మార్చి 15 నేటి శుభోదయ ప్రతినిధి : పవిత్రమైన రంజాన్ మాసం సోదరభావం, సహనం, పరస్పర గౌరవానికి ప్రతీక అని రాష్ట్ర మంత్రులు దామోదర రాజనర్సింహ, కోమటిరెడ్డి వెంకట్రెడ్డి, ఉత్తమ్‌కుమార్ రెడ్డి పేర్కొన్నారు. రంజాన్ మాసం సందర్భంగా ఉపవాస దీక్షలో ఉన్న ముస్లిం సోదరుల కోసం ఆదివారం సంగారెడ్డి పట్టణంలోని మిలాద్ గ్రౌండ్లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో రాష్ట్ర మంత్రులు దామోదర రాజనర్సింహ, కోమటిరెడ్డి వెంకట్రెడ్డి, ఉత్తమ్‌కుమార్ రెడ్డి లు పాల్గొని రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీ సురేష్ షెట్కర్, టీజీఐసీ చైర్పర్సన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు, ముస్లిం మత పెద్దలు, ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ రంజాన్ మాసం ప్రేమ, శాంతి, సహకారం పెంపొందించే పవిత్రమైన కాలమని అన్నారు. ఉపవాస దీక్ష ద్వారా మనసును పవిత్రం చేసుకోవడం, అవసరంలో ఉన్నవారికి సహాయం చేయడం ఈ పండుగ ప్రత్యేకత అని తెలిపారు.మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్ని మతాలను సమానంగా గౌరవిస్తూ మైనారిటీల సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. ముస్లిం సోదరుల అభ్యున్నతికి విద్య, ఉపాధి, మౌలిక సదుపాయాల అభివృద్ధి వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తోందని పేర్కొన్నారు. సమాజంలో శాంతి, సామరస్యాలు నెలకొల్పడంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి మాట్లాడుతూ రంజాన్ పండుగ సౌభ్రాతృత్వాన్ని పెంపొందించే గొప్ప పండుగ అని అన్నారు. తెలంగాణ రాష్ట్రం అన్ని మతాలు, వర్గాలు కలిసి జీవించే సంస్కృతికి నిలయమని తెలిపారు. ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేస్తూ రాష్ట్రంలో శాంతి, అభివృద్ధి కొనసాగాలని ఆకాంక్షించారు. మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఉపవాసం ద్వారా ఆత్మశుద్ధి సాధించడం, పేదలకు దానం చేయడం వంటి గొప్ప విలువలను రంజాన్ మాసం గుర్తు చేస్తుందని అన్నారు. సమాజంలో ఐక్యత, పరస్పర గౌరవం పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయుక్తమని తెలిపారు.అనంతరం ముస్లిం మత పెద్దలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించగా, మంత్రులు మరియు ఇతర ప్రజాప్రతినిధులు ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు.



RNI TELTEL/2024/89620
నేటి శుభోదయ

## మహిళల సేవలు సమాజాభివృద్ధికి పునాది : ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి








నేరెడ్ మెట్, మార్చి 15: మహిళలు కుటుంబంతో పాటు సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని మల్కాజిగిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఓల్డ్ మల్కాజిగిరిలోని కన్యకా పరమేశ్వరి దేవాలయంలో వైశ్య సంఘం మహిళ సభ్యులకు చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. మాజీ కార్పొరేటర్ నీరుగొండ జగదీశ్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పాల్గొని కేక్ కట్ చేసి మహిళా సోదరీమణులకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మహిళలను అభినందించిన ఎమ్మెల్యే, మహిళా సాధికారతకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైశ్య సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్, సెక్రటరీ సురేష్, అన్యూటెక్స్ శ్రీనివాస్, జూలూరి శ్రీనివాస్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మురుగేష్, చిన్న యాదవ్, సతీష్, ఉపేందర్, పిట్ల శ్రీనివాస్, నవీన్ పాల్గొన్నారు. మహిళా సంఘం అధ్యక్షురాలు గీతా రాణి, సెక్రటరీ ఉమా మహేశ్వరి, శారద, నిర్మల, సుజాత, స్రవంతి, కృష్ణవేణి తదితర మహిళలు భారీ సంఖ్యలో హాజరయ్యారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ నీరుగొండ మంజుల గౌడ్ కూడా పాల్గొన్నారు.


## సీపీఐ మండల కార్యదర్శి గుండె పిన్ని వెంకటేశ్వర్లు ను పరామర్శించిన సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ్యులు, కూనంనేని సాంబశివరావు, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె సాబీర్ పాషా



జూలూరుపాడు, నేటి శుభోదయ: ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన జూలూరుపాడు సీపీఐ మండల కార్యదర్శి గుండె పిన్ని వెంకటేశ్వర్లు ను ఆదివారం సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా పరామర్శించారు. ప్రజా ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొనే వెంకటేశ్వర్ల కు ప్రమాదం జరగటం పట్ల ధైర్యంగా ఉండాలని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు ఎల్లంకి మధు, గుడిమెట్ల సీతయ్య, కంచర్ల రాఘవేంద్రరావు, అనుమల అశోక్, చెరుకుమల రామకృష్ణ, షేక్ బుడెన్ పాషా, పతి పాటి మహేష్, ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్కే చాంద్ పాషా తదితరులు పరామర్శించారు.

## వైభవంగా శ్రీ వేంకటేశ్వరస్వామి తిరుకల్యాణ మహోత్సవం






నేరెడ్ మెట్,మార్చి 15: వినోభా నగర్‌లోని శ్రీ శ్రీదేవి భూదేవి సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో శ్రవణ నక్షత్రాన్ని పురస్కరించుకుని తిరుకల్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య సంప్రదాయబద్ధంగా నిర్వహించిన ఈ వేడుకలు భక్తి శ్రద్ధల మధ్య ఎంతో వైభవంగా సాగాయి. ఈ సందర్భంగా వేద పండితులు తిరుకల్యాణ మహోత్సవ విశిష్టతను భక్తులకు వివరించి, స్వామివారి కృపతో సకల శుభాలు కలుగుతాయని తెలిపారు. కార్యక్రమంలో పుర ప్రముఖులు, ఆలయ కమిటీ సభ్యులు, జీవితకాల సభ్యులు, దాతలు, భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు. అన్నప్రసాదం కోసం చల్లా కృష్ణమూర్తి -- ఇందిర దంపతులు ద్రవ్య సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో 400 మందికి పైగా భక్తులు పాల్గొని భక్తి పరవశంలో తిరుకల్యాణాన్ని తిలకించి శ్రీ వేంకటేశ్వరస్వామి అనుగ్రహాన్ని పొందారు. ఇదిలా ఉండగా, తెలుగు నూతన సంవత్సరమైన ఉగాది సందర్భంగా గురువారం సాయంత్రం ఆలయ ప్రాంగణంలో శ్రీ పరాభవ నామ సంవత్సర పంచాంగ ఆవిష్కరణతో పాటు పంచాంగ శ్రవణం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పంచాంగ శ్రవణం విని తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని కమిటీ సభ్యులు కోరారు. కార్యక్రమం మొత్తం భక్తి వాతావరణంలో జరిగి, ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక ఉత్సాహంతో కళకళలాడింది.

# శీర్షిక: ప్రజా ఐక్యత గీతం

పర్వత శిఖరములపై పలికిన
కవితా నాదమది
పృథ్వీ గర్భమంతట పరిమళించి
విరజిల్లె;
భాషల గోడలన్నియు భగ్నమగునని
బోధించి
భావాల సేతువై మానవ
హృదయములను కలిపె.

కులమత భేదముల కలుషిత
చీకటిలో
కరుణా కాంతిరేఖలై కవిత వెలుగె;
విభేద వలయముల విరిచి సమత్వ
మార్గమున
సామరస్య సుగంధమై సమాజమున
పరచె.

పేదవాని నిశ్వాసము, ధనవాని
గర్వగీతము
ఒకే రాగమై కలిసిన క్షణమున
సమానత్వ సత్యమై సమాజ
గర్భమందు
స్నేహ స్వరమై సర్వలోకమున
మార్మోగె.

సరిహద్దు రేఖలతో భూమిని చీల్చిన
చేతులకన్నా
స్నేహసూత్రమే శాశ్వతమని కాలమే
చెప్తుంది;

మనసుల నదులన్నియు ఒకే
సముద్రమై చేరగా
మానవత్వమే జగతికి
మహాసంగీతమవుతుంది.

కావున కవిత కేవలం పదాల
అలంకారముకాదు---
ప్రజల హృదయాలను కలిపే
పవిత్ర జ్యోతి అది;
ప్రపంచ కవితా స్వరమై మార్మోగిన
వేళ
ప్రజల ఐక్యత రాగమే భూమికి
శాశ్వత గీతమవుతుంది.

రచన: మంజుల పత్తిపాటి
యాదాద్రి భువనగిరి జిల్లా
తెలంగాణ రాష్ట్రం
చరవాణి 9347042218



## ఖమ్మం జిల్లా ఆమ్ ఆద్మీ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, కో కన్వీనర్ గా పసుమర్తి



ఖమ్మం, నేటి శుభోదయ : తెలంగాణా ఇన్ ఛార్జ్ ప్రియాంక కక్కర్ ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ స్పొక్ పర్సన్ సుప్రీం కోర్టు లాయర్ అదేశాలు ప్రకారం తెలంగాణా రాష్ట్ర ఆమ్ ఆద్మీ పార్టీ కమిటీ రాష్ట్ర కన్వీనర్ హేమ సుదర్శన్ జిల్లోజు,వర్కింగ్ ప్రెసిడెంట్ బుర్రా రాము గౌడ్, స్టేట్ జనరల్ సెక్రటరీ షేక్ అన్సారీ ఖమ్మం జిల్లా కమిటీ ని నియమించారు నేలకొండపల్లి కీ చెందిన పసుమర్తి శ్రీనివాస్ ను డిస్ట్రిక్ట్ కో కన్వీనర్ గా నియమించారు. పసుమర్తి శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర కమిటీ ధన్యవాదములు తెలుపుతూ జిల్లా ప్రజా సమస్య ల పై నిరంతరం పోరాడుతాను అని ఖమ్మం జిల్లా లో ముగ్గురు మంత్రులు జిల్లా అభివృద్ధి లో విఫలం అయ్యారు అని ప్రజలు ఇబ్బంది పడుతున్న పట్టించుకోవడం లేదు అని ప్రతి సమస్య పరిష్కారం అయ్యేవరకు పోరడుతాను అని, వెలుగు మట్ల బాధితుల కోసం కోర్టును ఆశ్రఇస్తాం అని,త్వరలో జిల్లా మొత్తం అన్నిమండలం లో కమిటీ ఏర్పాటు చేసి పార్టీ ని బలోపేతం చేస్తాను మీడియా కు తెలిపారు.

## కాకతీ మాజీ వీసి ప్రొఫెసర్ ఎన్.లింగమూర్తి మృతి విద్యారంగానికి తీరని లోటు

### నేదునూరి కనకయ్య తెలంగాణ ఎకనామిక్స్ ఫోరం అధ్యక్షుడు



కరీంనగర్, నేటి శుభోదయ ప్రముఖ ఆర్థికవేత్త, కాకతీయ విశ్వవిద్యాలయం మాజీ ఉపకులపతి ప్రొఫెసర్ లింగమూర్తి ఆకస్మిక మరణం ఆర్థిక శాస్త్రానికి, యూనివర్సిటీ విద్యారంగానికి తీరని లోటని తెలంగాణ ఎకనామిక్స్ ఫోరం అధ్యక్షులు నేదునూరి కనుకయ్య ఒక ప్రకటనలో తెలిపారు. కాకతీయ విశ్వవిద్యాలయ వీసీగా పనిచేసిన లింగమూర్తి అనారోగ్య కారణాలతో శనివారం వరంగల్ లో మృతి చెందారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సంతాప సభలో కనుకయ్య మాట్లాడుతూ కాకతీయ విశ్వవిద్యాలయంలో నూతన కోర్సులు ప్రవేశపెట్టి, యూనివర్సిటీ విద్యను గ్రామీణ పేద బడుగు బలహీన వర్గాల వారికి అందుబాటులోకి తేవడానికి ఆయన అమలు చేసిన సంస్కరణలు వెలకట్టలేని వన్నారు.ప్రవేశపెట్టిన విద్యావేత్త ప్రొఫెసర్ లింగమూర్తి మరణం ఉన్నత విద్యారంగానికి తీరని లోటని, వారి ఆశయాల సాధన కొరకు కృషి చేయడమే నిజమైన నివాళి అని నేదునూరి కనకయ్య ఆ ప్రకటనలో పేర్కొన్నారు. దూరవిద్య వ్యాప్తి కోసం కృషిచేసి గ్రామీణులకు సైతం విద్యను అందుబాటులోకి తెచ్చిన ప్రగతి శీల, ప్రజాస్వామ్య పాలనా వేత్తగా లింగమూర్తిని అభివర్ణించారు. సమావేశంలో ఎకనామిక్ ఫోరం సలహాదారులు డాక్టర్ కే మురళి మాట్లాడుతూ ప్రొఫెసర్ లింగమూర్తి మూర్తి లేబర్ ఎకనామిక్స్ లోపట్టున్న గొప్ప ఆర్థిక శాస్త్ర అధ్యాపకులుగా గుర్తింపు తెచ్చుకున్నారని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల శ్రామిక విధానాల రూపకల్పనలో ఆయన క్రియాశీల పాత్ర పోషించారని తెలిపారు.ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ సి హెచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ మాజీ విసి లింగమూర్తి యూనివర్సిటీ విద్యా అభివృద్ధికి చేసిన సేవలను కొనియాడుతూ సంతాప తీర్మానం ప్రవేశపెట్టారు. విద్యా రంగానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని, యువ ఆర్థికవేతలకు స్ఫూర్తిగా నిలుస్తాయన్నారు. ఈ సమావేశంలో డాక్టర్ మనోహరచారి, డాక్టర్ టివి స్వామి, పరుశరాంరెడ్డి, వీరాస్వామి, బైరీ సుధాకర్, తిరుమల్ తదితరులు పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు.

## శ్రీధర్ మరణానికి రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలి



ఖమ్మం, నేటి శుభోదయ :సోషల్ వెల్ఫేర్ గురుకుల కళాశాల, ఖమ్మంలో ఇంగ్లీష్ జెఎల్ గా 2024 నవంబర్ 30 న రిటైర్ అయిన శ్రీధర్ ఊపిరితిత్తుల సంబంధిత వ్యాధితో కిమ్స్ హాస్పిటల్ లో దాదాపు 1.2 కోట్లు ఖర్చుపెట్టి లంగ్స్ ట్రాన్స్లేషన్ చేయించుకున్నారు. బిల్లు చెల్లింపు కోసం గత డిసెంబర్ నుండి పలుమార్లు వ్యక్తిగతంగా, టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ పక్షాన ప్రభుత్వానికి, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శికి విన్నవించినా అతనికి రావలసిన బెనిఫిట్స్ విడుదల చేయలేదు. అనారోగ్యంతోపాటు, అప్పుల బాధతో మానసిక వేదనకు గురైన శ్రీధర్ మరణించారు. ఈ మరణానికి రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని టిఎస్ యుటిఎఫ్ డిమాండ్ చేస్తోంది. టిఎస్ యుటిఎఫ్ జిల్లా కమిటీ పక్షాన శ్రీధర్ కి అశ్రు నివాళులు, వారి భార్య వీరకుమారి కి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## ఎత్తైన ప్రాంతాలకు నీటి సరఫరా కోసం బూస్టర్ పరిశీలించిన ఎమ్మెల్యే.....



నేరెడ్ మెట్,మార్చి 15: మల్కాజిగిరి నియోజకవర్గం మౌలాలి డివిజన్‌లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు . హనుమాన్ నగర్ జెడ్‌టీసీ గ్రౌండ్ సమీపంలో దాదాపు రూ.32 లక్షల వ్యయంతో చేపట్టనున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, హనుమాన్ నగర్ పరిసర ప్రాంతాల్లో గత కొంతకాలంగా డ్రైనేజీ సమస్య తీవ్రంగా ఉన్నదని, ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని శాశ్వత పరిష్కారం కోసం చర్యలు తీసుకున్నామని తెలిపారు. డ్రైనేజీ మార్గం రైల్వే స్థలం గుండా వెళ్లాల్సి ఉండటంతో రైల్వే అధికారులతో ప్రత్యేకంగా చర్చలు జరిపి అనుమతులు పొందిన తర్వాత ఈ పనులకు శ్రీకారం చుట్టినట్లు వెల్లడించారు. పనులు పూర్తయిన అనంతరం ఈ ప్రాంత ప్రజలకు డ్రైనేజీ సమస్య నుంచి గణనీయమైన ఉపశమనం లభిస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అదేవిధంగా మౌలాలి పరిధిలోని కేసీఆర్ బస్తీ, పీఎన్ఆర్ కాలనీ, నాన్న హిల్స్ వంటి ఎత్తైన ప్రాంతాల్లో మంచినీటి సరఫరా సక్రమంగా అందడం లేదని స్థానికులు పలుమార్లు దృష్టికి తీసుకువచ్చారని చెప్పారు. దీనికి పరిష్కారంగా జలమండలి ద్వారా బూస్టర్ ఏర్పాటు చేసి, ఎత్తైన ప్రాంతాలకు కూడా సమృద్ధిగా నీరు చేరే విధంగా చర్యలు తీసుకున్నామని తెలిపారు. అనంతరం జలమండలి అధికారులతో కలిసి బూస్టర్ ఏర్పాటును ఎమ్మెల్యే పరిశీలించి, నీటి సరఫరా వ్యవస్థపై వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జలమండలి జనరల్ మేనేజర్ సునీల్ కుమార్, డీజీఎం విద్యాసాగర్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు అమీరుద్దీన్, మురుగేష్, ఇబ్రహీం, ఉస్మాన్, నవాబ్, సంతోష్ గుప్తా, ఆదినారాయణ, గణేష్, మారుతి ప్రసాద్, ఉషాశ్రీ, రాణి, పర్వీన్ తదితరులు, స్థానిక ప్రజలు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలి

### పార్లమెంటులో మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదించాలి
### చలో అసెంబ్లీ పోరాటాన్ని జయప్రదం చేయండి :
### టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చావా దుర్గాభవాని డిమాండ్





ఖమ్మం, నేటి శుభోదయ : రాష్ట్రంలో విద్యారంగం, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని, పార్లమెంటులో మహిళ రిజర్వేషన్ బిల్లును వెంటనే ఆమోదించాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చావా దుర్గాభవాని డిమాండ్ చేశారు. స్థానిక యుటిఎఫ్ భవన్ నందు జిల్లా అధ్యక్షులు షేక్ రంజాన్ అధ్యక్షతన ఆదివారం జరిగిన జిల్లా కమిటీ సమావేశం మరియు మహిళా సదస్సులో చావా దుర్గాభవాని ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యాకమీషన్ రిపోర్ట్ లోని అంశాలపై చర్చించేందుకు ఉపాధ్యాయ సంఘాలతో వెంటనే సమావేశం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. విద్యా కమిషన్ నివేదికలో అనేక అసంబద్ధమైన సిఫార్సులు ఉన్నాయని తెలియజేశారు. మహిళలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై ఉపాధ్యాయ వర్గం పోరాడాలని పిలుపునిచ్చారు. అనేక సంవత్సరాల నుండి అమలుకు నోచుకోని మహిళా రిజర్వేషన్ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టి వెంటనే ఆమోదించాలని కోరారు. మహిళలు నేడు అనేక వివక్షలకు గురవు తున్నారని వాటిని అరికట్టవలసిన బాధ్యత మనందరి మీద ఉందని ఆమె అన్నారు. జిఓ 25ను సవరించాలని, వేసవి సెలవుల ప్రారంభంలోనే ఉపాధ్యాయులకు పదోన్నతులు,బదిలీలు పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పిఆర్సీ నివేదిక తెప్పించి జులై 2023 నుండి అమలు చేయాలని, పెండింగ్ డిఏ లను విడుదల చేయాలని, పెండింగ్ బిల్లులు చెల్లించాలని , రిటైరైన ఉద్యోగుల, ఉపాధ్యాయుల బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల మేనిఫెస్టోలోని అంశాలను అమలు చేయాలని కోరారు. జిల్లా అధికారులు ఉపాధ్యాయులపై వేధింపులు మానుకొని సానుకూలమైన సమీక్షలు నిర్వహించి జిల్లా విద్యారంగాన్ని ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. ఛలో అసెంబ్లీ పోరాటం విజయవంతం చేయండి కెజిబివి,యుఆర్ఎస్,సమగ్ర శిక్ష ఉద్యోగ, ఉపాధ్యాయుల అపరిష్కృత సమస్యలను పరిష్కరించాలని, శ్రమకు తగ్గ వేతనం మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే నిరసన ప్రదర్శనను, ఈనెల 20వ తేదీన జరిగే చలో అసెంబ్లీ పోరాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు జి.వి.నాగమల్లేశ్వరరావు, బి.రాశీదాస్,జిల్లా ఉపాధ్యక్షులు బుర్రి వెంకన్న, కోశాధికారి వల్లంకొండ రాంబాబు, జిల్లా కార్యదర్శులు డిఎస్ నాగేశ్వరరావు,పి.సురేష్, కె.నిర్మలాకుమారి, వి.వి.రామారావు,షేక్ ఉద్దండు షరీఫ్, జి.రామకృష్ణ, కట్టా పద్మ, డి.ఉమామహేశ్వరరెడ్డి, కె.విజయకుమార్, పి.ప్రశాంతి,యన్.సుధాకర్ రావు, వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## పదోన్నతి పొందిన అధ్యాపకులకు ఘన సన్మానం




మల్కాజిగిరి, మార్చి 15: తెలంగాణ ప్రభుత్వ కళాశాలల్లో పదోన్నతులు పొందిన అధ్యాపకులను గౌరవించడం విద్యా రంగ అభివృద్ధికి ప్రోత్సాహం కలిగిస్తుందని కళాశాల విద్యా శాఖ అధికారులు పేర్కొన్నారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల మల్కాజిగిరిలో తెలంగాణ గవర్నమెంట్ కాలేజ్ టీచర్స్ అసోసియేషన్ (టీజీసీటీఏ) ఆధ్వర్యంలో నిర్వహించిన సన్మాన సభలో ఇటీవల ప్రొఫెసర్లుగా, ప్రభుత్వ డిగ్రీ కళాశాలల ప్రిన్సిపల్స్‌గా పదోన్నతి పొందిన అధ్యాపకులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి మల్కాజిగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బండి రాజు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా కళాశాల విద్యా సహసంచాలకులు ప్రొఫెసర్ రాజేందర్ సింగ్, ప్రొఫెసర్ బాల భాస్కర్, ప్రొఫెసర్ రాజేంద్రప్రసాద్, మా జీ సహసంచాలకులు ప్రొఫెసర్ యాదగిరి, రిటైర్డ్ ప్రిన్సిపల్ శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సహసంచాలకులు ప్రొఫెసర్ బాల భాస్కర్, ప్రొఫెసర్ రాజేందర్ సింగ్ మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలల్లో అధ్యాపకులు నాణ్యమైన విద్యాబోధన అందిస్తూ పరిశోధనలను కొనసాగించాలని సూచించారు. దేశీయ, అంతర్జాతీయ జర్నల్స్‌లో పరిశోధన పత్రాలను ప్రచురిస్తూ విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరచాలని కోరారు. తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో ప్రభుత్వ కళాశాలల విద్యను బలోపేతం చేసి విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించేలా అధ్యాపకులు కృషి చేయాలని పేర్కొన్నారు. సంఘ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఈ.బ్రిజేష్, అధ్యక్షులు డాక్టర్ బి. శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ కళాశాల అధ్యాపకులకు సకాలంలో అకాడమిక్ ప్రమోషన్స్ (సీఏఎస్) మంజూరు చేసినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా ప్రిన్సిపల్ సెక్రటరీ యోగితా రానా, కళాశాల విద్య కమిషనర్ శ్రీదేవసేన సహకారాన్ని అభినందించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ సంఘం అధ్యక్షులు సంగి రమేష్, కార్యదర్శి కె. విజయ్ కుమార్ పాల్గొన్నారు. రాష్ట్ర నలుమూలల నుంచి సుమారు 200 మంది కళాశాల అధ్యాపకులు ఈ సభకు హాజరయ్యారు. స్థానిక కళాశాల టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది కూడా పాల్గొన్నారు. కార్యక్రమానికి డాక్టర్ జగన్ వ్యాఖ్యాతగా వ్యవహరించారు.

## సామినేని రాఘవులు సేవలు చిరస్మరణీయం



ఖమ్మం, నేటి శుభోదయ : వైద్య వృత్తిలో పట్టాను అందుకున్నాక కారేపల్లిలో ప్రజా వైద్యశాలను నెలకొల్పిన ప్రముఖ ప్రజా వైద్యులు, సింగరేణి , కామేపల్లి, ఇల్లందు , కొత్తగూడెం ప్రాంతం వాసులకు దశాబ్దాల కాలంగా పేద ప్రజలకు వైద్య సేవలు అందించిన కామేపల్లి మండలం ఊట్కూరు గ్రామ వాస్తవ్యులు డాక్టర్ సామినేని రాఘవులు ( 85 ) ఆదివారం తెల్లవారుజామున ఖమ్మంలో పరమపదించారు. ఉదయం ఖమ్మంలో పిఆర్పిఏ జిల్లా కన్వీనర్ యలమద్ది వెంకటేశ్వర్లు ( వై వి) డాక్టర్ రాఘవులు భౌతిక దేహాన్ని సందర్శించి నివాళులర్పిస్తూ రాఘవులు సేవలు పేద ప్రజల గుండెల్లో ఎప్పటికీ నిలిచిపోతాయని అన్నారు. పిఆర్ టి యు రాష్ట్ర, జిల్లా బాధ్యులు రాయల నరసింహారావు , గుడిపూడి శ్రీనివాస్ , లింగం సతీష్ , వేణుమాధవ్, జిటి రమేష్, సిరిపురపు రమణారావు, నివాళులర్పించారు. డాక్టర్ రాఘవులు అల్లుళ్లు నల్లమోతు వెంకటేశ్వరావు (ఎన్ వి) , మలీదు రమేష్ ను ఓదార్చారు. ఈ కార్యక్రమానికి హాజరైన పలువురు రాఘవులు నిరాడంబరత, ధార్మిక సేవలను గుర్తు చేసుకుంటూ, పేద ప్రజలకు వారు అందించిన వైద్య సేవలను కొనియాడుతూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి, సంతాపం వ్యక్తం చేశారు.

## సేవాభావంతో ప్రజల మనసులు గెలుచుకున్న నాయకుడు -- మాజి సర్పంచ్ కంఠం కృష్ణారెడ్డికి ఘన జన్మదిన వేడుకలు



శామీర్ పేట మార్చి 15: గ్రామాభివృద్ధికి కృషి చేస్తూ ప్రజల మనసుల్లో ప్రత్యేక స్థానం సంపాదించిన అలియాబాద్ మాజీ సర్పంచ్ కంఠం కృష్ణారెడ్డి జన్మదినాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరై ఆయనను శాలువాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కంఠం కృష్ణారెడ్డి సర్పంచ్‌గా ఉన్న సమయంలో గ్రామాభివృద్ధికి పలు కార్యక్రమాలు చేపట్టి ప్రజల విశ్వాసాన్ని పొందారని కొనియాడారు. గ్రామ ప్రజల సమస్యల పరిష్కారంలో ఎప్పుడూ ముందుండే నాయకుడిగా ఆయన ప్రత్యేక గుర్తింపు పొందారని పేర్కొన్నారు. సమాజ సేవే లక్ష్యంగా ప్రజలతో మమేకమై పనిచేస్తూ యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారని అభినందించారు. కార్యక్రమంలో పలువురు కౌన్సిలర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కంఠం కృష్ణారెడ్డిని సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అభిమానులు కేక్ కట్ చేసి ఆనందోత్సాహాల మధ్య వేడుకలను నిర్వహించారు.ఈ కార్యక్రమం లో మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్, రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులు మహమ్మద్ ముజీబుద్దిన్, జిల్లా ఆర్టీఏ సభ్యులు భీమిడి జైపాల్ రెడ్డి, నియోజకవర్గ ఏ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జిడిపల్లి వేణుగోపాల్ రెడ్డి, అలియాబాద్ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు తుంకి రమేష్ తదితరులు హాజరయ్యారు.

RNI TELTEL/2024/89620
నేటి శుభోదయ



# ప్రముఖ యువ డాక్టర్ అనుమానాస్పద మృతి



వరంగల్ ప్రతినిధి మార్చి 15 నేటి శుభోదయ : వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలో ప్రముఖ వైద్యుడిగా పేరుగాంచిన డాక్టర్ శశిధర్ రెడ్డి (35) ఆదివారం అనుమానాస్పద స్థితిలో ప్రాణాలు కోల్పోయారు. ఈ వార్త తెలియడంతో స్థానిక వైద్య వర్గాలు, పట్టణ ప్రజలు దిగ్భ్రాంతికి లోనయ్యారు.డాక్టర్ శశిధర్ రెడ్డి నరసంపేట పట్టణంలో ఒక మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిని నిర్వహిస్తూ, వైద్య సేవలు అందిస్తున్నారు. ఆయన అకస్మాత్తుగా మరణించడానికి గల కారణాలపై ఇంకా స్పష్టత రాలేదు. అయితే, ప్రాథమిక సమాచారం ప్రకారం అది గుండెపోటు కావచ్చని తోటి వైద్యులు అభిప్రాయపడుతున్నారు.ఎంతో భవిష్యత్తు ఉన్న యువ వైద్యుడు ఇలా అకాల మరణం చెందడంతో ఆయన కుటుంబ సభ్యులు, ఆసుపత్రి సిబ్బంది కన్నీరుమున్నీరవుతున్నారు.ప్రస్తుతం ఈ మృతికి సంబంధించి మరిన్ని పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ఇందిరమ్మ రాజ్యం అంటే ఇదేనా?

ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి

ఎదిరలో నిరుపేద క్రిష్ణయ్య ముదిరాజ్ కు దక్కని ఇందిరమ్మ ఇల్లు

కాంగ్రెస్ కండువ వేసుకుంటేనే అర్హతకు కొలమాణమా?

కాంగ్రెస్ కండువా వేసుకుంటేనే ఇందిరమ్మ ఇల్లంటున చౌదర్ గూడ

మండల అధికారులు స్థానిక నాయకులు

ఎదిర గ్రామంలో క్రిష్ణయ్య ముదిరాజ్ కంటే ఆర్థికంగా మెరుగైన వారికీ

ఇల్లు ఇచ్చి ఇతని ఇవ్వకపోవడం రాజకీయ కక్షే

క్రిష్ణయ్య ముదిరాజ్ నివసిస్తున్న పూరి గుడిసెను సందర్శించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి



షాద్ నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి మార్చి 15 : షాద్ నగర్ ని యొ ా జ క వ ర్గ ం లో నిరుపేదలందరికీ ఇళ్లు ఇస్తానని అబద్ధపు హామీతో అధికారులకు వచ్చిన రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లపేరుతో ఇల్లును పంపిన మొదలుపెట్టి అర్హులైన పేదవాళ్ళకి ఇవ్వకుండా తమకు పార్టీ నాయకులకు మాత్రమే ఇల్లను కేటాయించడం సమంజసం కాదని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అన్నారు. షాద్నగర్ నియోజకవర్గం లోని జిల్లెడు చౌదరి కూడా మండలంలోని ఎగిరే గ్రామంలో నిరుపేద కృష్ణయ్య ముదిరాజ్ నివసిస్తున్న పూరిగుడిసెను స్థానిక నాయకులతో కలిసి సందర్శించారు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి.ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి ఇందిరమ్మ ఇల్లుకు అర్హులైన క్రిష్ణయ్య కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ జరిగిన విషయాన్ని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో అత్యంత అర్హత కలిగిన అర్హునికి ఇవ్వకుండా రాజకీయ కక్ష సాధింపు చర్యకు స్థానిక నాయకులు మండల అధికారులు చేస్తున్నారని కాంగ్రెస్ కండువా కప్పుకుంటేనే ఇల్లు సాంక్షన్ చేస్తాననడం దుర్మార్గమని ప్రభుత్వం ఏదైనా ముందుగా అర్హులైన పేదలను గుర్తించి ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని అలా కాకుండా సాక్షాత్తు మండల అధికారి ఎంపీడీవోనే కాంగ్రెస్ కండువా కప్పుకుంటేనే ఇల్లు సాంక్షన్ చేస్తాననడం సిగ్గుచేటు అని అధికారులను ఉద్దేశించి మాట్లాడారు రాబోయే లిస్టులో అన్ని అర్హతలు ఉన్న క్రిష్ణయ్యకు ఇల్లు మంజూరు చేయకపోతే పెద్ద ఎత్తున మండలం పరిషత్ ఆఫీసు వద్ద స్థానిక అర్హులతో ధర్నాకు దిగుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమం కొందుర్గు మాజీ జాడ్పి టిసి తనయుడు రామక్రిష్ణ,బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మహాదేవ్ పూర్ రవీందర్ సర్పంచ్ అనూష రవీందర్ రెడ్డి,ఎదిర విజయలక్ష్మి దామోదర్ రెడ్డి,మాజీ ఎంపిటిసి ప్రమోద్ పంతులు,ముష్టిపల్లి సర్పంచ్ జంగయ్య,ఉమెంతల్ మాజీ సర్పంచ్ నర్సిమ, అయోధ్య పూర్ మాజీ సర్పంచ్ గోపాల్ నాయక్ గ్రామస్తులు,శ్రీనివాస్ రెడ్డి,వెంకటేష్ బీర్ఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ తొఫా పంపిణీ చేసిన :ఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి, మున్సిపల్ చైర్మన్ నాగేష్ షేట్కార్






నారాయణఖేడ్ మార్చి 15 నేటి శుభోదయ ప్రతినిధి: నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం తెలంగాణ ప్రభుత్వం తరపున ఏర్పాటుచేసిన రంజాన్ గిఫ్ట్ ప్యాకెట్ (తోఫా) పంపిణీ చేసిన నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవ రెడ్డి, ఖేడ్ మున్సిపల్ చైర్మన్ నాగేష్ షేట్కార్, పీసీసీ సభ్యులు కే శ్రీనివాస్ పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే, చైర్మన్ మాట్లాడుతూ.. రంజాన్ మాసం పవిత్ర మాసం. తెలంగాణ ప్రభుత్వం ముస్లిం సోదరీ సోదరీమణుల శ్రమలు, భక్తిని గౌరవించి ఈ తోఫాను అందిస్తోంది. మా ప్రభుత్వం అందరి మతాలు, సంప్రదాయాలను గౌరవిస్తూ, సమానంగా అందరికీ సంక్షేమం చేరువ చేయాలని కృత సంకల్పం. రంజాన్ ఆశీర్వాదాలతో అందరూ ఆరోగ్యంగా, సుఖశాంతిగా ఉండాలి అని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ముస్లిం సమాజం ప్రతి ఒక్కరూ సంతోషంగా ఆనందించారు. రంజాన్ పవిత్ర మాసం. మా ప్రభుత్వం అందరి మతాలను గౌరవిస్తూ సంక్షేమం అందిస్తుంది. అందరూ ఆరోగ్యంగా ఉండాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖేడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు:తాహిర్ అలీ మరియు వైస్ చైర్మన్ దారం శంకర్, ఖేడ్ మున్సిపల్ కౌన్సిలర్లు మరియు సర్పంచ్లు, ముస్లిం సోదర సోదరీమణులు, నారాయణఖేడ్ మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## కళ్యాణ లక్ష్మిడ షాది ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన: ఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి





నారాయణఖేడ్ మార్చి 15 నేటి శుభోదయ ప్రతినిధి: ఖేడ్ మండల పరిధిలోని జుక్కల్ శివారులోనీ కన్వెన్షన్ హాల్ ఆదివారం వివిధ మండలాల కు చెందిన చెక్కులను కల్హేర్:40 నా"ఖేడ్: 87, కంగ్టి:59,మానూర్:2, నగల్ గిద్ద:1, సిర్గాపూర్:23, మొత్తం చెక్కులు:228 చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేదలకు పార్టీ వివక్ష లేకుండా అన్ని సంక్షేమ పథకాలు అందిస్తామని, ముఖ్యంగా కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు త్వరగా అందేలా చూస్తామని చెప్పారు, కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమానికి, అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. పార్టీలు చూడకుండా అన్ని పథకాలు సమయానుకూలంగా అందిస్తామని తెలిపారు. ఈ పథకాలు పేద కుటుంబాల పెళ్లి భారాన్ని తగ్గిస్తాయని ఆయన అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి-సంక్షేమానికి కట్టుబడి ప్రతి పేదవాడికి ప్రతి ఒక్క పథకం అందే విధంగా కృషి చేస్తామని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్లు,ఉప సర్పంచ్లు,నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు,మహిళలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఖేడ్ మున్సిపల్ లో వెలగని వీధి లైట్ల కు మరమ్మతులు

వీధి దీపాల మరమ్మత్తుల దృశ ఖేడ్ పట్టణ ప్రజల సంతోషం

వీధిలైట్లు మరమ్మతులు చేస్తున్న దృశ్యం



నారాయణఖేడ్ ఫిబ్రవరి 15 నేటి శుభోదయ ప్రతినిధి : ఖేడ్ మున్సిపల్ పరిధిలోని శ్రీ దత్తాత్రేయ కాలనీతో పాటు వివిధ కాలనీల్లో ఆదివారం వెలగని వీధి లైట్లకు మరమ్మతులు చేసినట్లు ఎలక్ట్రిషన్ అమర్ తెలిపారు. నారాయణఖేడ్ మున్సిపల్ చైర్మన్ నగేష్ కుమార్ షేట్కార్, ఖేడ్ మున్సిపల్ కమిషనర్ జే.జగ్జీవన్ ఆదేశాల మేరకు పట్టణంలోని ప్రతి వార్డు లో పాడైన వీధి దీపాలు సరి చేయడం వాటి స్థానంలో కొత్త వీధి దీపాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మున్సిపల్ ఎలక్ట్రిషన్ అమర్ మాట్లాడుతూ.. పాడైపోయిన వివిధ కాలనీలలో మున్సిపల్ ఎలక్ట్రిసిటీ, విజయ్ కుమార్ వీధిలై ట్లకు మరమ్మతులు చేశారు. అలాగే ఖేడ్ మున్సిపల్ పరిధి లోని ఏవైనా సమస్యలు ఉంటే సంబంధిత మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ కు సెల్ నెంబర్: 09949309592ద్వారా సమాచారం ఇవ్వాలని వారు అన్నారు.

## మల్లాపూర్ పంచాయతీ సిబ్బందికి సర్పంచ్ చిట్టెడు నర్సింహా రెడ్డి సన్మానం

గ్రామ పంచాయతీ సిబ్బందే గ్రామ భాగ్యవిధాతలు అలుపెరుగని సేవలకు ఘనమైన గౌరవం:చిట్టెడు నర్సింహా రెడ్డి






షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి మార్చి 15 : మల్లాపూర్ గ్రామ పంచాయతీలో 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక' అమలులో భాగంగా గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్న పంచాయతీ సిబ్బందిని సర్పంచ్ చిట్టెడు నర్సింహా రెడ్డి ఈరోజు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలోనూ, గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడంలోనూ సిబ్బంది కృషి వెలకట్టలేనిదని కొనియాడారు. వారి సేవలను గుర్తించి ప్రోత్సహించాలనే ఉద్దేశంతోనే ఈ సన్మాన కార్యక్రమం చేపట్టినట్లు ఆయన తెలిపారు. గ్రామంలోని పారిశుధ్య కార్మికులు, కార్యాలయ సిబ్బంది మరియు ఇతర క్షేత్రస్థాయి సిబ్బందికి శాలువాలు కప్పి, వారి పనితీరును సర్పంచ్ అభినందించారు.పాలకవర్గం, సిబ్బంది మరియు ప్రజలు కలిసికట్టుగా పనిచేస్తేనే మల్లాపూర్ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దగలమని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాణి మరియు రాజేష్, జయంధర్ రెడ్డి, భరత్ రెడ్డి మరియు గ్రామ పెద్దలు పాల్గొని సిబ్బందిని అభినందించారు. తమ కష్టాన్ని గుర్తించి గౌరవించినందుకు పంచాయతీ సిబ్బంది సర్పంచ్ చిట్టెడు నర్సింహా రెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు.

## లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం - ఎంపీ రఘునందన్ రావు

లయన్ సంజయ్ గుప్తా ఆధ్వర్యంలో ఘనంగా రీజియన్ సమావేశం







గజ్వేల్ 15 మార్చి 2026 : నేటి శుభోదయ : సిద్దిపేట జిల్లా : గజ్వేల్ లో ఆదివారం ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ లయన్ సంజయ్ గుప్తా లయన్ సుమలత దంపతుల ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ దిల్ సే సిద్దిపేట్ రీజియన్ మీట్ సుమాంజలి కార్యక్రమం నిర్వహించి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించిన వారికి బహుమతులు అందజేశారు, ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ సేవకు ప్రతిరూపం లయన్స్ క్లబ్ అని లయన్స్ క్లబ్ నిర్వహిస్తున్న సేవలు పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నాయని, లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ సంజయ్ గుప్తా సుమలత దంపతులను అభినందించి, రాబోయే రోజుల్లో లయన్స్ క్లబ్ సేవలను విస్తృతపరచాలని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమాలకు తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు, అనంతరం లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ లయన్ బాబురావు, లయన్ అమర్నాథ్ రావు, లయన్ ప్రకాష్ రావు, లయన్ సూర్యరాజ్, మాట్లాడుతూ సిద్దిపేట్ రీజియన్ లో లయన్స్ క్లబ్ సభ్యుల సేవలు అభినందనీయమని, చక్కని కార్యక్రమంలో పాల్గొన్నందుకు సంతోషంగా ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ రాజమౌళి, లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ అధ్యక్షులు ఉప్పల మెట్టయ్య, లయన్ సంగునూరి సత్యనారాయణ,లయన్ డాక్టర్ లింగం, లయన్ పరమేశ్వర చారి, లయన్ సత్తయ్య,గోలి సంతోష్,నేతి శ్రీనివాస్, గుడాల రాధాకృష్ణ,మల్లేశం గౌడ్, దొంతుల సత్యనారాయణ, లయన్స్ క్లబ్ ఆఫ్ మహతి,సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా ఉన్న లయన్స్ క్లబ్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు

# గజ్వేల్లో ఇఫ్తార్ విందులో పాల్గొన్న టిఆర్ పి పార్టీ అధ్యక్షుడు : తీన్మార్ మల్లన్న

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గురించి ఆసక్తికరమైన వ్యాఖ్యలు.





సిద్దిపేట జిల్లా : గజ్వేల్ - ప్రేజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని సంగపూర్ మజీద్ లో తెలంగాణ రాజ్యాధికార పార్టీ సిద్దిపేట జిల్లా మైనార్టీ అధ్యక్షుడు సయ్యద్ బాబా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొన్న టిఆర్ పి పార్టీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఈ సందర్భంగా మాట్లాడుతూ సంగపూర్, గజ్వేల్ లో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని, రంజాన్ మాసం పవిత్రమాసమని, ముస్లిం, మైనారిటీ సోదరులందరికీ రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో 119 ఎమ్మెల్యే లు వారి, వారి నియోజకవర్గాలలో స్థానికంగా ఉండరని, కానీ కేసీఆర్ మాత్రం గజ్వేల్ లోనే ఉంటూ, గజ్వేల్ నియోజకవర్గం ప్రజలకు అందుబాటులో ఉండరని ఎద్దేవాచేశారు. గజ్వేల్ లో బిఆర్ఎస్ పార్టీని కతం చేస్తామని వాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో టిఆర్పి పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జ్యోతి పండల్, టిఆర్పి పార్టీ జిల్లా అధ్యక్షుడు తుప్పతి భిక్షపతి, జిల్లా ఉపాధ్యక్షుడు నర్సింగ్, జిల్లా మహిళ అధ్యక్షురాలు తుప్పతి శ్వేతా, టిఆర్ పి పార్టీ మర్కుక్ మండల అధ్యక్షుడు ఆకుల అనిల్ కుమార్, సంపత్, గడ్డం వెంకటేష్, టి ఆర్ పి పార్టీ నాయకులు కార్యకర్తలు ముస్లిం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వెంకటాపూర్ లో ఘనంగా పారిశుద్ధ్య కార్మికులకు సన్మానం

-సర్పంచ్ భూజూరి పుష్పమ్మ అంజన్ రెడ్డి



నేటిశుభోదయ: తలకొండపల్లి : తలకొండపల్లి మండలం వెంకటాపూర్ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ప్రవేశపెట్టిన ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా సర్పంచ్ భూజూరి పుష్పమ్మ అంజన్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ పారిశుద్ధ్య, కార్మికులకు, వాటర్ మెన్ కు,కారోబార్ లను సన్మానించి వారికీ సబ్బులు,షాంపూలు,నూనెలు, ఇవ్వడం జరిగింది.సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న పారిశుద్ధ్య కార్మికులను సన్మానించుకోవడం సంతోషంగా ఉందని,గ్రామాన్ని ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచి, గ్రామ అభివృద్ధిలో కీలక పాత్ర వహిస్తున్న, పారిశుద్ధ్య కార్మికులకు ధన్యవాదాలు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చొప్పరి చంద్రశేఖర్, వార్డు సభ్యులు మొగిలి శెట్టి మహేష్, గౌరె మల్లేష్,ఆయిల్ శివకుమార్ పావని,సెక్రెటరీ అలివేలు మేడంగారు,భాషమోని మల్లేష్ ,రమేష్, జింకల నారాయణ, వడ్డె రాములు,సొప్పరి మల్లేష్, గ్రామ పారిశుద్ధ కార్మికులు,గ్రామప్రజలు,యువకులు పాల్గొనడం జరిగింది.

## జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సమస్యలను పరిష్కరించాలి



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో మార్చ్ 15 (నేటి శుభోదయ)ఎంపీ చామలకి వినతిపత్రం అందజేసిన తెలంగాణా జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు షానూర్ బాబా యాదాద్రి భువనగిరి జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సమస్యలను పరిష్కరించి ఆదుకోవాలని భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డిని తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా వారి కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టుల ఇండ్ల సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పలు సమస్యలను ఖచ్చితంగా పరిష్కరించే దిశగా కృషి చేస్తానని అన్నారు . ఇందిరమ్మ గృహ పథకంలో జర్నలిస్టులకు ప్రాధాన్యత కల్పించాలని అని అడిగిన విషయాన్ని కూడా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు . జర్నలిస్టులకు ప్రజా పాలన ప్రభుత్వం మీకు పూర్తిగా అండగా ఉంటుందని అన్నారు .

## నయాబ్ వెంచర్ అధినేత డాక్టర్ వాజిద్ ఆధ్వర్యంలోఇఫ్తార్ విందు



సదాశివపేట మార్చి 15 నేటి శుభోదయ ప్రతినిధి : మజీద్ అన్వర్ సాహ నయాబ్ కాలనీలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ శ్రీనివాస్ ను ఆహ్వానించారు. ఈ సందర్భంగా డాక్టర్ వాజిద్ మాట్లాడుతూ రంజాన్ మాసం ముస్లింలకు అతి పవిత్రమైనదని, అంతేగాక హిందూ ముస్లింలు బాహి బాహీగా కలిసి ఉండాలని ఉద్దేశంతోనే ఈ ఇఫ్తార్ విందులు ఒకరికొకరు ఇచ్చుకోవడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరి పైన అల్లా ఆశీస్సులు ఉండాలని కోరుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నవాబ్, అంజిరెడ్డి, నాగరాజ్, మంగలి రాజు తదితరులు పాల్గొన్నారు.

# కొండగట్టుకు చేరుకున్న పాదయాత్ర

అంజన్న అందరిని చల్లగా చూడాలి

బిఆర్ఎస్ నాయకులు

నాగులవిజయ్ కుమార్



సదాశివపేట మార్చి 15 నేటి శుభోదయ ప్రతినిధి : సదాశివపేట పట్టణంలోని శ్రీకృష్ణ నగర్ కాలనీలో నెలకొన్న శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి ఆలయ వార్షికోత్సవ అనంతరం బిఆర్ఎస్ నాయకులు నాగుల విజయ్ కుమార్ ఆధ్వర్యంలో మిత్రులు, భక్త బృందంతో కలిసి కోరిన కోరికలు తీర్చే కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయానికి పాదయాత్రగా బయలుదేరారు. ఆరు రోజులు 220 కిలోమీటర్లు సాగిన పాదయాత్ర ఆదివారం నాడు జగిత్యాల జిల్లా కొండగట్టుకు చేరుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కలు చెల్లించుకున్నారు. అనంతరం నాగుల విజయ్ కుమార్ మాట్లాడుతూ కోరిన కోరికలు తీర్చే కొండగట్టు అంజన్న స్వామి ప్రజలందరిని చల్లగా చూడాలని కోరినట్టు తెలిపారు. గత మూడు సంవత్సరాలుగా మిత్రులతో కొండగట్టుకు పాదయాత్రగా వస్తున్నన్నారు. ఈ కార్యక్రమంలో పంచముఖ ఆంజనేయస్వామి ఆలయ కమిటీ అధ్యక్షులు గురుగుల నాగరాజ్ , కార్యదర్శి మంబిగారి ఆంజనేయులు, చిల్వరి అంబదాస్ , దూరోజీ నాగరాజ్ మంబిగారి రమేష్ , అల్లం శ్రీనివాస్, నీరుడి శ్రీనివాస్, గోపి, చందు తదితరులు పాల్గొన్నారు.

# రేపు ఎంపీడీవో కార్యాలయం ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయండి..

ఉపాధి కూలీల సమస్యలను పరిష్కరించాలి..

సిపిఎం సదాశివపేట ఏరియా కార్యదర్శి వి ప్రవీణ్ కుమార్..




సదాశివపేట మార్చి 15 నేటి శుభోదయ ప్రతినిధి : మండలంలో ఉన్న ఉపాధి కూలీల సమస్యలను పరిష్కరించాలని వార వారం ఉపాధి కూలీలకు పేమెంట్ ఇవ్వాలని, పని ప్రదేశంలో వారికి కనీస సౌకర్యాలు కల్పించాలని విబిజి రాంజీ చట్టాన్ని రద్దు చేయాలని రేపు సోమవారం రోజు ఎంపీడీవో కార్యాలయం ముందు జరిగే ధర్నాలో ఉపాధి కూలీలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం సదాశివపేట ఏరియా కార్యదర్శి జ ప్రవీణ్ కుమార్ ఉపాధి కూలీలకు పిలుపునిచ్చారు.. ఈరోజు సదాశివపేట మండలంలోని వివిధ గ్రామాల్లో పర్యటన చేయడం జరిగింది. ఈ సందర్భంగా జ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ అనేక గ్రామాల్లో ఉపాధి కూలీ పనులు ప్రారంభం అయి రెండు నెలలు అవుతున్న ఇప్పటివరకు కూలి రాలేదు అన్నారు. సకాలంలో కూలి రాకపోతే వారు ఏ విధంగా జీవనం సాగించాలని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఎర్రటి ఎండలో ఉపాధి కూలీలు పనిచేస్తున్నారు పని ప్రదేశంలో ఎలాంటి సౌకర్యాలు లేవు అని ఆయన అన్నారు త్రాగడానికి మంచినీరు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు మెడికల్ కిట్లు టెంట్లు ఉండాలని చట్టంలో ఉన్న ఎందుకు ఏర్పాటు చేయడం లేదు అధికారులు సమాధానం చెప్పాలన్నారు. ఉపాధి కూలీలకు పది ప్రదేశంలో పని ప్రదేశంలో అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు పని ముట్లు ఇంతవరకు ఇవ్వడం లేదు ఉపాధి కూలికి రెండుసార్లు ఫోటో క్యాప్చర్ చేయడం చాలా దుర్మార్గమన్నారు పేదవాడు కూలి కోసం పోతే వారిని దొంగలాగా సృష్టించడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు తక్షణమే రెండుసార్లు ఫోటో క్యాప్చర్ విధానాన్ని రద్దు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బకాయి ఉన్న ఉపాధి కూలీలకు తక్షణమే పేమెంట్ ఇవ్వాలని ఇతర సమస్యలు పరిష్కరించాలని రేపు ఎంపీడీవో కార్యాలయం దగ్గర భారీ ధర్నా నిర్వహించడం జరుగుతుందని ఈ ధర్నాకు ఈ మండలంలో ఉన్న ఉపాధి కూలీలు అందరూ పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని అయినా పిలుపునిచ్చారు.